# క్రాంతి


**లోపలి పేజీల్లో...**

ఆరు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు ..........5
సింగూరులో టాటాల పరాజయం..........8
పి.ఎల్.జి.ఎ. దినోత్సవం ..........11
కా. భాస్కర్ ఇంటర్వ్యూ ..........13
లక్ష్మణానంద సరస్వతి ఖతం ..........22
ఒకరి నుండి మరొకరం ..........మధ్య పేజీలో
అమరుల జీవిత చరిత్రలు ..........26
భైంసా, వటోలీ ఘటనలు ..........56



**సి.పి.ఐ. (మావోయిస్టు) ఎ.పి., ఎన్.టి., ఎ.ఒ.బి. కమిటీల అధికార పత్రిక**

**సంపుటి: 32 సంచిక: 5** **నవంబర్ - డిసెంబర్ 2008** **వెల: ఐదు రూపాయలు**


# అమాయకుల ప్రాణాలను హరించే ముంబాయి తరహా దాడులను నిర్ద్వంద్వంగా ఖండించాలి! హిందూ మత ఛాందసవాదానికి, భారత విస్తరణవాద యుద్ధకాంక్షకు వ్యతిరేకంగా పోరాడాలి!!

నవంబర్ 26న భారతదేశ వాణిజ్య కేంద్రంగా పేరుగాంచిన ముంబైలో జరిగిన తీవ్రవాదుల దాడులతో దేశం ఉలిక్కిపడింది. ఈ దాడులు నగరంలోని జనసమ్మర్ధం వుండే పది ప్రాంతాల్లో దాదాపు ఒకే సమయంలో జరిగాయి. దాడులు 26వ తేదీ రాత్రి 9 గంటలకు ప్రారంభమై, భద్రతాదళాలకు, తీవ్రవాదులకు మధ్య 60 గంటల పాటు పోరాటం కొనసాగి చివరకు 29వ తేదీ ఉదయం 8.30 గంటలకు ముగిసింది. ఈ దాడిలో 20 మంది పోలీసులు, భద్రతా బలగాలతో కలిపి మొత్తం 183 మంది మరణించారు. 300కు పైగా గాయపడ్డారు. మరణించినవారిలో 141 మంది పౌరులు, 22 మంది విదేశీయులున్నారు. దాడిలో పాల్గొన్న తీవ్రవాదులను నిర్మూలించడానికి 477 మంది ఎన్.ఎస్.జి. కమాండోలను, 400 మంది ముంబాయి పోలీసులను, ఒక యూనిట్ మెరైన్ కమాండోలను, 6 ప్లాటూన్ల సైనికులను కలిపి పెద్దయెత్తున భద్రతా బలగాలను వుపయోగించారు. 10 మంది తీవ్రవాదులను నిర్మూలించి, ఒకర్ని సజీవంగా పట్టుకున్నట్లు ప్రభుత్వం చెపుతున్నది.



ప్రపంచ దేశాలు ఈ దాడులను తీవ్రంగా ఖండించి, సానుభూతిని తెలియజేశాయి. ఈ దాడులను అమెరికా వాణిజ్య కేంద్రంపై జరిగిన సెప్టెంబర్ 11 దాడులతో పోల్చుతున్నారు. ఈ స్థాయి కల్పించిన ముంబై దాడులకు కారణాలను అన్వేషించాల్సిన అవసరం వుంది. అదేవిధంగా ఈ దాడులను సంకుచిత రాజకీయ ప్రయోజనాలకు వుపయోగించుకోవాలనుకుంటున్న వివిధ రాజకీయ, మతతత్వ శక్తుల, పాలకవర్గాల ప్రయత్నాలను పరిశీలించవలసిన అవసరం వుంది.

ముంబై దాడులకు బాధ్యత 'వెలుపలి శక్తులదే' అని ప్రధాన

మంత్రి పాకిస్థాన్‌ను వేలెత్తి చూపుతున్నాడు. తీవ్రవాదులపై భద్రతాబలగాలు జరిపిన దాడుల్లో ఒక ఉగ్రవాది సజీవంగా దొరికాడని చూపుతూ, ఈ దాడులు చేయించింది పాకిస్తాన్ అని భారతదేశం గట్టిగా వాదిస్తున్నది. పాకిస్తాన్ అధ్యక్షుడు జర్దారీ ముంబై దాడులను ఖండించి, తమకు ఏమాత్రం సంబంధం లేదని, దోషులపై చర్యలు తీసుకుంటామని, తాము కూడా ఇదే సమస్యకు గురి అవుతున్నామని, బెనజీర్ హత్యను ప్రస్తావిస్తున్నాడు. అయితే భారత పాలకులు మాత్రం పాకిస్తాన్ దీనిపై ఇచ్చిన మాట నిలబెట్టుకోవటం లేదంటూ, భారత్‌పై దాడులకు కారకులని చెప్తుతున్న తీవ్రవాద సంస్థల నాయకులను అప్పగించాలంటూ ప్రజల్లో పాక్ వ్యతిరేకోన్మాదాన్ని రెచ్చగొడుతూ, యుద్ధం తప్పదనే స్థాయిలో అలజడి సృష్టిస్తున్నారు.

భారత్ అంటున్నట్లుగా పాకిస్థాన్ కేంద్రంగా పనిచేసే ఇస్లామిక్ తీవ్రవాదులు దాడులు చేయడానికి కారణాలు పరిశీలించవలసిన అవసరం వుంది. సెప్టెంబర్ 11న అమెరికా మీద దాడి తర్వాత బుష్ ప్రభుత్వం ఇస్లామిక్ ఉగ్రవాదం మీద యుద్ధం అంటూ ముస్లిం సంప్రదాయవాదుల మీద యుద్ధం ప్రకటించింది. ఈ పేరుతో ముస్లిం దేశాలలోని చమురు వనరులను కబళించడానికి ఇరాక్ మీద ఆక్రమణకు తలపడింది. ఆఫ్ఘనిస్తాన్ మీద పట్టు బిగించింది. ప్రస్తుతం పాకిస్తాన్-ఆఫ్ఘనిస్తాన్ సరిహద్దుల్లో వైమానిక దాడులు కొనసాగిస్తోంది. అమెరికా చెప్పిన విధంగా ఉగ్రవాదంపై యుద్ధాన్ని భారత్ స్వీకరించింది. ముఖ్యంగా సెప్టెంబర్ 11 దాడుల తర్వాత భారతదేశంలో ముస్లింలపై దమనకాండ పెరిగింది.

ఈ దశలో భారత ప్రభుత్వాన్ని అమెరికాకు మరింత చేరువచేసుకొనే ప్రయత్నంలో భాగంగా అమెరికా అణుఒప్పందం కుదుర్చుకున్నది. వ్యూహాత్మక సంబంధాలను మరింత పటిష్టం చేస్తున్నది. అందువల్ల ఇస్లామిక్ సంప్రదాయవాదులు భారత్‌ను అమెరికాకు వత్తాసు పలికే దేశంగా పరిగణిస్తున్నారు.

దేశంలో ముస్లిం మైనారిటీలను ద్వితీయస్థాయి పౌరులుగా చూస్తూ పాలకవర్గాలు వారిని తీవ్రంగా అవమానాలపాలు చేస్తున్నారు. హిందూ మతోన్మాదులు ఏ చిన్న అవకాశం దొరికినా ముస్లిం మైనారిటీలపై దాడికి ఎక్కుపెడుతున్నారు. బి.జె.పి. అధికారం కోల్పోయినా, మళ్లీ అధికారం చేజిక్కించుకోవటానికి మతం కార్డునే ఉపయోగిస్తున్నది. దేశంలో ఎక్కడ బాంబు పేలుళ్లు జరిగినా పాలకవర్గాలు ముస్లిం మైనారిటీలనే బాధ్యుల్ని చేస్తున్నాయి. ఉగ్రవాదులపై యుద్ధం సాకుతో జైపూర్, బెంగుళూరు, అహ్మదాబాద్, ఢిల్లీ బాంబు పేలుళ్లకు బాధ్యుల్ని చేస్తూ వేలాది ముస్లిం యువకులను అరెస్టుచేసి, చిత్రహింసలకు గురిచేసి, అనేక మందిని జైళ్లలో కుక్కారు. కొంత మందిని ఢిల్లీలోని జమాయ్‌నగర్‌లో వలె ఎన్‌కౌంటర్ల పేరుతో హత్య చేశారు. ఎవరు అధికారంలో వున్నా ముస్లిం సమాజం మీద హింసకు పాల్పడటం నిరాఘాటంగా సాగుతున్నది.

కాశ్మీర్‌లో ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై పెద్దయెత్తున ప్రజానిరసన వెల్లువెత్తింది. దీన్ని అణచడానికి చరిత్రలో మొదటిసారిగా కాశ్మీర్ అంతటా కర్ఫ్యూ విధించారు. అయినా ప్రజలు లెక్కచేయక 'ఆజాద్ కాశ్మీర్'ను డిమాండ్ చేస్తూ పెద్దయెత్తున ర్యాలీలు, నిరసన ప్రదర్శనలు జరిపారు. ఈ ప్రజా వెల్లువకు బెంబేలెత్తిన ప్రభుత్వం తన ప్రజావ్యతిరేక విధానాలను వెనక్కు తీసుకుంది. లక్షలాది సైన్యాన్ని, పోలీసు, పారా మిలిటరీ బలగాలను మోహరించి ఏడు దఫాలుగా ఎన్నికల తంతు పూర్తి చేసింది. ఎన్నికలు పూర్తయిన తర్వాత వేర్పాటువాదుల 'ఆజాద్ కాశ్మీర్'కు ప్రజల మద్దతు లేదని, ప్రజలు పెద్దయెత్తున ఎన్నికలలో పాల్గొన్నారని బొంకుతున్నది. పాలకవర్గాలు కాశ్మీర్‌లో ఎన్నికల కోసం సైన్యం చేతనే ఓట్లు వేయించి ఎన్ని పాట్లుపడినా 40 శాతం ఓట్లు మాత్రమే పోలయ్యాయి. ఏ ఒక్క పార్టీ అధికారంలోకి రావటానికి తగిన మెజారిటీ సంపాదించలేకపోయింది. ఎన్‌కౌంటర్ల పేరుతో యువతను హతమారుస్తూనే వుంది.

బి.జె.పి. ఎక్కడ అధికారంలో వున్నా రాజ్యయంత్రాంగం వెన్నుదన్నుతో తనకు సంబంధించిన వివిధ కాషాయ గూండా మూకలను ముస్లింలపై దాడులకు ఉపయోగిస్తున్నది. అధికారం కోసం ముస్లింలపై వ్యతిరేకతను తీవ్రంగా రెచ్చగొడుతున్నది. గుజరాత్ లాంటి మారణకాండలు ముస్లింలలో తీవ్ర ఆగ్రహాన్ని రగిలిస్తున్నాయి. కాంగ్రెస్ కూడా మహారాష్ట్ర, ఢిల్లీ, ఎ.పి. ఇంకా ఎక్కడ అధికారంలో వున్నా ఇంటలిజెన్స్ బ్యూరో (ఐ.బి.), రాజ్యయంత్రాంగాలను ఉపయోగించి, అదే స్థాయిలో క్రూరమైన దాడిని నిరాఘాటంగా సాగిస్తోంది. పాలకవర్గాల ఈ దమనకాండ ముస్లింల దృష్టిని ఇస్లామిక్ సంప్రదాయవాదంవైపు మళ్లిస్తున్నది. అయితే ముస్లింల సమస్యలకు సంప్రదాయవాదం నిజమైన పరిష్కారాన్ని ఇవ్వదు. సంప్రదాయవాదం వైపు మొగ్గుతున్న ముస్లింలు మరొక ప్రమాదంలో చిక్కుకుంటున్న వాస్తవాన్ని గ్రహించలేకపోతున్నారు.

ఏ మత ఛాందసవాదమైనా సమాజంలోని ప్రగతిశీల భావాలను అడ్డుకునేదే. అది దోపిడి వ్యవస్థను యథాతథంగా కొనసాగించడానికే ప్రయత్నిస్తుంది. ఇస్లామిక్ సంప్రదాయవాదం ముస్లిం సమాజంపై ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న సామ్రాజ్యవాద దాడిని ఎదుర్కొని వీరోచితంగా పోరాడుతున్నప్పటికీ, మత కట్టుబాట్ల కింద మహిళలకు

విద్యను కూడా అందకుండా చేస్తున్నది. ఇటువంటి అనేక ఛాందస భావాలను బలవంతంగా అమలు చేయటంలో పాఠశాలలు కూడా బంద్ చేయిస్తూ, ఇస్లాంది కాని చారిత్రక సంపదను కూడా ధ్వంసం చేస్తున్న తాలిబన్ల నిర్వాకాలే ఇందుకు నిదర్శనం. ఇస్లామిక్ దేశాల్లో వీటిని తాలిబన్లు తదితరులు చేస్తుంటే, భారత దేశంలో హిందూ ఛాందస కాషాయ పరివారం చేస్తున్నది. ఎక్కడైనా మెజారిటీ మతం మైనారిటీ మతాలను అణచివేస్తున్నది. అది మతం స్వభావం. భారతదేశంలో హిందూ మతం మిగతా మైనారిటీ మతాలపై దాడులు చేస్తూ, అణచివేస్తున్నది. ఇప్పుడు బాంబు దాడులకూ తెగబడుతున్నది. దీన్ని సమర్ధించుకుంటూ, వ్యతిరేకించే వారిపై ఎదురుదాడి చేస్తున్నది. అందుకే భారతదేశంలో హిందూ ఛాందసవాదం మరింత ప్రమాదకరమైంది.

ముస్లింలు అధికంగా వున్న మాలెగావ్‌లో సెప్టెంబర్ చివర్లో జరిగిన బాంబుపేలుళ్లు, అజ్మీర్ పేలుళ్లు, సంఝౌతా ఎక్స్‌ప్రెస్‌లో పేలుళ్ల తర్వాత ఎట్టకేలకు హిందూ ఛాందస వాదుల పాత్ర బట్టబయలైంది. బాంబు పేలుళ్లకు సంబంధించి పోలీసులు గుడ్డిగా ముస్లిం యువకులను అరెస్టు చేసినపుడు విపరీతంగా కొనియాడిన కాషాయ వర్గాలు, ఇప్పుడు మాలెగావ్ పేలుళ్లతో సంబంధం వున్న సాధ్విప్రజ్ఞాసింగ్, కల్నల్ పురోహిత్‌లను అరెస్టు చేయగానే వ్యతిరేకవాదన మొదలుపెట్టారు. ఉగ్రవాదం పట్ల కాంగ్రెస్ మెతక వైఖరి అవలంభిస్తున్నదని తూర్పారబట్టే ఆర్.ఎస్.ఎస్. అనుకూలురు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వమే కావాలని కేసులు పెట్టిస్తున్నదని వదంతులు వ్యాపింపజేస్తూ, నిందా ప్రచారం కొనసాగిస్తున్నారు. అనుమానంపై అరెస్టయిన ముస్లిం యువకులకు న్యాయ సహాయం అందకుండా, వారి తరపున వాదించే న్యాయవాదులను అనేక చోట్ల చితకబాదిన కాషాయ మూకలు ఇప్పుడు సాధ్వి, కల్నల్‌లను కాపాడటానికి హడావుడిగా న్యాయవాద బృందాలను కూడదీసి, ప్రజ్ఞా తదితరులకు మద్దతుగా బంద్‌లు నిర్వహిస్తున్నాయి. మొన్నటిదాకా మానవహక్కుల గురించి గుర్తుకురాని వీరు, తమవారిని పోలీసులు చిత్రహింసలు పెడుతున్నారని, మానవహక్కులను కాలరాస్తున్నారని గగ్గోలు పెడుతున్నారు.

ముంబై దాడులకు వెలుపలి శక్తులదే బాధ్యత అంటున్న ప్రభుత్వం, అదే స్థాయిలో దాడులకు పాల్పడుతూ అమాయకుల ప్రాణాలను బలిగొంటున్న దేశంలోని హిందూ ఛాందసవాదానికి పరోక్షంగా సహకారం అందిస్తున్నది. బాబ్రీ మసీదు విధ్వంసానికి భరోసా ఇచ్చింది. ముంబాయిలో 90ల దశకంలో ముస్లింలపై దాడులు చేసిన శివసేన గూండాలను ఏమీ చేయకుండానే వదిలేసింది. బాంబుదాడుల్లో, మతమైనారిటీల మీద దాడుల్లో ఇప్పుడు ప్రభుత్వ భాగస్వామ్యం పెద్దయెత్తున ప్రజలముందు నగ్నంగా బహిర్గతమైంది. కాన్పూర్ పేలుళ్లలో, ఒరిస్సాలో క్రైస్తవులపై మారణకాండలో, కర్నాటక, మధ్యప్రదేశ్‌లో క్రైస్తవ సమాజంపై ప్రభుత్వ ప్రోత్సాహక దాడుల్లో భజరంగ్‌దళ్ ప్రమేయం బట్టబయలైన తర్వాత కూడా ప్రభుత్వం ఏమీ చేయలేదు. దేశంలో జరిగిన అనేక బాంబు పేలుళ్లలో ఎన్నికలపై కన్నేసిన కాషాయ ఛాందసవాదుల హస్తముందని ఇప్పుడు స్పష్టంగా తేటతెల్లమైంది. ప్రభుత్వం ఆర్.ఎస్.ఎస్., వి.హెచ్.పి., భజరంగ్‌దళ్, శివసేన, నవభారత్ తదితర కాషాయ ఛాందసవాద మూకలను మతమైనారిటీలపై నిరాఘాటంగా దాడులు చేస్తూ, స్వేచ్ఛగా తిరగనిస్తోంది. మహారాష్ట్రలో మరాఠీ జాతి దురహంకారాన్ని రెచ్చగొట్టి, ఉత్తర భారతీయులపై దాడులకు పాల్పడుతున్న మహారాష్ట్ర నవనిర్మాణ్ సేన ముసుగులోని మతోన్మాద శివసేన గూండాలకు కాంగ్రెస్ ప్రభుత్వం దళారీగా వ్యవహరిస్తూ మౌనం వహించింది. దేశంలో హిందూ మత ఛాందసవాదం మరింత ప్రమాదకరమైంది. దీన్ని కొనసాగిస్తున్న హిందూ రాజ్య స్వభావానికి వ్యతిరేకంగా ప్రజలు కలసికట్టుగా పోరాడాలి. దేశంలో జరిగిన అన్ని బాంబు పేలుళ్లపై పునర్విచారణ జరిపించాలని, హిందూ మత ఛాందసవాద సంస్థల్ని నిషేధించాలని ప్రజలు పెద్దయెత్తున కదిలి డిమాండ్ చేయాలి. హిందూ మత ఛాందసవాదులపై కేంద్రీకరించి, మైనారిటీ మతాలపై దాడులకు వాళ్లు చేసే ప్రయత్నాలన్నింటిని ప్రజలు చురుకైన పోరాటాల ద్వారా తిప్పికొట్టాలి.

ఇక సామ్రాజ్యవాదులు, ముఖ్యంగా అమెరికా సామ్రాజ్యవాదం ఈ దాడులను ఉపయోగించుకుని ఏదో విధంగా భారత్‌లో జోక్యం చేసుకోవాలనుకుంటున్నది. ముంబాయి దాడులపై దర్యాప్తుకు పిలవకపోయినా అమెరికా దర్యాప్తు సంస్థ (ఎఫ్.బి.ఐ.) అధికారులను, ఫోరెన్సిక్ నిపుణులను పంపించింది. ఇస్లామిక్ తీవ్రవాదంపైన యుద్ధం పేరున అది సాగిస్తున్న దురాక్రమణల్లో భాగంగా భారత్‌ను ఎగదోసి పాకిస్తాన్‌తో యుద్ధానికి దింపడానికి ప్రయత్నాలు చేస్తున్నది. పీకల్లోతు ఆర్థిక సంక్షోభంలో మునిగిన అమెరికా, భారత్, పాక్‌ల మధ్య యుద్ధం చిచ్చుపెట్టి ఇద్దరికీ ఆయుధాలు అమ్ముకుని ఆ సంక్షోభం నుండి బయటపడేందుకు ప్రయత్నిస్తుండంలో ఆశ్చర్యం లేదు. నేడు ప్రపంచ సంక్షోభానికి కారణం అమెరికా అనేది ప్రపంచ ప్రజలందరి దృష్టిలో వున్నదే. ప్రపంచ దృష్టిని తనపైనుంచి మళ్లించడానికి, సంక్షోభంలో సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పెల్లుబికే ప్రజల పోరాటాలను, ఉద్యమాలను దారి మళ్లించడానికి అది ఎన్నో విధాలుగా ప్రయత్నిస్తుంది. ఆ ప్రయత్నాల్లో భాగంగా లాటిన్ అమెరికా దేశాల్లో తనకు అనుకూలంకాని ప్రభుత్వాలను కూల్చడానికి బాంబు దాడుల్లాంటివి ఎన్నింటినో జరిపించిన చరిత్ర అమెరికా సామ్రాజ్యవాదానికి వుంది. ముంబై దాడులను ఈ

కోణంలో కూడా పరిశీలించవలసిన అవసరం వుంది. దీనికి సెప్టెంబర్ 11 దాడుల స్థాయిలో ప్రచారం కల్పించటం వెనుక అమెరికా హస్తం వుంది.ఇస్లామిక్ తీవ్రవాదానికి నారుపోసి, నీరు పెట్టింది అమెరికానే. అదిప్పుడు తనపైకి గురిపెట్టడంతో ఉగ్రవాదంపై యుద్ధం పేరుతో తనకు అనుకూలంగా వున్న దేశాలను ఆ ఊబిలోకి లాగింది. ఇప్పుడు భారత్‌ను లాగుతున్నది. ఈ ప్రయత్నాలు దేశాన్ని మరింత సంక్షోభానికి గురిచేసి, ప్రజల్ని తీవ్ర దారిద్ర్యంలోకి నెడతాయి. అమెరికా సామ్రాజ్యవాద ప్రోత్సాహంతో యుద్ధానికి కాలు దువ్వుతున్న భారత విస్తరణవాద ప్రయత్నాలను ప్రజలు పెద్దయెత్తున పోరాటాలతో అడ్డుకోవాలి.

ముంబాయి దాడుల వెంటనే ప్రజల ఆగ్రహాన్ని తగ్గించటానికి అన్నట్లు కేంద్ర హోంమంత్రి శివరాజ్ పాటిల్‌ను, మహారాష్ట్ర ముఖ్యమంత్రి విలాస్‌రావ్ దేశ్‌ముఖ్, హోంమంత్రి ఆర్.ఆర్.పాటిల్‌ను కాంగ్రెస్ వెంటనే తొలగించింది. ముంబై దాడులకు నైతిక బాధ్యతగా వీరిని తొలగించినట్లు కన్పిస్తున్నప్పటికీ, వాస్తవానికి ఈ మార్పులు సామ్రాజ్యవాదులను, కాంగ్రెస్ అధిష్టానాన్ని సంతృప్తిపరచడానికి జరిగినవే. సామ్రాజ్యవాదం, బహుళజాతి కార్పోరేట్ సంస్థల లాభాలు పండించటంలో, వారి పెట్టుబడులకు తగిన భద్రత కల్పించటంలో శివరాజ్‌పాటిల్ తగిన సామర్థ్యం కనబరచటంలేదనే అసంతృప్తి అమెరికా సామ్రాజ్యవాదులకు వుంది. పాటిల్ హయాంలో దేశవ్యాప్తంగా దాదాపు వాణిజ్య కేంద్రాలైన ప్రధాన నగరాలన్నింటిలో బాంబు దాడులు, హోండా కంపెనీ కార్మిక పోరాటాలవంటివి అనేకం చోటు చేసుకున్నాయి. ఈ పరిస్థితి సామ్రాజ్యవాద పెట్టుబడికి ఎంతమాత్రం పనికిరాదు. అందుకే అమెరికా సామ్రాజ్యవాదులు శివరాజ్ పాటిల్‌ను తప్పించాలని, తమ పెట్టుబడులకు రక్షణ కల్పించి, భద్రతా చట్టాలను కఠినంగా అమలుజరిపే, పోరాటాలను కర్కశంగా అణచివేసే నమ్మకస్తుడు కావాలని యు.పి.ఎ.ను డిమాండ్ చేస్తున్నారు. ఆ క్రమంలో ముంబాయి దాడులతో పాటిల్‌ను పీకిపారేయడానికి తగిన అవకాశం దొరికింది. ముంబాయి దాడుల సందర్భంగా శివరాజ్‌పాటిల్ అసమర్థుడని అమెరికా ప్రభుత్వంలోని దక్షిణాసియా గూఢచార విభాగానికి అధిపతిగా వున్న సీనియర్ అధికారి వాల్టర్ ఆండర్సన్ మాట్లాడాడు. వెంటనే పాటిల్‌ను తప్పించి, సామ్రాజ్యవాదుల ప్రయోజనాలను తు.చ. తప్పకుండా నేరవేర్చడంలో వారి మెప్పు పొందిన ఆర్థిక మంత్రి చిదంబరానికే, కేంద్ర హోంశాఖ బాధ్యతలు కూడా అప్పగించారు. ఇక కాంగ్రెస్ అధిష్టానం, కార్పోరేట్ శక్తుల అసంతృప్తికి కారణమైన మహారాష్ట్ర ముఖ్యమంత్రి విలాస్‌రావ్ దేశ్‌ముఖ్, హోంమంత్రి ఆర్.ఆర్.పాటిల్‌పై కూడా వేటు పడింది. తొలగించబడిన నాయకులంతా ప్రజా వ్యతిరేకులే. దోపిడీ వర్గాల మధ్య వైరుధ్యాలే ఈ మార్పులకు కారణం అనే వాస్తవాన్ని మరువకూడదు.

ముంబాయి దాడులకు బాధ్యులు ఎవరనేది మున్ముందు తప్పక బయటపడుతుంది. ఈ దాడుల్లో నరహంతక పోలీసు అధికారులతోపాటు ప్రజా ఉద్యమాలను అణచడానికి తయారుచేసిన కసాయి పోలీసు, కమాండో బలగాలు 20 మంది వరకు హతమవ్వడం బాగానే వున్నప్పటికీ, పెద్ద సంఖ్యలో పౌరుల మరణాలకు కారణమవుతున్న ఇటువంటి విచక్షణారహిత చర్యలకు పాల్పడిన వారిని నిర్ద్వంద్వంగా ఖండించవలసిన అవసరం వుంది.

ఇటువంటి దాడులను ఆసరా చేసుకుని పాలకవర్గాలు మరింత క్రూరమైన శాసనాలు తీసుకొచ్చి ప్రజా పోరాటాలను ఉక్కుపాదంతో అణచివేసే కుట్రలు పన్నుతున్నాయి. సెప్టెంబర్ 11 దాడుల తర్వాత అమెరికా పేట్రియాట్ చట్టాన్ని తీసుకువచ్చినట్లు, కఠినమైన చట్టాలు తీసుకురావాలని ప్రయత్నిస్తున్నాయి. యు.పి.ఎ. పోటా చట్టాన్ని ఎత్తివేసినందుకు ఈ సందర్భంలో బి.జె.పి. మరోసారి గగ్గోలు పెడుతున్నది. పోటాలోని అంశాలని యు.పి.ఎ. వేరే చట్టాల్లో చేర్చి మరింత గట్టిపరిచింది. ఇప్పుడు దేశీయ సమాచార సంస్థ (నేషనల్ ఇన్‌ఫర్మేషన్ ఏజెన్సీ - ఎన్.ఐ.ఎ.)ను ఏర్పరిచింది. మరింత క్రూరమైన నల్ల చట్టాలను తీసుకొచ్చే ప్రయత్నాలు ముమ్మరమయ్యాయి.

బాంబు పేలుళ్లను, ప్రత్యేకించి నవంబర్ 26 ముంబాయి దాడులను ఉపయోగించుకుని నాలుగు ఎన్.ఎస్.జి. కేంద్రాలను, దేశీయ పరిశోధనా సంస్థను ఏర్పాటు చేయటం, కోస్తా తీర ప్రాంత భద్రతను పెంచటం, ఉగ్రవాద వ్యతిరేక చట్టాన్ని తీసుకురావటం, యూనిఫైడ్ కమాండ్ ఏర్పాటు చేయటం, ఇంటెలిజెన్స్ యంత్రాంగాన్ని పటిష్టపరచడం, పోలీసు, పారామిలిటరీ, భారత సాయుధ బలగాల సంఖ్య పెంచటం మొదలైనటువంటి రాజ్య యంత్రాంగాన్ని బలోపేతం చేయడానికి ప్రభుత్వం వరుస చర్యలను ప్రకటించింది. రాష్ట్రాల్లో శాంతిభద్రతలకు సంబంధించి కొన్ని అంశాలపై చట్టం చేసి అమలులోకి తెచ్చే పథకాలు కూడా కేంద్ర జాబితాలో వున్నాయి.

మరొకవైపున మత విభజన, మత విద్వేషాలను పాలకవర్గాలు కుట్ర పూరితంగా రెచ్చగొట్టి, ప్రజల్లో పెద్దయెత్తున అభద్రతాభావాన్ని, నిస్సహాయతను సృష్టించి, ఆవిధంగా తమ ఫాసిస్టు నల్ల చట్టాలకు సాధికారత కల్పించుకొని, ప్రజా పోరాటాలను, ప్రత్యేకించి విప్లవోద్యమాన్ని రక్తపుటేరుల్లో ముంచాలని చూస్తున్నాయి. అభివృద్ధి నిరోధక పాలకులు ప్రజలు ఎదుర్కొంటున్న వాస్తవ సమస్యల గురించి, అంతర్గత సంక్షోభం నుంచి ప్రజల

# తగ్గుతున్న ప్రజల పాత్రకు సంకేతమే ఆరు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు

# ప్రత్యామ్నాయ పోరాట మార్గంలో పయనిస్తున్న ప్రజలు

ఏ రాష్ట్రంలో ఎన్నికలు జరిగినా ప్రధాన జాతీయ పార్టీలు(కాంగ్రెస్, బి.జె.పి.), జాతీయ (యు.పి.ఎ.-ఎన్.డి.ఎ) కూటముల మధ్య ప్రధానంగా పోటీ వుండడం మామూలే. ఈసారి కూడా ఢిల్లీ, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ నాలుగు రాష్ట్రాలలో ఇవి ముఖా ముఖి తలపడ్డాయి. గత 4 దశాబ్దాలుగా కేంద్రంలోనూ, కొన్ని రాష్ట్రాలలోను కాంగ్రెస్, బి.జె.పి. రెండింటిలో దేనిమీదా నమ్మకం లేని ప్రజలు ఓడిస్తున్నా, ప్రత్యామ్నాయంలేని స్థితిలో ఏదారీలేక ప్రతిపక్ష పార్టీలకు ఓట్లు వేస్తున్నారు. తగినంత మెజారిటీరాని జాతీయ, ప్రాంతీయ పార్టీలు అవకాశవాద కలయికతో సంకీర్ణ ప్రభుత్వాలను ఏర్పరచి ఐదు సంవత్సరాలు అధికారాన్ని వాటాలు చేసుకుని పంచుకుంటున్నారు. సిద్ధాంతాలకు, విలువలకు ఆనవాలు లేకుండాపోయిన పార్లమెంటరీ పార్టీలు సామ్రాజ్యవాద, దళారీ బూర్జువా, భూస్వామ్య వర్గాల ప్రయోజనాలను కాపాడటానికి ప్రజల్ని అణచివుంచుతూ దేశ సంపదను, మానవ శ్రమను కొల్లగొడుతున్నారు. ప్రజల మౌలిక సమస్యలను పరిష్కరించకుండా, జీవనాధారమైన భూమి నుండి, కనీస సౌకర్య నివాసాల నుండి బలవంతంగా గెంటివేస్తూ ఎస్.ఇ.జడ్.లకు పెద్ద పీట వేస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాల వలన సామ్రాజ్యవాద సంక్షోభ భారాన్ని భారత ప్రజల తలకెత్తుతున్నారు. ద్రవ్యోల్బణం, ఆకలి, దరిద్రం, అధిక ధరలు, ఆత్మహత్యలు పెరిగి రూపాయి విలువ పతనమై, నిజవేతనాలు తరిగిపోతున్నాయి. ఈ స్థితిలో ప్రజలు తిరగబడకుండా అణచివుంచడానికి నల్లచట్టాలను తెస్తూ పోలీసు, పారా మిలటరీ బలగాలను పెంచుతూ అధికారాన్ని మరింత కేంద్రీకరిస్తున్నారు. హిందూ ఓటు బ్యాంకు రాజకీయాల్ని మత రాజ్యహింసా రాజకీయాలుగా నడుపుతూ మైనారిటీల మీద అణచివేత దాడులు చేస్తున్నారు. జమ్మూకాశ్మీర్‌లో కాశ్మీరీ ప్రజల స్వతంత్రేచ్ఛని దశాబ్దాలుగా అణచివేస్తూనే వున్నారు. గుజరాత్‌ను తలపింపచేస్తూ ఛత్తీస్‌గఢ్‌లో సల్వాజుడుం ప్రయోగం చేస్తున్నారు.

కర్నాటక, మధ్యప్రదేశ్, ఒరిస్సాలలో మతదాడులు నిరంతరాయంగా జరుగుతూనే వున్నాయి. ఇది ఒక రాష్ట్రంలో కాకుండా దేశవ్యాపిత విధానంగానే అమలు చేస్తున్నారు. దేశంలో ప్రజలకు భద్రత కరువైపోయింది. అటు జీవనం కష్టమైపోయి, ఇటు చావు భయం వెంటాడుతుంటే దరిద్రుల సంఖ్య పెరిగి కొద్ది మంది ధనికులు మరింత ధనవంతులవుతున్నారు. ఈ బతుకు చిత్రానికి మసిపూసి మాయచేసి బూటకపు వాగ్దానాలతో దొంగ సంస్కరణలతో ఓట్ల రాజకీయాలు నడుపుతున్నాయి ఈ దోపిడీ పాలకవర్గ పార్టీలు.

2008 చివరి రెండు నెలల కాలంలో 6 రాష్ట్రాలలో, భారీ ఎత్తున పోలీసు, పారా మిలటరీ బలగాల్ని దించి ప్రజాధనాన్ని ఖర్చు చేసి

---

➡

దృష్టిని మళ్లించడానికి పాక్ వ్యతిరేకోన్మాదాన్ని ఉద్దేశ్య పూర్వకంగా, ఒక పద్ధతి ప్రకారం రెచ్చగొడుతున్నారు.

పాలకవర్గాల ఈ కుట్రలను ప్రజలు మెలకువతో గ్రహించాలి. ముస్లిం మైనారిటీ, హిందూ మైనారిటీ ప్రజలు వర్గ సమైక్యతకు కృషి చేసి, ఉమ్మడి శత్రువుకు వ్యతిరేకంగా సంఘటితంగా పోరాడాలి. పెద్ద సంఖ్యలో అమాయక ప్రజల మరణాలకు కారణమవుతున్న ఇటువంటి విచక్షణారహిత దాడులకు పాల్పడిన వారిని నిర్ద్వంద్వంగా ఖండించాలి. భారతదేశంలో ఎక్కువ ప్రమాదకరమైన హిందూ మత ఛాందసవాదంపై దృఢంగా పోరాడి, తిప్పికొట్టాలి. ముస్లిం మైనారిటీలు ఎదుర్కొంటున్న సమస్యలకు బాంబు దాడులు పరిష్కారం కాదు. తమ సమస్యల పరిష్కారానికి ముస్లిం సంప్రదాయ వాదంవైపు మళ్లకుండ, అందుకు కారణమైన సామ్రాజ్యవాద, భారత దళారీ నిరంకుశ బూర్జువా, భూస్వామ్య వర్గాలకు, అవి పెంచిపోషిస్తున్న హిందూ మత ఛాందసవాదానికి వ్యతిరేకంగా దృఢంగా పోరాడాలి. అందుకు దేశంలోని పీడిత వర్గాలతో, కొనసాగుతున్న నూతన ప్రజాస్వామిక విప్లవోద్యమంతో ఐక్యం కావాలి. వ్యవస్థలో సమూలమైన మార్పును సాధించే విప్లవోద్యమంలో చేరి పోరాడటం ద్వారానే ముస్లిం మైనారిటీల సమస్యకు సరైన పరిష్కారం లభిస్తుంది. అమెరికా అగ్రరాజ్య పథక రచనలో భాగంగా ముంబాయి దాడులను సాకుగా చూపి, పాక్ వ్యతిరేకోన్మాదాన్ని రెచ్చగొడుతూ, యుద్ధ ప్రయత్నాలతో ప్రస్తుత ఆర్థిక సంక్షోభం నుండి ప్రజలను దృష్టిని మళ్లించజూస్తున్న భారత పాలకవర్గాల విస్తరణవాదాన్ని, యుద్ధ కాంక్షను వ్యతిరేకిస్తూ ప్రజలంతా సమైక్యమై, సంఘటితంగా పోరాడాలి. ★

అనేక విడతలుగా ఎన్నికలను నిర్వహించారు. కులం, మతం, జాతి వివక్షలతో తమకు అనుకూలంగా ప్రజల్ని మలుచుకుంటూ ఉద్రిక్తతలను రెచ్చగొట్టారు. రిగ్గింగ్ భారీ ఎత్తున చేసారు. నల్ల ధనాన్ని, సారాని ఉపయోగించి ఓట్లు కొన్నారు. బియ్యం పథకాలకు మోసపోయే అమాయక ప్రజలను మళ్లీ మళ్లీ వంచించారు. ఒకరినిమించి ఒకరు ప్రచారాలు చేసుకున్నారు. ఎంతజేసినా ఈ ఎన్నికల హడావుడి ఆయా పార్టీల నాయకులకు, మీడియాకు పరిమితమై ప్రజలు ప్రేక్షకులుగానే వున్నారు.

జమ్మూకాశ్మీర్‌తోపాటు మావోయిస్టు ఉద్యమ ప్రాంతాలలో ఏ రాజకీయ పార్టీ అడుగుపెట్టలేదు. ఆ ప్రాంతాల ప్రజలు ఓట్లు వేయనేలేదు. ప్రభుత్వాలు చూపిన 60-70 శాతం లెక్కలన్నీ పారా మిలటరీ బలగాలతో చేయించిన రిగ్గింగ్ తప్ప మరొకటికాదు. బూర్జువా పార్లమెంటరీ పార్టీల మీద భ్రమలు తొలగిపోయి, ప్రభుత్వ వ్యతిరేకతతో మిలిటెంట్ పోరాటాలకు ప్రజలు సిద్ధపడుతున్నారు. ఎన్నికల బహిష్కరణ కార్యక్రమాలను స్వచ్ఛందంగా చేపడుతున్నారు. ఉదాహరణకు ఛత్తీస్‌గఢ్‌లోని దంతెవాడ జిల్లాలో కుంట నుండి నారాయణపూర్ వరకు వందలాది గ్రామాల్లో ప్రజలు ఎన్నికలను బహిష్కరించారు. ఒక్క ఓటు కూడా వేయలేదు. పోలింగ్ కేంద్రాలు కూడా నడవలేదు. ఏ ఒక్క అధికారి రాలేదు. పారా మిలటరీ బలగాలే ఎన్నికల సిబ్బందితో కలిసి రిగ్గింగ్ చేసారు. ఇది బయటపడినచోట 15 మందిని సస్పెండ్ చేసి మరలా ఎన్నిక నిర్వహిస్తే 200 ఓట్లకుగాను 10 ఓట్లు అంటే 0.5 శాతం ఓట్లు వేసారు. ఇది మీడియా ప్రచారం చేసింది.

6 రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు డిసెంబర్ 8న ప్రకటించారు. ఢిల్లీ, రాజస్థాన్, మిజోరాంలను కాంగ్రెస్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లను బి.జె.పి. గెలుచుకోగా తర్వాత ప్రకటించిన జమ్మూకాశ్మీర్‌లో నేషనల్ కాన్ఫరెన్స్, కాంగ్రెస్‌తో కలిసి సంకీర్ణాన్ని ఏర్పరిచింది. రాజస్థాన్‌ను కోల్పోవడం బి.జె.పి.ని బాగా ఇబ్బంది పెట్టింది. ఢిల్లీ మీద ఎన్నో ఆశలు పెట్టుకుంది. కానీ బి.జె.పి. ఆశలు అడియాశలయ్యాయి. కాంగ్రెస్ పార్టీ ఉగ్రవాదం ఎడల మెతకవైఖరితో వ్యవహరిస్తున్నదని, దేశం దైన్య స్థితిలో వుందని, అన్ని సమస్యలకు పరిష్కారం హిందూత్వ ఎజెండానేనని, ప్రధాని అభ్యర్థి అద్వాని అని బి.జె.పి. ఎంతగా ప్రచారం చేసి కింద మీదలయినా ప్రజలు స్వీకరించలేదు.

రాజస్థాన్‌లో వసుంధరారాజె రాచరిక పాలనలో 22 సార్లు పోలీసు కాల్పుల సంఘటనలు చోటుచేసుకున్నాయి. 7 శాతం వున్న గుజ్జర్ల సమస్యను పరిష్కరించకపోవడం, 9 శాతం వున్న మైనారిటీలు బి.జె.పి.కి వ్యతిరేకంగా ఓటు వేయడంతోపాటు రాచరికం, కులం అంశాలు పని చేశాయి. వేల కోట్ల రూపాయల అవినీతి కుంభకోణాలు, భూ మాఫియాలతో కలిసి ప్రజల భూముల్ని కాజేయడం, పార్టీ అంతర్గత కలహాల్లో వసుంధరరాజె ఎడల నాయకులు షెకావత్, జశ్వంత్ సింగ్‌ల వ్యతిరేకత, ప్రజా సంక్షేమం పట్టించుకోకపోవడం మున్నగు అనేక కారణాలతో బి.జె.పి. ఓడిపోయింది. అయితే ఇక్కడ కాంగ్రెస్‌లోని చీలికల వలన పి.సి.జోషి, అశోక్‌గెహ్లోట్ వంటి నాయకులు వైరుధ్యాలతో తమ వర్గం మనుషుల కోసమే పనిచేసి ప్రత్యర్థుల్ని ఓడించుకున్నారు. అలాంటివి వున్నా ప్రతికూల ఓటు ప్రభావం తీవ్రంగా ఉండడంతో కాంగ్రెస్ నెగ్గింది. కాంగ్రెస్ పార్టీ ఢిల్లీ, మిజోరాంలలో మెజారిటీ సాధించినా రాజస్థాన్‌లో కాంగ్రెస్ మెజారిటీ సాధించలేదు. చివరికి ఇండిపెండెంట్ల సాయంతో ప్రభుత్వాన్ని ఏర్పరిచింది.

మధ్యప్రదేశ్‌లో 3 సార్లు ముఖ్యమంత్రిని మార్చినా, చౌహాన్ అవినీతిలో పెద్ద పేరు తెచ్చుకున్నా, ఉమాభారతి పార్టీలో చీలిక ప్రయత్నం చేసినా బి.జె.పి. గెలవడానికి గల కారణం ప్రతిపక్ష కాంగ్రెస్ అంతర్గత వైరుధ్యాలతో పీకల్లోతుకు కూరుకుపోవడమే.

మిజోరాంలో స్థానిక పార్టీల అవకాశవాద రాజకీయాలను చాకచక్యంగా వినియోగించుకుని ప్రతిపక్షంగా వున్న కాంగ్రెస్ అధిక సీట్లు పొంది అధికారానికి వచ్చింది. మిజో నేషనల్ ఫ్రంట్ ఘోరంగా పరాజయం పాలయింది.

జమ్మూకాశ్మీర్ రాష్ట్రంలో వున్న 87 స్థానాలకు 7 దశలలో ఎన్నికలు జరిగాయి. ఎన్నికల్లో ఓటర్లు పాల్గొనరనేది రాజకీయ పక్షాలకు బాగా తెలుసు. అమర్‌నాథ్ యాత్ర వివాదం, మత వైషమ్యాలు ఎన్నికలను ప్రభావితం చేశాయి. ఇక్కడ కర్ఫ్యూ నిత్యం వుంటూనే వుంటుంది. హురియత్ కాన్ఫరెన్స్ వర్గాలుసైతం ఎన్నికల బహిష్కరణకు పిలుపునిచ్చాయి. ఎన్నికల బహిష్కరణ కార్యక్రమాన్ని చేపట్టిన జె.కె.ఎల్.ఎఫ్. నేత యాసిన్ మాలిక్‌ను అరెస్టు చేశారు. తుపాకి మొన మీద పాలిస్తూ రిగ్గింగ్ చేసి మరీ 'ఎన్నికల ప్రజాస్వామ్యాన్ని' కాపాడారు. నేషనల్ కాన్ఫరెన్స్, కాంగ్రెస్‌తో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. అక్కడ మిలిటెంట్లను హత్యలు చేస్తూ, బూటకపు ఎదురుకాల్పుల్లోనే కాశ్మీర్ సమస్యను పరిష్కరించాలని పాలకులు చూస్తున్నారు.

ఛత్తీస్‌గఢ్‌లో రమణ్‌సింగ్ బి.జె.పి. ప్రభుత్వం ప్రజలకు కొత్తగా చేసిందిలేదు. విప్లవోద్యమంపై కత్తి కట్టి సాగించిన సల్వాజుడుం అభాసుపాలయింది. కేంద్ర బలగాల అండ లేకుండా పాలించలేని పరిస్థితి వుంది. అయినా ఎలా గెలిచిందంటే కేంద్ర, రాష్ట్ర బలగాల సహాయంతో రిగ్గింగ్ చేసుకొని గెలిచింది. దానికితోడు కాంగ్రెస్ కుమ్ములాట, అజిత్‌జోగి వ్యవహారశైలి బాగా లాభించాయి. రాష్ట్రంలో విప్లవోద్యమం బలపడుతూ ప్రజారాజ్యాన్ని నిర్మిస్తూ ప్రజాయుద్ధ మార్గంలో పార్లమెంటరీ వ్యవస్థకు ప్రత్యామ్నాయ వ్యవస్థను

ఏర్పరుస్తూ దేశానికే మార్గదర్శకంగా వుంది. ఎన్నికల బహిష్కరణను విజయవంతం చేసిన సి.పి.ఐ.(మావోయిస్టు) ప్రజా రాజ్యాధికారాన్ని స్థిరీకరిస్తుంది.

ఆరు రాష్ట్రాల్లో జరిగిన ఈ ఎన్నికలను సార్వత్రిక ఎన్నికలకు రిహార్సల్స్ అనీ, సెమీ ఫైనల్స్ అని భావించారు. దేశమంతా సార్వత్రిక ఎన్నికలకు సన్నాహాలు జరిగినట్లే అన్నారు. ఎన్నికల పార్టీలు, మీడియా అలాగే సిద్ధపడి నానా హంగామా చేశారు. ప్రజలు మాత్రం పరిమితంగానే స్పందించారు. ఢిల్లీ మినహా అన్ని రాష్ట్రాలలోను ప్రజలు ప్రభుత్వ వ్యతిరేక ఓటునే వేశారు. కొన్నిచోట్ల అలా వేసినా స్వీకరించలేని పరిస్థితి ఆ రాష్ట్రాల ప్రతిపక్ష పార్టీలకు వుంది. రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరించిన ప్రజా వ్యతిరేక విధానాల కారణంగా అధికార పార్టీకి ఓటమి తప్పదు. రాజస్థాన్, మిజోరాం, జమ్మూ-కాశ్మీర్‌లలో అదే జరిగింది. మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లలో కాంగ్రెస్ అంతర్గత కుమ్ములాటలు అక్కడి వ్యతిరేక ఓటును కాలదన్నినట్లు చేసుకున్నాయి. ఢిల్లీలో అధికారాన్ని చేజిక్కించుకుంటామని ఆశలు పెంచుకుని పగటి కలలు కన్న బి.జె.పి.లోని కుమ్ములాటలకుతోడు మోడీ మార్క్ హిందుత్వ ఎజెండా, ముంబాయి దాడుల్ని సహితం ఎన్నికల రాజకీయం చేసిన విధానం మధ్యతరగతి ప్రజల అసహ్యానికి గురై చిత్తుగా ఓడిపోయింది. అన్నిచోట్ల వీచిన వ్యతిరేక ఓటు పవనం ఈ సారి బి.ఎస్.పి.కి సీట్లు పెద్దగా ఇవ్వకపోయినా ఓట్ల శాతం రెండింతలు పెంచింది. మాయావతి నేతృత్వంలోని బహుజన సమాజ్‌వాది పార్టీ ఢిల్లీ, రాజస్థాన్, మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలలో గుర్తించదగిన ప్రాధాన్యతను పొందింది. ముఖ్యంగా ఢిల్లీలో పెద్ద సవాల్‌నే విసిరి కాంగ్రెస్, బి.జె.పి. పార్టీల గుండెల్లో రైళ్లు పరిగెట్టించింది. ఢిల్లీ గల్లీల్లోని మురికిని, ఆకలిని, దాహాన్ని, గూడులేనితనాన్ని వలసవచ్చిన వుత్తరప్రదేశ్ 'బీహార్' కూలీల ముందుంచింది. దళిత వెనుకబడిన కులాన్ని బలంగా ప్రభావితం చేసింది. ప్రధాన పార్టీలు కార్పోరేట్ పార్టీలని కూడా బహిర్గతం చేసి 12 శాతానికిపైగా ఓట్లు గెలుచుకుంది. ఢిల్లీలో బి.జె.పి. ఘోరంగా ఓడిపోవడానికి ముఖ్యమైన పాత్ర పోషించిన బి.ఎస్.పి. నేత మాయావతి మరల దేశంలో మూడో ఫ్రంట్ ఆలోచనలకు తెరతీసింది. కేంద్రంలో అధికార యు.పి.ఎ. సంకీర్ణంలోని ప్రధాన భాగస్వామ్య కాంగ్రెస్ పార్టీ 2005 నుండి అనేకచోట్ల జరిగిన ఎన్నికలలో 13 రాష్ట్రాలలో పరాజయంపొంది, 6 చోట్ల ఎన్నికలలో గెలిచింది. హర్యానా, అసోంలలో మినహా మిగిలిన మూడు కూడా బొటాబొటి గెలుపులే.

గతంలోను, నేడు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు చూస్తే ఎన్నికలపట్ల ప్రజల క్రియాశీలక పాత్ర క్రమంగా తగ్గింది. ప్రభుత్వ పాలనకు నిరసన ఓటే ప్రధానంగా వుంటున్నది. దేశవ్యాప్తంగా పెరిగిన మిలిటెంట్ పోరాటాలు, కాశ్మీరీ ప్రజల వీరోచిత త్యాగాలు, ప్రయివేటీకరణకు, ఎస్.జడ్.సి.లకు వ్యతిరేకంగా నడుస్తున్న వుద్యమాలు, హిందూ రాజ్యహింసకు వ్యతిరేకత, ప్రపంచ బ్యాంకు పాలసీల ప్రభావంతో నలిగిపోతున్న వివిధ సెక్షన్ల ప్రజలలో కలుగుతున్న చైతన్యం, ఎన్నికల పట్ల విముఖతను పెంచింది. సమస్యల పరిష్కారానికి ప్రజలు పోరాట మార్గాన్ని ఎంచుకుంటున్నారు. విప్లవోద్యమం బలపడుతూ ప్రత్యామ్నాయ రాజకీయాలను వారి ముందుంచగలుగుతున్నది. ఇవి బూటకపు ఎన్నికలే అన్న నిజం వాస్తవంలో రుజువవుతున్నది.

2008లో జరిగిన అనేక వీరోచిత ఘటనల్లో ప్రజలు, పి.ఎల్.జి.ఎ. అనేక విజయాలను నమోదు చేస్తున్నారు. దండకారణ్యం, బీహార్, ఝార్ఖండ్, పశ్చిమ బెంగాల్, ఒరిస్సా రాష్ట్రాలలో జరిగిన అనేక దాడులు, ఆంబుష్‌లలో వందల మంది పోలీసుల్ని, కమాండోలను మట్టుబెట్టి ఆయుధాలు స్వాధీనం చేసుకోవడం, ఎస్.ఇ.జడ్.లకు ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా పోరాడి సింగూర్, కోస్తా కారిడార్ లాంటి వాటిలో గెలుపు సాధించారు. మిలిటెంట్ పోరాటాలు, సాయుధ ప్రతిఘటన మాత్రమే ఈ బూటకపు ఎన్నికల వ్యవస్థకు ప్రత్యామ్నాయమని గుర్తించి ముందుకు నడుస్తున్నారు.

★

## అమరుల చరిత్రలను పొందుపరచడంలో సహకరించండి

2007లో జరిగిన 9వ ఐక్యతా కాంగ్రెస్ తర్వాత అమరులైన ఎ.పి., ఎన్.టి., ఎ.ఓ.బి. కామ్రేడ్స్ జీవిత చరిత్రలు 2009 జూలై నాటికి ఒక పుస్తకంగా తీసుకురావాలని అనుకుంటున్నాం. క్రాంతి పత్రికల్లో వచ్చిన వివరాలను మరింత సమగ్రం చేయడానికి వివరాలు, ఫోటోలు పంపండి. అలాగే ఇంతవరకు పత్రికలో రాని కామ్రేడ్స్ వివరాలు వెంటనే పంపండి. ఆయా రాష్ట్రాల, జిల్లాల నిర్మాణాలతోపాటు విడి వ్యక్తులు సైతం సహకరించాలని కోరుతున్నాం.

*- సంపాదకవర్గం*

# రైతాంగ పోరాట విజయం-సింగూర్‌లో బెంగాల్ పాలకుల, టాటాల పరాజయం

ప్రజలందరి సమైక్య పోరాటం ఎట్టకేలకు టాటాలను సింగూరు నుండి సాగనంపి బెంగాల్ పాలకుల ఎర్రముసుగును చింపేసి, సోషల్ ఫాసిస్టు ముఖాన్ని బట్టబయలు చేయటంలో విజయం సాధించింది. నవంబర్‌లో సింగూరు రైతాంగం అన్ని సెక్షన్ల ప్రజానీకం మద్దతును కూడగట్టుకుని, సామ్రాజ్యవాద బహుళజాతి కంపెనీలు, దేశీయ బడా పెట్టుబడిదారులు తమ భూములను బలవంతంగా గుంజుకోవడాన్ని ఇంకెంతమాత్రం సహించమని హెచ్చరిస్తూ దృఢంగా పోరాడారు. దేశీయ పెట్టుబడిదారీ తిమింగలం టాటాను, వారి నానో కార్ల ప్లాంటును రోజుల పర్యంతం దిగ్బంధించి, ఊపిరి సలపనివ్వకుండచేసి, చలిచీమల సత్తాచాటి చూపారు. నందిగ్రాం మారణకాండలతో భయోత్పాలన నిరాఘాటంగా సాగించజూచిన సి.పి.ఎం. సోషల్ ఫాసిస్టుల మెడలు వంచిన సింగూరు రైతాంగ పోరాట నేపథ్యాన్ని పరిశీలించుదాం.

2006 ప్రారంభంలో టాటా మోటార్స్ సంస్థకు, బుద్ధదేవ్ ప్రభుత్వానికి మధ్య ఒక రహస్య ఒప్పందం జరిగింది. 2006 మే 18న రతన్‌టాటా నానో కార్ల ఫ్యాక్టరీని ప్రారంభిస్తున్నట్లు ప్రకటించాడు. 2006 మే 25న టాటా అధికారుల బృందం సింగూరుకు రాగా, ప్రజల నుండి పెద్దయెత్తున ప్రతిఘటన ఎదురైంది. ఇంత జరిగినా టాటా మోటార్స్ అధిపతి ప్రత్యామ్నాయ ప్రదేశంలో ఫ్యాక్టరీ ఏర్పాటుకు ఒప్పుకోలేదు. ఐదు గ్రామాల (గోపాల్‌నగర్, బేరాబేరి, సింఘబేరి, బజ్‌మేలియా, ఖసర్‌బేరి) పరిధిలోని దాదాపు వెయ్యి ఎకరాల మీద కన్నేశాడు. రైతుల ప్రతిఘటన ఎదురైన తర్వాత అదే రోజు సాయంత్రం బుద్ధదేవ్ దీన్ని కప్పిపుచ్చుతూ ఒక ప్రకటన చేశాడు. కొన్ని అనర్థాల వల్ల ఇటువంటి సంఘటన చోటుచేసుకుందని, ఇకముందు అలా జరగదనీ, స్థానిక రైతు సంఘ నాయకుడు ఇందుకు హామీ ఇచ్చాడని బుద్ధదేవ్ మాట్లాడాడు. ఫాక్టరీ స్థాపిస్తే వేలాది ఉద్యోగాలు లభిస్తాయనే సి.పి.ఎం. ప్రచారాన్ని స్థానిక రైతులు నమ్మలేదు. స్థానికంగా అక్కడలేని భూముల స్వంతదారులు కొంతమంది మాత్రమే మొదట భూములు ఇవ్వడానికి సిద్ధపడి సి.పి.ఐ.(ఎం) నాయకులకు అనుకూలంగా మాట్లాడారు. ఇక సి.పి.ఎం. నాయకులు రైతాంగాన్ని లొంగదీయడానికి కండ బలాన్ని, పోలీసు, బెదిరింపుల్ని ప్రచార యుద్ధాన్ని ప్రయోగించారు. కానీ, సి.పి.ఎం. కండ బలాన్ని, డబ్బు బలాన్ని ఎదిరిస్తూ రైతాంగం విప్లవ శక్తుల మద్దతుతో పెద్దయెత్తున నిరసనలకు దిగింది. అప్పుడు 'వామపక్ష' కూటమి తన 'ప్రజాస్వామిక' ముసుగును తొలగించి, భూముల స్వాధీనాన్ని అడ్డుకుంటున్న రైతాంగంపై పోలీసు బలగాన్ని ప్రయోగించింది. 2006 డిసెంబర్ 2న పోలీసులు రబ్బరు తూటాలు, టియర్ గ్యాస్‌తో కాల్పులు జరుపుతూ నిరసనకారులపై విరుచుకుపడ్డారు. 80 సంవత్సరాల వృద్ధ మహిళల నుండి 5 సంవత్సరాల పిల్లల వరకు ఎవరినీ విడిచిపెట్టకుండా పోలీసులు విచక్షణారహితంగా లాఠీలు, తూటాలు ప్రయోగించారు. పురుషులు ఇండ్లు వదిలి పారిపోగా, సి.పి.ఐ.(ఎం) గూండాలు, పోలీసు బలగాలు గ్రామాల మీద పడి ఇండ్లల్లో వున్న మహిళల్ని నిర్దాక్షిణ్యంగా బయటికి ఈడ్చి చితకబాదారు. గుడిసెలు తగలబెట్టి, ధాన్యం కొట్టాలను ధ్వంసం చేశారు. 'మీకు మీరుగా భూములు ఇవ్వకపోతే, శవాలుగా మారతారు' అని సి.పి.ఐ.(ఎం) గూండాలు బెదిరించారు. డిసెంబర్ 2 విధ్వంసం తర్వాత సి.పి.ఐ.(ఎం) నాయకులు పెద్దయెత్తున అసత్య ప్రచారం మొదలుపెట్టారు. కొంతమంది రైతులు మొదట తప్పుదారి పట్టారని, ఇప్పుడు రాష్ట్ర అభివృద్ధికి రైతులు స్వచ్ఛందంగా భూములు అప్పగిస్తున్నారని ప్రచారం చేశారు. సి.పి.ఐ.(ఎం) కేంద్ర కమిటీ సభ్యుడు, రైతు సమాఖ్య ముఖ్య నాయకుడు అయిన బినయ్‌కోనార్ డిసెంబర్ 2 సంఘటనను ప్రస్తావిస్తూ, "పోలీసుల డ్యూటీ స్కూళ్లల్లో, కాలేజీలలో చెప్పినట్లు బొమ్మలు గీసి, పాఠాలు చెప్పటం కాదు. బెత్తం చేసే పని పోలీసులు చేస్తారు. ఎవరినెట్లా నోరు మూయించాలో ప్రభుత్వానికి" తెలుసు అంటూ భూస్వామ్య అహంకారంతో హూంకరించాడు. 2006 డిసెంబర్ 2న రైతుల్ని భూముల నుంచి బలవంతంగా గెంటేసి, టాటా మోటార్స్ ప్రాజక్ట్ ప్రాంతాన్నంతా చుట్టుముట్టమని సి.పి.ఐ.(ఎం) ప్రభుత్వం పోలీసులను ఆదేశించింది. రాష్ట్ర వ్యాప్తంగా, అన్ని సెక్షన్ల ప్రజలు సోషల్ ఫాసిస్టులకు వ్యతిరేకంగా నిరసన గళం విన్పించారు. మొదట్లో భూములు అప్పగించిన కొద్ది మందిని మాత్రమే కండబలంతో లొంగదీసుకోగలిగారు తప్ప, ప్రతిఘటనను ఆపలేకపోయారు. రైతాంగంపై కక్షగట్టిన సి.పి.ఐ.(ఎం) మరిన్ని దుర్మారపు చర్యలకు పాల్పడింది. భూమి ఉచ్ఛేద్ ప్రతిరోధ్ కమిటీ నాయకురాలు, అవివాహిత అయిన తపసిమాలిక్ అనే యువతిని అత్యాచారం జరిపి, హత్య చేశారు. ప్రభుత్వంపై పెద్దయెత్తున నిరసనలు పెల్లుబకటంతో, తపసీని ఆమె తండ్రే హత్య చేశాడని సి.పి.ఐ(ఎం) నాయకులు నిస్సిగ్గుగా బొంకుతూ ప్రకటన చేశారు.

సింగూరు కార్ల ప్రాజెక్టులో అనుబంధ సంస్థల్లో వేలాది మందికి ఉద్యోగాలు దొరుకుతాయని తప్పుడు ప్రచారం చేశారు. కానీ 600 మంది అత్యంత నైపుణ్యంగల వారికి, అదీ ఇంజనీరింగ్ పట్టాలు, డిప్లొమాలు వున్న వాళ్ళకే ఉద్యోగాలు లభిస్తాయని నిపుణులు అంచనా వేశారు. భూములు ఇచ్చిన కుటుంబాలకు చెందిన కొంతమంది యువతీ, యువకులకు శిక్షణ ఇస్తున్నట్లు ఆర్భాటం చేశారు. కానీ, వీళ్లవరికీ ఉద్యోగిలిస్తామని టాటా మోటార్స్ అధికారంగా హామీ ఇవ్వకపోవటంతో ఈ మోసానికి వ్యతిరేకంగా కొన్ని శిక్షణ ప్రదేశాల్లో శిక్షణ పొందుతున్నవాళ్లు తిరగబడ్డారు. సింగూరులో టాటా మోటార్స్ కంపెనీ అక్కడే పూర్తి కార్లను ఉత్పత్తి చేసేదికాదు. ఎక్కడెక్కడి నుంచో తెచ్చిన విడిభాగాలను జోడించి కార్లు తయారు చేస్తారు. ప్రతి 5 కోట్ల రూపాయల పెట్టుబడికి ఒక ఉద్యోగం పుడుతుంది. ఆ లెక్కన రూ. 1500 కోట్ల పెట్టుబడికి 300 నుంచి 600 మధ్య ఉద్యోగాలు తయారవుతాయి. వాస్తవానికి కార్ల పరిశ్రమలో వాహనాల ఉత్పత్తి పెరుగుతున్నప్పటికీ ఉద్యోగాల సంఖ్య తగ్గింది. మారుతి కార్ల కంపెనీలో 2000 సంవత్సరంలో 5,770 ఉద్యోగాలుండగా, 2004 నాటికి ఆ సంఖ్య 4,590కి పడిపోయింది. బజాజ్ కంపెనీలో 200 సంవత్సరంలో 17,215గా వున్న ఉద్యోగాలు, 2004 నాటికి 11,531కి పడిపోయాయి. ఇక అనుబంధ పరిశ్రమల్లో ఎన్ని ఉద్యోగాలుంటాయనేది ఎవరూ చెప్పలేరు. ఏమైనా వుంటే టీకొట్లు, పూట పూటకు కొద్దిపాటి వ్యాపారం, మహిళా సేవకులు వంటి పనులు దొరికే అవకాశం వుంటుంది. కౌలుదార్లు, వ్యవసాయ కూలీలతో సహా 20 వేల మంది పూర్తిగా జీవనాధారం కోల్పోయారు. 120 కుటుంబాలు తప్పని స్థితిలో బిక్షాటన చేసి బతుకుతున్నాయి.

2007 ఫిబ్రవరి 23న హైకోర్టు, భూసేకరణ విధానం మీద ప్రభుత్వాన్ని మందలించింది. అయినప్పటికీ తర్వాత కూడా భూములు కోల్పోతున్నవారి సంఖ్య, ఇష్టపూర్తిగా ఇచ్చిన మొత్తం భూమికి సంబంధించి ప్రభుత్వం మళ్లీ మళ్లీ తప్పుడు ప్రకటనలు ఇవ్వటం మానుకోలేదు. 2006 ఫిబ్రవరి 13న సింగూరు గురించి సి.పి.ఐ(ఎం) ప్రచురించిన బుక్‌లెట్‌లో అంగీకారం మేరకు సేకరించిన భూమి 956 ఎకరాలనీ, ప్రాజెక్టుకు కావలసిన మొత్తం భూమి 997.11 ఎకరాలని చెప్పింది. హైకోర్టు ముందేమో అంగీకారం మేరకు సేకరించిన భూమి బుక్‌లెట్‌లో చెప్పిన దానికంటే చాలా తక్కువ చూపింది. అయితే ఇష్టపూర్తిగా అవసరమైనంత భూమి ఇస్తే ఇప్పుడు ఆందోళనలు ఎందుకు జరుగుతున్నట్లు? ప్రభుత్వం చర్చలకెందుకు కూర్చున్నట్లు?

సి.పి.ఐ.(ఎం) చేస్తున్న మరొక తప్పుడు ప్రచారమేమంటే, రాష్ట్రంలోని సారవంతమైన భూముల్లో సింగూరు భూమి ఒకటి కాగా, అవి ఒక పంటపండే భూములేనని ప్రచారం చేస్తున్నది. సి.పి.ఐ(ఎం) పుస్తకంలో కూడా, 300 మంది మాత్రమే రిజిస్టర్ చేయించుకోలేదని, 170 మంది 'బర్‌గర్దార్లు' (కౌలుదార్లు) రిజిస్టర్ చేయించుకున్నారని చెప్పింది. కానీ ఇప్పుడు వెయ్యి మందికి పైగా కౌలుదార్లు, 931 మంది వ్యవసాయకూలీలు ఘోరంగా నష్టపోయారు.

సింగూరు భూముల్ని పెద్దమొత్తంలో బలవంతంగా గుంజుకుని కార్పొరేట్ సంస్థలకు ధారాదత్తం చేసిన ఫలితంగా ప్రజలు అంతులేని కష్టాల్లో చిక్కుకున్నారు. వేలాది మంది జీవనాధారం కోల్పోవటమేగాక, అనేక మంది ఆత్మహత్యలకు పాల్పడ్డారు. భూముల స్వాధీనాన్ని అడ్డుకున్నందుకు వందలాది మందిని తప్పుడు కేసుల్లో ఇరికించి, ఎంతో మందిని నిర్దాక్షిణ్యంగా చిత్రహింసలకు గురిచేయటం మొదలైన హింసలు పెట్టారు. కొంతకాలం స్తబ్దత తర్వాత సింగూరు రైతాంగం తీవ్ర నిర్బంధాన్ని ఎదుర్కొంటూ కూడా పిడికిలి బిగించి పోరాటానికి సిద్ధమయ్యారు. బలవంతంగా గుంజుకున్న తమ భూములు తిరిగి తమకు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు.

విప్లవకారుల మద్దతుతో నానాటికి బలోపేతమైన సింగూరు రైతాంగ పోరాటం తృణమూల్ కాంగ్రెస్ నాయకత్వంలో టాటామోటార్స్ ప్రాజెక్టును దిగ్బంధించే స్థాయికి చేరింది. ఈ స్థితిలో 2008 సెప్టెంబర్ 8న పరిశ్రమల మంత్రి నిరుపమ్‌సేన్, మమతాబెనర్జీతో గవర్నర్ సమక్షంలో ఒక ముఖ్యమైన ఒప్పందంపై సంతకం చేశాడు. కానీ ఆ మరుసటి రోజే సి.పి.ఐ(ఎం) మాట మార్చింది. ఒకపక్కన సుదీర్ఘకాలంగా నలుగుతున్న సమస్యకు పరిష్కారం దొరికిందని మీడియా, సి.పి.ఐ(ఎం) పార్టీ అధికార పత్రిక గణశక్తి ఈ ఒప్పందాన్ని ఎత్తిపట్టాయి. మరొక పక్క ఆ మరుసటి రోజే ఏ భూములు కూడా తిరిగి ఇవ్వటానికి మేం సిద్ధంగాలేమని టాటాలు తెగేసి చెప్పారు. సి.పి.ఐ(ఎం) నాయకులు కూడా ఆందోళన చేస్తున్న రైతులతో ఒప్పందమేమీ జరగలేదని అడ్డం తిరిగారు. వాస్తవానికి గవర్నర్ నివాసంలో జరిగిన ఈ ఒప్పందంలో గవర్నరే మధ్యవర్తిగా వ్యవహరించి ఒప్పందంలోని అంశాలను అన్ని పార్టీలకు, మీడియాకు చదివి విన్పించాడు.

ఒప్పందంలో "నష్టపరిహారం తీసుకోని రైతుల డిమాండ్‌కు ప్రభుత్వం బాధ్యత వహించి, సాధ్యమైనంత తొందరలో సాధ్యమైనంత మందికి ప్రాజెక్టు ప్రాంతంలోనూ, మిగిలిన వారికి ప్రాజెక్ట్ పక్కన భూమి రూపంలో పరిహారం ఇవ్వడానికి నిర్ణయం తీసుకుంటుంది. ఒక వారంలోపు వీటిని పరిష్కరించేందుకు గల అవకాశాలను నిర్ధారించేందుకు ఒక కమిటీని నియమించటం జరుగుతుంది. ఈ సమయంలో అనుబంధ పరిశ్రమల స్థాపకులు ఎవరూ, ఎటువంటి నిర్మాణాలు చేపట్టరాదని ప్రభుత్వం విజ్ఞప్తి

చేస్తుంది'' అని స్పష్టంగా వుంది. అయితే, ఒప్పంద ప్రధాన పత్రం మీద సిరా ఆరకముందే టాటా మేనేజింగ్ డైరెక్టర్ "ప్లాంట్, అనుబంధ యూనిట్ల మొత్తం స్వరూపం మౌలికమైనది, అందులో మార్పేమి జరగదు'' అంటూ ఏ భూములూ తిరిగి ఇవ్వం. భూములు యధాతథంగా ఫ్యాక్టరీ కిందనే వుంటాయి అని మాట్లాడాడు.

టాటా మోటార్స్‌కు ఉచిత భూమి, దాదాపు ఉచితంగా నీరు, సబ్సిడీకి విద్యుత్తు, పన్ను విరామాలు వంటి సౌకర్యాలు కల్పిస్తూ కార్పోరేట్ సంస్థలపట్ల ప్రభుత్వం తన ఉదారతను చాటుకుంది. ఈ ఉదారతే టాటాలకు ఒప్పంద పత్రాన్ని చించి చెత్తబుట్టలో పడేసేటంత బలాన్ని ఇచ్చింది. దీనికి తందాన కొడుతూ బుద్ధదేవ్, నిరుపమ్‌లు వెంటనే పత్రికా సమావేశం ఏర్పాటు చేసి, ఏ ఒప్పందమూ జరగలేదని అలవోకగా బొంకేశారు. సి.పి.ఎం. ప్రభుత్వం టాటాల ఆజ్ఞలను ఎంతగా శిరసావహిస్తున్నదనేదాన్ని ఇది స్పష్టంగా చూపిస్తున్నది.

అంతటితో అన్ని ప్రయత్నాలు విఫలమై, సహనం నశించిన రైతాంగం పెద్ద యెత్తున ఆందోళనకు దిగి 15 రోజులకు పైగా టాటా ప్లాంటును దిగ్బంధించారు. ఆందోళన తీవ్రతకు తప్పని స్థితిలో సి.పి.ఎం. ఎట్టకేలకు చర్చలకు దిగి వచ్చింది. ఈ సమయమంతా జాతీయ రహదారిని దిగ్బంధించి, ఒప్పందపై సంతకాలు పెట్టిన తర్వాతనే దిగ్బంధాన్ని సడలించారు. ఆ స్థాయి ఉద్యమం కొనసాగి ఫ్యాక్టరీలను ఎక్కడిక్కడ బంద్ చేయించటంతో, చేసేదిలేక టాటా తనంతట తాను ప్లాంటు మూసివేతకు ఆదేశిలిచ్చాడు. ఉద్యమానికి మమతా బెనర్జీ ప్రధానంగా నాయకత్వం వహించినప్పటికీ, పెద్ద సంఖ్యలో ప్రజాస్వామికవాదులూ, విప్లవకారులు కూడా పోరాటంలో చేరారు.

"టాటాలు వెళ్లిపోతే వాళ్లతోపాటు అన్ని సర్దుకుపోతారు, అది బెంగాల్ ప్రతిష్టకు మచ్చతెస్తుంది. రూ. 80 వేల కోట్ల పెట్టుబడులు తరలిపోతాయి'' అంటూ మీడియా రిపోర్టులు రాసింది. రైతులు నిరంతరాయంగా దిగ్బంధించటంతో ఆశలు వదులుకున్న టాటాలు మరింత మొండిగా తయారై, భూములేవీ తిరిగి ఇవ్వం, మా పెట్టుబడులకు రక్షణ లేనందున రాష్ట్రం నుంచి విరమించుకుంటాం అని మాట్లాడారు. దానికి పరిశ్రమల మంత్రి నిరుపమ్‌సేన్ వంతపాడుతూ, భూములు తిరిగి ఇవ్వటం సాధ్యం కాదుగానీ, దానికి బదులు సింగూరులో భూములు నష్టపోయిన వారికి జీవనాధారం కల్పించే విధంగా, ప్రభుత్వం తగిన నష్టపరిహారం, పునరావాస ప్యాకేజీని అందిస్తుంది అని మాట్లాడాడు. ఆవిధంగా టాటాలను ఆదుకొని, నష్టం నుంచి బయట పడేందుకు కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వెచ్చించడానికి, డబ్బుతో వారికి 'శాంతి'ని కొనివ్వడానికి సి.పి.ఎం. అంతకు బరితెగించింది.

టాటా బ్రాండ్‌లు, టాటా మోటార్స్, టాటా మోటాలిక్స్ అండ్ మైదాన్ పవర్ లిమిటెడ్ కంపెనీలు ఆధునిక్, శ్యామ్‌స్టీల్, జై బాలాజి, భూషణ్ స్టీల్, అభిజిత్ గ్రూపు, యు.ఎస్.ఐ.బి.సి., ప్రెసిడెంట్ రాన్ సోమర్స్ తదితర కంపెనీల వలె పారిశ్రామికీకరణ, మౌలిక సౌకర్యాల అభివృద్ధి, రియల్ ఎస్టేట్ వ్యాపారం, షాపింగ్ మాల్‌లు మొదలైన వాటి పేరుతో భూమి సేకరిస్తున్నాయి. వీటికి వ్యతిరేకంగా కూడా ప్రజలు పోరాటాలు చేస్తున్నారు. అందువల్ల సి.పి.ఐ(ఎం) ఇప్పుడు కార్పోరేట్ సంస్థలు పెట్టుబడులు పెడతామని ప్రకటించిన రూ. 1,27,302 కోట్లు బెంగాల్‌కు దక్కకుండా పోతాయని గగ్గోలు పెడుతోంది. కార్పోరేట్లకు భూములు సేకరించి ఇస్తానని వాగ్దానం చేసిన బుద్ధదేవ్ పథకాలను రైతాంగం పోరాటాలతో తీవ్రంగా ప్రతిఘటిస్తున్నారు. ఇప్పుడు గ్రామ పంచాయితీ ఎన్నికల్లో సి.పి.ఎం. దాదాపుగా సగం స్థానాలు కోల్పోయి, మున్సిపల్ ఎన్నికల్లో బలం క్షీణించటంతో ఈ కుహనా మార్క్సిస్టుల మీద ప్రజలకున్న భ్రమలు తొలగిపోయాయి. దీంతో వీరికి ఇంతకుముందెన్నడూ లేనంత దిగులు పట్టుకుంది.

సింగూరులో యుద్ధం కొనసాగుతుంది. కానీ, పోరాటం తీవ్రమై ప్రజల బలం ముందుకొస్తుంది. ధనికులకూ, వారి తైనాతీలకు తప్ప, సామాన్య ప్రజలకు ఏమీలేని సామ్రాజ్యవాద ప్రోత్సాహక బూటకపు 'అభివృద్ధి' నమూనా ను విప్లవ శక్తులు వ్యతిరేకిస్తున్నాయి. ఇప్పుడు ఈ విధ్వంసకర అభివృద్ధి దుష్పరిణామాలను దీని బాధితులంతా కూడా క్రమంగా గుర్తిస్తున్నారు. అందువల్లనే ఈ డబ్బు సంచుల తిమింగలాలను, వారి రాజకీయ బంటులనూ ఆత్మరక్షణలోకి నెడుతూ, దేశవ్యాప్తంగా ప్రతిఘటన పెరుగుతోంది. సాయుధ ప్రతిఘటనతోపాటు తీవ్రమైన మిలిటెంట్ పోరాటాలే బడా పెట్టుబడి డబ్బు బలాన్ని, కండ బలాన్ని అడ్డుకొని, తిప్పికొట్టగలుగుతాయి. అదే ఇప్పుడు సింగూరులో జరిగింది. బతుకుదెరువు కోల్పోయి బజార్నపడిన పేద జనమంతా తిరగబడి, టాటా మోటార్స్‌ను మూటా ముల్లె సర్దుకుని సింగూరు వదిలి పోయిందాకా తరిమికొట్టారు.

ఇది నిస్సందేహంగా ప్రజలందరి మద్దతుతో పెనుమంటై లేచిన సింగూరు రైతాంగ పోరాట విజయం. సింగూరు రైతుల పోరాట స్ఫూర్తితో సామ్రాజ్యవాదం, దళారీ పెట్టుబడి దోడ్డిదారిన తీసుకొస్తున్న ఎస్.ఇ.జడ్.ల రూపంలోని వలస సంస్థానాలను తరిమికొట్టేందుకు, ఈ విధ్వంసకర అభివృద్ధిని అడ్డుకునేందుకు నూతన ప్రజాస్వామిక విప్లవంలో భాగస్వాములవుతూ దేశవ్యాప్తంగా ప్రజలందరూ సంఘటితంగా పోరాడాలి.

★

*శత్రు నిర్మూలన (బలిమెల ఆంబుష్), ఆయుధాల స్వాధీనం (నయాగఢ్ మల్టీ రెయిడ్)*

# లక్ష్యాలు సాధించిన పి.ఎల్.జి.ఎ.

ఈ డిసెంబర్ 2తో మన ప్రజా విముక్తి గెరిల్లా సేనకు ఎనిమిదేళ్ళు నిండాయి. సామ్రాజ్యవాద, దళారీ నిరంకుశ పెట్టుబడిదారీ, భూస్వామ్య శక్తులకు వ్యతిరేకంగా భారతదేశంలో నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని విజయవంతం చేయడం కొరకు పోరాడుతున్న ప్రజలకు అండగా ఆవిర్భవించిన పి.ఎల్.జి.ఎ. చారిత్రాత్మకమైన విజయాలను సాధిస్తూ వస్తోంది. తమ దోపిడీని నిరంతరాయంగా కొనసాగించడం కొరకు పాలకవర్గాలు ప్రజలపై, పార్టీపై తలపెట్టిన దుర్మార్గమైన దాడిని ఓడించడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తోంది. డి.కె., బీహార్-ఝార్ఖండ్‌లను విముక్తి ప్రాంతాలుగా, గెరిల్లా యుద్ధాన్ని మొబైల్ యుద్ధంగా, పి.ఎల్.జి.ఎ.ను పి.ఎల్.ఎ.గా అభివృద్ధి చేయాలనే 9వ ఐక్యతా కాంగ్రెస్ పిలుపు నేపథ్యంలో పి.ఎల్.జి.ఎ. వాసిలోనూ రాశిలోనూ తన శక్తి సామర్థ్యాలను పెంచుకునే మార్గంలో పయనిస్తున్నది.

ఈ క్రమంలో ఈ సంవత్సరం అది పలు చిన్న, పెద్ద విజయాలను సాధించింది, అందులో కొన్ని ముఖ్యమైనవీ, చారిత్రాత్మకమైనవి. ప్రధానంగా నయాగఢ్ దాడివీరోచితమైనది. ఒరిస్సా రాష్ట్రంలోని నయాగఢ్ జిల్లా కేంద్రంలో పి.ఎల్.జి.ఎ. ఏకకాలంలో 6 కేంద్రాలలో దాడి చేసి 17 మంది పోలీసులను చంపి 302 ఆయుధాలను స్వాధీనం చేసుకుంది. దాడి జరిగిన వెంటనే పెద్దఎత్తున వచ్చిన కమాండో బలగాలతో గొసామా పర్వత ప్రాంతంలో హెూరాహెూరీగా పోరాడింది. సాధించిన విజయాన్ని నిలబెట్టుకోవడంలో ఈ పోరాటం ఎంతో కీలకమైనది.

బలిమెలలో 37 మంది గ్రేహౌండ్స్ బలగాలను చావుదెబ్బ తీసిన దాడి కూడా చారిత్రాత్మకమైనదే. దేశంలోని ఉద్యమ అణచివేత బలగాలన్నింటికీ ఆదర్శ నమూనాగా చూపిస్తోన్న గ్రేహౌండ్స్ బలగాలను ఇంత పెద్ద సంఖ్యలో మట్టుబెట్టడం అపూర్వమైనది. ప్రభుత్వం ఇచ్చిన విచ్చలవిడి అధికారాల అండతో ఈ 'తోడేళ్లగుంపు' రాష్ట్రంలో పాల్పడిన దురాగతాలకు లెక్కేలేదు. సరిహద్దులను దాటుకొని ఒరిస్సా, ఛత్తీస్‌గఢ్‌లలోనూ ఇవి హత్యాకాండకు పాల్పడ్డాయి. ఈ సంవత్సరం మార్చి నెలలో అది పాల్పడిన కంచాల్ హత్యాకాండ దీనికి తాజా ఉదాహరణ. 'వాకపల్లి' సాక్షిగా మహిళలపై ఈ మూక పాల్పడిన అత్యాచారాలు ఎన్నెన్నో. ఇలా తమ హింసోన్మాదం కారణంగా ప్రజలందరితో ఛీదరించుకోబడ్డ ఈ బలగాలకు పి.ఎల్.జి.ఎ. గట్టిగా బుద్ధి చెప్పి ఆంధ్రప్రదేశ్ ప్రజల, సరిహద్దు రాష్ట్ర ప్రజల కసిని తీర్చింది. రాష్ట్రవ్యాప్తంగా ముక్త కంఠంతో వాకపల్లి అత్యాచారాలను ఖండించినప్పటికీ, అసలు అత్యాచారమే జరుగలేదని ప్రకటించిన 'న్యాయ'స్థానాలు సిగ్గుపడేలా దోషులను బలిమెల వద్ద శిక్షించి బాధితులకు నిజమైన అండగా పి.ఎల్.జి.ఎ. నిరూపించుకుంది.

ఇదే ఒరవడిని కొనసాగిస్తూ మల్కన్‌గిరి జిల్లాలోని తెల్లరాయి వద్ద కమాండో బలగాలను ఖంగు తినిపించింది. మైన్‌ప్రూఫ్ వాహనాన్ని 'శ్రీరామరక్షగా' భావించి విచ్చలవిడిగా లోతట్టు ప్రాంతాలకు కూంబింగ్‌కు వస్తోన్న ఒ.ఎస్.జి. బలగాలను అదను చూసి దెబ్బకొట్టిన పి.ఎల్.జి.ఎ. ప్రతీఘాతుక బలగాలకు భూప్రపంచంలో ఎక్కడా రక్షణ ఉండబోదని చాటింది.

బీహార్-ఝార్ఖండ్‌లో ఝూఝూ రైల్వేస్టేషన్‌పై చేసిన రెయిడ్ కూడా ప్రాధాన్యత కల్గినది. ఈ దాడిలో పి.ఎల్.జి.ఎ. 4గురు పోలీసులను చంపి 42 ఆయుధాలను స్వాధీనం చేసుకొంది.

అలాగే తడికేల్, గునుకురాళ్ళ, ముర్లిగూడెం, కోరెపల్లి, మర్దపాల్, రానిగంజ్ బజార్, పారస్‌నాథ్ ఆంబుష్‌లలో కమాండో బలగాలను దెబ్బతీసింది.

అంతేకాదు ప్రజాయుద్ధ చరిత్రలోనే మొదటిసారిగా డి.కె.లోని పశ్చిమ బస్తర్ డివిజన్ పిడియా ఏరియాలో హెలీకాప్టర్‌పై కాల్పులు జరిపి ఒక సార్జంట్‌ను చంపేసింది. ఝార్ఖండ్‌లోని రాంచీ టాటానగర్ జాతీయ రహదారిపై ఐ.సి.ఐ.సి.ఐ. వాహనంపై ఆంబుష్ చేసి ఐదు కోట్ల రూపాయలను, కిలో బంగారాన్ని స్వాధీనం చేసుకొంది. డబ్బులున్న వాహనాన్ని కొద్ది దూరం తీసికెళ్లి, దాన్ని తగులబెట్టి పి.ఎల్.జి.ఎ. బలగాలు రిట్రీట్ అయ్యాయి. ఆ తర్వాత పోలీసు బలగాలు వచ్చి తగులబడుతున్న వాహనంపై రాత్రంతా పిచ్చిగా కాల్పులు జరుపుతూ ఉండిపోయాయి. యాంటీ ల్యాండ్‌మైన్ వాహనంతో అడ్వాన్స్ కాబోయిన పోలీసు బలగాలపై చేసిన ఆంబుష్‌లో ఇద్దరు పోలీసులు గాయపడ్డారు. దీనితో పిచ్చెక్కిన పోలీసులు డి.జి.పి. నేతృత్వంలో పారా మిలిటరీ బలగాలతో ఏరియానంతా చుట్టుముట్టి 25 క్యాంపులను ఏర్పాటు చేశారు. మొత్తం ఏరియాను కూంబింగ్ చేశారు. ఈ క్రమంలో మిలీషియా చేసిన ఒక వీరోచితమైన ఆంబూష్‌లో డి.ఎస్.పి.తో సహా అయిదుగురు పోలీసులు హతమయ్యారు.

పశ్చిమ బెంగాల్‌లోని పశ్చిమ మిద్నపూర్ జిల్లాలో బుద్ధదేవ్, రాంవిలాస్ పాశ్వాన్‌ల కాన్వాయ్‌లపై పి.ఎల్.జి.ఎ. చేసిన ఆంబుష్ కూడా దేశవ్యాప్తంగా మంచి రాజకీయ ప్రభావాన్ని వేసిన వీరోచిత చర్య. ఒక ముఖ్యమంత్రి స్థాయిలో వున్న శత్రువుపై మొదటిసారిగా మన పి.ఎల్.జి.ఎ. అలిపిరిలో దాడి చేసింది. అదే స్థాయిలో జరిగిన ఈ ప్రయత్నం రెండవది. ఈ చర్యకు ప్రతీకారంగా బుద్ధదేవ్ సర్కార్ ఇదే జిల్లాలోని జార్‌గ్రాంలోని లాల్‌గఢ్ ప్రాంత ప్రజలపై దాడి చేస్తే అక్కడి పార్టీ, పి.ఎల్.జి.ఎ. నాయకత్వంలో, ప్రజలు పెద్దఎత్తున తిరగబడి లాల్‌గఢ్‌ను ఎరుపుమయం చేసి బుద్ధదేవ్‌కు దిక్కుతోచకుండా చేశారు.

తమ దోపిడీ పునాదులను కాపాడుకోవడానికి పాలకవర్గాలు ఏర్పాటు చేసుకుంటున్న డి.కె.లోని కార్పెట్ సెక్యూరిటీ ప్రాంతంలోనే పి.ఎల్.జి.ఎ. మోదుగుపాల్, పాములవాయి ఆంబుష్‌లను విజయవంతం చేసింది. అలా కార్పెట్ సెక్యూరిటీ నడుమ సైతం శత్రువుకు సెక్యూరిటీ (రక్షణ) ఉండదనే నిజాన్ని చాటింది.

ఇలా ఈ సంవత్సర కాలంలో దేశవ్యాప్తంగా సాగించిన ప్రతిఘటనా చర్యల్లో 246 మంది పోలీసులను నిర్మూలించి, 237 మంది పోలీసులను గాయపరిచింది. అలాగే 5గురు దోపిడీ పాలకవర్గ పార్టీల రాజకీయ నాయకులను, గూండాలు, సల్వాజుడుం గూండాలు, ఇన్‌ఫార్మర్లు, కోవర్టులు వగైరా 172 మంది విప్లవ ప్రతిఘాతకులను నిర్మూలించింది. 450 ఆయుధాలనూ, 42 వేలకు పైగా తూటాలను స్వాధీనం చేసుకుంది.

అలాగే బెటాలియన్ స్థాయిలో బలగాలను మోహరించి యుద్ధ చర్యలను చేపట్టడంలోనూ ఈ సంవత్సర కాలంలో అభివృద్ధిని సాధించింది. సమన్వయంలోనూ అభివృద్ధి వుంది.

పునాది బలగమైన మిలీషియా పాత్ర కూడా చెప్పుకుని తీరాల్సినది. ప్రధాన, ద్వితీయ బలగాలు సాధించిన ఈ విజయాలన్నింటిలోనూ మిలీషియా పాత్ర తగినంతగా వుంది. ముఖ్యంగా డి.కె.లోని ఇంద్రావతి ఏరియాలోనూ మరికొన్ని ఇతరచోట్ల శత్రు దాడిని ఓడించడం కొరకు మిలీషియా పెద్దఎత్తున కదిలి 5 వేలకు పైగా ట్రాప్‌లను తవ్వింది. అలాగే పేలుడు పదార్థాలు లేకుండానే పలు విధ్వంసక చర్యలు చేపట్టి పార్టీకి నూతన అనుభవాలనిచ్చింది. రాంచీ జిల్లాలో డి.ఎస్.పి.తో సహా 5గురు పోలీసులు మట్టికరిచిన ఆంబుష్‌కు పాల్పడింది కూడా వీర మిలీషియానే కావడం పి.ఎల్.జి.ఎ.కు గర్వకారణం.

ఈ విధంగా దోపిడీవర్గాల బారినుండి ప్రజలను రక్షించడం కొరకు ప్రజలపక్షాన నిలబడి ప్రతీఘాతుక శక్తులతో హోరాహోరీగా తలపడుతున్న క్రమంలో పి.ఎల్.జి.ఎ. పలువురు సాహసయోధులను కోల్పోయింది. ఈ సంవత్సర కాలంలో కంపెనీ కమాండర్లు కామ్రేడ్స్ రణదేవ్, తిరుపతి, మధులను కోల్పోవడం పురోగమిస్తున్న పి.ఎల్.జి.ఎ.కు ఎంతో నష్టదాయకం. ఈ ముగ్గురూ శత్రువుతో అత్యంత సాహసంతో హోరాహోరీగా పోరాడుతూ ప్రాణత్యాగం చేశారు. అదేవిధంగా కామ్రేడ్స్ సాగర్, రతన్, బద్రు, శ్యాం, సుజాత, భాస్కర్, రఘు, ఛూటే, కమల, రాంబత్తి, ఇక్బాల్, అర్జున్ వంటి వీర గెరిల్లాలు శత్రువుకు ధీటుగా జవాబిస్తూ ప్రాణత్యాగం చేశారు. వీరి అమరత్వం నుండి పి.ఎల్.జి.ఎ. మరింత కసిని సంతరించుకుంటుంది, గుణపాఠాలను నేర్చుకుంటుంది.

సామ్రాజ్యవాదం సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న ప్రస్తుత పరిస్థితిలో పాలకవర్గాలు ప్రజలపై మరింత దోపిడీకి పాల్పడుతాయి. అందులో భాగంగా ఉద్యమ అణచివేత చర్యలను ముమ్మరం చేస్తున్నది. దేశవ్యాప్తంగా అణచివేతను సమన్వయించడం కోసం ముఖ్యమంత్రులు,పోలీసు ఉన్నతాధికారులతో సమావేశాల మీద సమావేశాలు జరుగుతున్నాయి. సంయుక్త చర్యలూ జరుగుతున్నాయి. బలగాలూ పెరుగుతున్నాయి. ఉద్యమ ప్రాంతాల్లో బలగాల మోహరింపు పెరుగుతోంది. కొత్తగా గ్రేహౌండ్స్ తరహాలోని కోబ్రా బెటాలియన్‌లు ఏర్పడుతున్నాయి. బలమైన ఉద్యమ ప్రాంతాల్లో కార్పెట్ సెక్యూరిటీ విస్తరిస్తోంది. సల్వాజుడూం పేరుతో దండకారణ్యాన్ని నిప్పుల గుండంగా మార్చిన రమణ్‌సింగ్ మళ్లీ గద్దెకెక్కి సల్వాజుడుంను ఉధృతం చేస్తానంటున్నాడు. కేంద్రంలో ఎ.పి. రాష్ట్రంలో ఎన్నికలు సమీపిస్తున్నాయి. ఎన్నికల తంతును నిర్బంధంగా జరపడం కోసం ప్రజలపై పాలకవర్గాలు మరింత హింసను ప్రయోగిస్తాయి.

ఈ నేపథ్యంలో పి.ఎల్.జి.ఎ. ముందు ఎన్నో సవాళ్లు ఉన్నాయి. ముఖ్యంగా ఉద్యమం సాపేక్షికంగా బలంగా ఉన్నచోట అంకురిస్తోన్న జనతనా సర్కార్‌లను కాపాడవల్సిన, వాటికి అండగా ఉండవలసిన బాధ్యత దానిమీద వుంది. అది అన్నివిధాలా మరింత శక్తివంతం కావల్సి వుంది. అలా శక్తివంతం కావడానికి దానికి అన్ని రకాల వనరులూ ఉన్నాయి. అన్నింటికంటే ప్రధానమైన వనరు దేశవ్యాప్తంగా దోపిడికి గురైతున్న కోట్లాది ప్రజలు. ఈ ప్రజలపై ఆధారపడుతూ వారిని తనలో మరింతగా ఐక్యం చేసుకుంటే ఎంత సుశిక్షితమైన, ఎన్ని అత్యాధునిక ఆయుధాలున్న శత్రువునైనా పి.ఎల్.జి.ఎ. ఓడించగలదు. ప్రజల విప్లవ రాజ్యాధికారాన్ని కాపాడగలదు. శత్రు సన్నాహాలు ఎంత తీవ్ర స్థాయిలో వున్నాయో అది రోజు రోజుకూ బలగాలనూ ఆయుధ సంపత్తినీ, సమన్వయాన్నీ ఎలా

➡

# ఎ.ఓ.బి. స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి

# కామ్రేడ్ భాస్కర్‌తో ఇంటర్వ్యూ

జూన్ 29న మల్కనగిరి జిల్లాలోని చిత్రకొండకు దగ్గర్లో సీలేరు నదిపైగల బలిమెల రిజర్వాయర్‌లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన మావోయిస్టు వ్యతిరేక గ్రేహౌండ్స్ పోలీసులపై సంచలనాత్మకమైన ఆంబుష్ జరిగింది. అదృష్టవశాత్తు ఆసమయంలో ఈ ఇంటర్వ్యూ చేసిన విలేఖరుల బృందం ఆంధ్ర, ఒడిస్సా సరిహద్దు ప్రాంతంలోనే వుంది. పి.ఎల్.జి.ఎ. చారిత్రాత్మకమైన ఈ ఎత్తుగడల ఎదురుదాడి జరిపిన వారం రోజులకు మాకు ఆ ప్రాంత మావోయిస్టు ముఖ్య నాయకుడి ఇంటర్వ్యూ లభించటం ఇంకా అదృష్టం. ఎ.ఓ.బి.ఎస్.జెడ్.సి. కార్యదర్శి కామ్రేడ్ భాస్కర్ తో జరిపిన ఆ ఇంటర్వ్యూను కింద ఇస్తున్నాం. మరొక విషయమేమంటే, ఆయన ఇంటర్వ్యూలో మాట్లాడిన మాటల్ని రుజువు చేస్తూ , వారం రోజుల తరువాత మైన్‌ప్రూఫ్ వాహనం మీద మరోసాహసవంతమైన ఆంబుష్ జరిగింది. ఈ మైన్‌ప్రూఫ్ వాహనంలో ఒడిస్సా పోలీసులు, ఎస్. ఓ, జి కమాండోలు (ఆంధ్రప్రదేశ్ గ్రేహౌండ్స్ లాంటి ఒరిస్సా కమాండోలు) వున్నారు. ఇక ఇంటర్వ్యూ విషయానికి వస్తే, సుందరమైన కొండలు, లోయలు, వాగులు, నదులు, చిన్న చిన్న ఆదివాసీ పల్లెలగుండా వారం రోజులు ప్రయాణించి మావోయిస్టు నాయకుడున్న క్యాంప్‌కు చేరుకున్నాం. ఒక పి.ఎల్.జి.ఎ. కంపెనీ రోజంతా మాకు రక్షణ కల్పిస్తూ వుండేది. సంవత్సరం, రెండు సంవత్సరాల క్రితం వున్నటువంటి ఉద్రిక్తత వాతావరణం ఇప్పుడక్కడ లేదు. రెండు నెలల క్రితం చూసినదాంతో పోల్చితే కామ్రేడ్లు, గ్రామప్రజలు చాలా ఉత్సహంగా, వాతావరణం అంతావారిపోయింది. అంతకు ముందు మంత్రులు వున్నతాధికారులు, పోలీసుఅధికారులు కలిసి పోలీసు బలగాలు అడవుల్ని గాలిస్తున్నాయని ఒకటే ప్రచారం. మే 28న గునుకురాయి ఆంబుష్, జూన్ 29న బలిమెల దాడి. ఒక నెలలోనే రెండు ఘటనలు జరగటంతో గ్రేహౌండ్స్, కేంద్ర బలగాల కదలికలపై, ప్రభుత్వ ప్రచారంపై ఖచ్చితంగా ప్రభావం పడింది. వాస్తవానికి కేంద్ర రాష్ట్రాల (ఎ.పి, ఒడిస్సా) ఉమ్మడి బలగాల నిరంతర దాడులతో రెండు నెలల క్రితం వరకు చేష్టలుడిన ప్రజల్లో మావోయిస్టులు 38 మంది గ్రేహౌండ్స్‌ను నిర్మూలించిన వార్త చాలా ఉత్సాహాన్ని నింపింది. ఈ సంఘటలతో దాదాపు అన్ని గ్రామాల్లో కూడా ప్రజలు చాలా ఉత్సహంగా పండుగలు జరుపుకున్నారు. మాకు సంతృప్తిగా అభినందనాలు తెలిపి, పండుగ ప్రత్యేక వంటకాలు రుచి చూపించారు. ప్రతిచోట ఆదివాసుల ముఖాల్లో గ్రేహౌడ్స్ పట్ల తీవ్రమైన కసి, ద్వేషం కన్పించాయి. సామ్రాజ్యవాదుల సేవచేస్తూ, మావోయిస్టు ఉద్యమాన్ని శాంతి భద్రతల సమస్యగా పరిగణించి, ప్రజలను అణచివేయడానికి పెద్ద యెత్తున బలగాలను పంపుతున్న మహ్మన్‌సింగ్‌ల, వై.ఎస్.రెడ్డిల, నవీన్‌పట్నాయక్ తదితరుల ప్రజా వ్యతిరేక విధానాలు మావోయిస్టులకు క్యాడర్ రిక్రూట్‌మెంటును పెంచుతున్నాయనుకున్నాము. ఈ కిరాయి బలగాల దుర్మార్గాలు ప్రజల్ని మరింతగా మావోయిస్టు ఉద్యమంవైపు మళ్ళిస్తున్నాయి.

**ప్రశ్న:-** గ్రేహౌండ్స్ మీద పి.ఎల్.జి.ఎ. మొట్ట మొదటగా ఇంత పెద్ద సాహసోపేతమైన దాడి చేసిందని ఉత్సాహంగా చూశాం. మావోయిస్టు భయంలేని రాష్ట్రం అంటూ కొద్ది రోజుల క్రితమే ప్రకటించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి మతిపోయేటట్లు ఇంత పెద్ద దెబ్బ ఎలా తీయగలిగారు ?

**భాస్కర్:-** మొదటిది, ప్రజల మద్దతు, శత్రు బలహీనతను కనిపెట్టి దెబ్బతీసి గెరిల్లా ఎత్తుగడలను మేము సృజనాత్మకంగా అన్వయించటం వల్ల ఈ దాడి విజయవంతంతమైంది. నీటి మీద ప్రయాణ మార్గం శత్రువును వీలైనంత ఎక్కువగా నష్టపరచడానికి మంచి అవకాశం అని గుర్తించాం. గ్రేహౌండ్స్ నదిలో వున్నప్పుడు మమ్మల్ని ప్రతిఘటించడానికి గాని, మా ఆంబుష్ నుంచి సురక్షితంగా బయటపడానికి గాని వాళ్ళకు ఆవకాశం లేదు. ఆంబుష్‌కు నదిని ఎంచుకోవటానికి ప్రధాన కారణం అదే. రెండవది

➡

పెంచుకుంటున్నదో సి.ఎం.సి. సందేశం వివరించింది. శత్రువు ఎత్తుగడలను ఓడించడానికి మనం కౌంటర్ ఎత్తుగడలను చేపట్టి దృఢంగా అమలు చేయాలనీ, పి.ఎల్.జి.ఎ. శక్తి సమర్థతలను పెంచుకోవాలని అలాగే యుద్ధంలో ప్రజల పాత్రను పెంచాలనీ ఆ సందేశం తెలియజేసింది. ఆ సందేశాన్ని స్వీకరించి సాహసిక గెరిల్లా యోధులు కామ్రేడ్స్ రణదేవ్, తిరుపతి, మధు లాంటి పి.ఎల్.జి.ఎ. యోధుల ఆదర్శాలను ముందుకు తీసుకుపోతూ పి.ఎల్.జి.ఎ. అప్రతిహతంగా తన ప్రయాణాన్ని కొనసాగిస్తుందని ఆశిద్దాం.

★

ఎ.పి. గ్రేహౌండ్స్, కేంద్ర పారామిలటరీ బలగాలు, ఒడిస్సా ఎస్.ఓ.జి. బలగాలపై చేసే మిలటరీ చర్యల్ని, మా ప్రాంతంలోకి వచ్చిపోయేందుకు వాళ్ళు ఉపయోగించే మార్గాల్ని, వాళ్ళ మకాం స్థలాల్ని, రవాణ పద్ధతుల్ని, సమాచార వ్యవస్థని ఇంటలిజెన్స్ నెట్‌వర్కు మొదలైన వాటిని బాగా అధ్యయనం చేశాం. ఇటువంటి చర్యలు చేయాడానికి కావలసిన సమాచారమంతా సేకరించాం. పోలీస్ ఇన్‌ఫార్మర్లను కొంత మందిని పట్టుకుని ఇంటరాగేషన్ చేసి, శత్రు కదలికలను గ్రామాల్లోని వాళ్ళ రహస్య, పకడ్బందీ నెట్‌వర్క్‌ను గురించి తెలుసుకున్నాం. ఇంకా ప్రతి గ్రామంలోను మాకు వున్న వనరుల నుంచి నిరంతర సమాచార సేకరణ చేశాం. కొత్త వ్యక్తి ఎవరైన ఏరియాలోకి అడుగుపెడితే అతడి లేక ఆమె కదలికల గురించి సమాచారం తెలుస్తుంది. దాన్నిబట్టి వాళ్ళను ఏంచేయాలో ఆలోచించాం. ప్రజల్లో భయం లేకపోతే, మా వనరుల నుంచి సమాచారం అందడంలో అంతరాయం వుండదని గుర్తించాం. పోలీసులు కూడా ఏరియాలో తమ కదలికలు అర్థం కాకుండా చాలా రహస్యంగా తిరిగే వాళ్ళు. ఎదురుపడిన వాళ్ళనెవరినైనా పట్టుకుంటే ఆ సమాచారం మావోయిస్టులకు చేరుతుందనే భయం వాళ్ళలో వుంది. మా ఇంటలిజెన్స్ వనరులు, ప్రజల మద్దతు మీద ఆధారపడి ఈ ఎత్తుగడల ఎదురు దాడిని చేపట్టాం. మావోయిస్టు సానుభూతిపరులని తెలిసిన ప్రతి వాళ్ళ మీద గ్రేహౌండ్స్, ఎ.పి.ఎస్.ఐ.బి. ఇతర పోలీసు బలగాలు హత్యలు, ఆత్యాచారాలు, ఇంకా చెప్పలేని దుర్మార్గాలకు పాల్పడ్డారు. వీళ్ళ దుర్మార్గాలపై కసి, ద్వేషంతో రగిలిపోతున్న మా వీరోచిత పి.ఎల్.జి.ఎ. యోధులు నిర్ణయాత్మక పాత్ర పోషించారు. గ్రేహౌండ్స్ బ్యాచ్ మోటర్ బోటులో తిరిగి వెళ్తున్నారని సమాచారం తెలియగానే, వాళ్ళకు జీవితంలో మరచిపోలేని గుణపాఠం చెప్పాలనుకున్నాం. ప్రజల నుంచి అందిన సమాచారం మేరకు పకడ్బందీ పథకంతో మా పి.ఎల్.జి.ఎ. సాహస యోధులు చాలా తెలివిగా జరిపిన దాడి ఇది. ఎ.పి. ప్రభుత్వం రాష్ట్రాన్ని మావోయిస్టు రహిత రాష్ట్రంగా చేశామంటున్నది. ఇక్కడ నేను ఒక్కటి అడగదలుచుకున్నదేమంటే అదే నిజమైతే ప్రభుత్వం గ్రేహౌండ్స్, ఎస్.ఐ.బి. ఇతర పోలీసు బలగాల సంఖ్య పెంచటం ఎందుకు? ఎ.పి.లో మావోయిస్టులకు గట్టి సామాజిక పునాది వుందనేది వై.ఎస్.రెడ్డి, జానారెడ్డిల ముఠాకు బాగా తెలుసు. చర్చల సమయంలో సభలకు లక్షలాది మంది ప్రజలు కదలటం, మావోయిస్టులకు అపారమైన ప్రజా మద్దతు వుండటం వాళ్ళు చూశారు. ఈ మద్దతు, ఈ సానుభూతి అంతా కొంతమంది మావోయిస్టుల్ని చంపగానే, విప్లవకారుల మీద నిషేధం విధించగానే అదృశ్యమై పోయిందని వాళ్ళు నిజంగా ఆలోచించగలరా? వీళ్ళకు తెలును అందులో వసలేదని, అది కేవలం జనాన్ని మభ్యపెట్టడానికేనని. వాళ్ళు నిరంతరం భయం, అభద్రత మధ్య బ్రతుకుతున్నారు. మావోయిస్టుల భయం వాళ్ళ కలల్ని పీడ కలలు చేసింది. ఇది అతిశయోక్తి కాదు. ఒక్కొక్క వి.ఐ.పికి ఎంతెంత సెక్యూరిటీ వుంటున్నదో మీరే చూడండి.

ప్రశ్న: బలిమెలలో రాకెట్ లాంచెర్లు ఉపయోగించారా? గ్రేహౌండ్స్ ఇంత ఘోరంగా నష్టపోవడానికి అదే కారణమా?

భాస్కర్: లేదు. లాంచిమీద దాడికి మేము రైఫిళ్ళు, ఎల్.ఎం.జిలే ఉపయోగించాం. టెర్రయిన్ మాకు అనుకూలమైనది, శత్రువు మా మీద కాల్పులు చేసే స్థితిలో లేడని మాకు తెలుసు. అందువల్ల పరిస్థితిని ఉపయోగించుకుని సాధ్యమైనంత ఎక్కువమంది గ్రేహౌండ్స్‌ను నిర్మూలించడానికి ప్రయత్నించాము. ఈదుకుంటూ ఒడ్డుకు పోవడానికి ప్రయత్నించిన కొంతమంది గ్రేహౌండ్స్‌ను కాల్చి చంపాము. కొంతమంది వేరు వేరు పక్కలకు ఈదుకుంటూ వెళ్ళి తప్పించుకోగలిగారు.

ప్రశ్న: సజీవంగా ఎవర్నైనా పట్టుకోవడానికి ప్రయత్నించారా?

భాస్కర్: ఆ సమయంలో సజీవంగా పట్టుకోవటం అంత ఉపయోగమనిపించలేదు. దానికి ప్లాన్ కూడా చేయలేదు. దాడి లక్ష్యమంతా శత్రువును నిర్మూలించడమే.

ప్రశ్న: మళ్ళీ త్వరలో ఇలాంటి పెద్ద దాడులు చేస్తారా?

భాస్కర్: ఎందుకు చేయం? అవకాశం దొరికితే ప్రజల మద్దతుతో, ప్రజలతో కలిసి ఇంకా పెద్ద దాడులు కూడా చేస్తాం. యుద్ధంలో రెండు వైపులా ప్రత్యర్థిని నిర్మూలించటానికి ప్రయత్నం చేస్తారు. విప్లవ యుద్ధంలో అభివృద్ధి నిరోధక పాలకవర్గాల, వాళ్ళ కిరాయి సైనిక బలగాలకు మావోయిస్టుల నాయకత్వంలోని విశాల పీడిత ప్రజానీకానికి మధ్య యుద్ధం జరుగుతున్నది. అందువల్ల శత్రువు విప్లవకారులనే కాక, వారికి మద్దతునిచ్చే ప్రజలపై కూడా దాడి చేస్తాడు. ఇది ప్రజలను మరింతగా విప్లవంలోకి తీసుకొచ్చి శత్రు బలగాలపై పెద్ద పెద్ద దాడులు చేసేందుకు గొప్ప అవకాశాల్ని కల్పిస్తున్నది. మేము ప్రజలను యుద్ధంలో ఎంతగా భాగస్వాములను చేస్తే, అంతగా ఎదురుదాడి చేయగలుగుతాం.

ప్రశ్న: మేము చూసిన గ్రామాల్లో ఎక్కడ కూడా గ్రేహౌండ్స్ పట్ల సానుభూతి మాటలు విన్పించలేదు. పైగా 38మంది గ్రేహౌండ్స్‌ను నిర్మూలించినందుకు ప్రజల్లో చాలా సంతోషం కన్పిస్తుంది. అదీగాక, మావోయిస్టుల దాడి గురించి ఏ పార్టీగాని, ఏ సంస్థగాని ఖండించలేదు. ఎ.పి గ్రేహౌండ్స్ మీద ఇంత ద్వేషం ఎందుకు?

భాస్కర్: గత రెండు దశబ్దాలుగా విప్లవకారుల మీద, ప్రజల మీద ఘోరమైన దురాగతాలకు పాల్పడిన ఈ గ్రేహౌండ్స్ మీద ఇంత ద్వేషం వుండటంలో ఆశ్చర్యం లేదు. వీళ్ళు చేసిన నేరాలు ఇప్పుడు చెప్పలేనన్ని వున్నాయి. ఈ తిరుగుబాటు అణచివేత కమాండో బలగాలను ఏర్పాటు చేసినప్పటి నుండి విప్లవోద్యమాన్ని అణచివేసే ఏకైక లక్ష్యంతో ప్రజల్ని భయభ్రాంతుల్ని చేయటం ప్రారంభించి చెప్పలేని విధంగా దుర్మార్గాలకు పాల్పడ్డాయి. చట్టాలన్నింటిని తుంగలో తొక్కి రాష్ట్ర వ్యాప్తంగా, ముఖ్యంగా వుత్తర తెలంగాణలో వేలాది విప్లవకారుల్ని, ప్రజల్ని, ప్రజాస్వామిక వాదులను అరెస్టులు చేసి, చిత్రహింసలు పెట్టి, హత్యలు చేశారు. కామ్రేడ్స్ ఐలయ్య, రాజమల్లు లాంటి కొందర్ని మాయం చేశారు. వాకపల్లిలో 11 మంది ఆదివాసీ మహిళలపై అత్యాచారం, వీళ్ళు మహిళలపై జరిపిన అత్యాచారాలకు సాక్ష్యం. ఇష్టమొచ్చినట్లు లూటీ చేశారు, చంపారు, తగులబెట్టారు.

గ్రేహౌండ్స్ రాజ్య బీభత్సానికి ప్రతీక. వాళ్ళు ప్రభుత్వం తయారు చేసిన కిరాయి ఉగ్రవాదులు. ఉన్నతస్థాయి రాజకీయ నాయకుల, మంత్రుల అండదండలతో ఎవరికి సమాధానం చెప్పనవసరం లేని సంఘ వ్యతిరేక శక్తిగా తయారయ్యారు. ఎన్.టి.రామారావు గాని, జనార్ధన్ రెడ్డి గాని, చంద్రబాబు నాయుడు గాని, వై.ఎస్.రెడ్డి గాని ఎవరైనాగాని వాళ్ళ అభివృద్ధి నిరోధక విప్లవ ప్రతీఘాతుక పాత్రలో తేడా లేదు. లాటిన్ అమెరికా దేశాల్లో ఫాసిస్టు సైనిక ప్రభుత్వాలు తయారు చేసిన హంతక దళాల లాంటి వాళ్ళు గ్రేహౌండ్స్. గ్రేహౌండ్స్‌లో చేరుతున్న యువకులు మానవత్వం లేని హత్యలు చేసే యంత్రాలుగా, నీచమైన వ్యక్తులుగా, చట్ట బాహ్యమైన వాళ్లుగా, తిరుగుబోతు నేరగాళ్ళుగా తయారయ్యారు. మీదు మిక్కిలి, గ్రేహౌండ్స్, ఎస్.ఐ.బి. అధికారులు విప్లవ ప్రతీఘాతుక ఉగ్రవాద చర్యలు చేపట్టడంలో అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారు. మావోయిస్టుల్ని పట్టుకొన్నప్పుడు, డంపుల్లో పార్టీ నిధులు దొరికినప్పుడు వీళ్ళకు పెద్ద మొత్తంలో రివార్డులు అందుతున్నాయి. మావోయిస్టు ఉన్నత నాయకత్వం మీద హంతక చర్యలు చేసినప్పుడు పదోన్నతులు లభిస్తాయి. అందుకే ఈ కిరాయి బలగాల మీద ప్రజలకింత ఆగ్రహం, ద్వేషం పెరిగాయి. అందుకే

---

# విజ్ఞప్తి

ప్రియమైన కామ్రేడ్స్,

'క్రాంతి'కి పంపుతున్న అమరవీరుల చరిత్రలు చాలా అసమగ్రంగా ఉంటున్నాయి. కనుక మీరు అమరవీరుల చరిత్రలు రాసేటప్పుడు కింది అంశాలు దృష్టిలో పెట్టుకోగలరు.

అమరుల సొంత పేరు, పార్టీ పేరు; వయసు; జిల్లా, గ్రామం; గ్రామ, ప్రాంత రాజకీయ నేపథ్యం; కుటుంబ ఆర్థిక, రాజకీయ, సామాజిక నేపథ్యం; చదువు, వృత్తి; పార్టీకి పరిచయమైన, రిక్రూట్ అయిన సంవత్సరం, రిక్రూట్ అయిన రంగం; ఉద్యమంలోకి రావడానికి దోహదం చేసిన నేపథ్యం; పార్టీ సభ్యత్వం పొందిన సంవత్సరం; ఏయే సంవత్సరం, ఏయే దళాల్లో, ప్రాంతంలో, బాధ్యతల్లో, స్థాయిల్లో పని చేసినది; పోరాటాలూ, ప్రతిఘటన, ఎన్‌కౌంటర్లలో నిర్వహించిన పాత్ర; రాజకీయ రంగంలో కృషి; అధ్యయనం, బోధన వంటి అంశాల్లో వున్న సామర్థ్యాలు; కళా, సాహితీ, టెక్నికల్ వంటి రంగాల్లో అభిరుచి, కృషి; వ్యక్తిగత జీవితం, స్వభావం; అమరత్వపు తేదీ, నెల, సంవత్సరం; అమరత్వపు ఘటన వివరాలు వంటి అంశాలు వచ్చే విధంగా క్లుప్తంగా రాయగలరు.

అమరుల చరిత్రతో పాటు ఫోటో (వుంటే) తప్పక జత చేయండి. ఫోటో వెనుక పేరు రాయాలి.

**గమనిక:** ఈ విజ్ఞప్తిని ఎల్లప్పుడూ మీ వద్ద భద్రపరుచుకోగలరు.

వీళ్ళు చస్తే ఎవ్వరూ కంట తడి పెట్టలేదు. ఏవో కొన్ని పార్టీలు, సంఘాలు ఆనవాయితీకి మావోయిస్టు దాడిని ఖండించాయి.

ప్రశ్న: కాని పేద దళితులు, పీడితులు గ్రేహౌండ్స్‌లో పని చేస్తున్నారు గదా?

భాస్కర్: నిజమే. దళిత, ఆదివాసీ యువకులు కూడా పనిచేస్తున్నారు. ప్రజలు క్రింది వర్గాలకు చెందిన వాళ్ళు. కాని ప్రపంచంలో ఎక్కడైనా దోపిడిదారుల సైన్యంలో ధనికులు, ఉన్నత వర్గాల వాళ్ళున్నారా? ఎక్కడైనా సమాజంలోని పేద వర్గాల వాళ్ళే అభివృద్ధి నిరోధక పాలకవర్గాల సైన్యంగా సేవ చేసేది. వాళ్ళను ప్రత్యేక బలగాల్లో చేర్చుకుని తమ వర్గాన్ని మర్చిపోయేటట్లు, దోపిడి వర్గాల ప్రయోజనాలను కాపాడే విధంగా శిక్షణనిస్తారు. అలా హత్యలు చేసే యంత్రాలుగా తయారవుతారు. సాయుధ బలగాల పాత్రను మనం వర్గ దృక్కోణం నుంచి చూసినప్పుడే వాళ్ళ వర్గ నేపథ్యం ఇక్కడ సమస్య కాదనేది మనకర్థమవుతుంది. అయితే విప్లవం ఉన్నత స్థాయికి చేరినప్పుడు గ్రేహౌండ్స్‌లోని పేద వాళ్ళ పాత్ర, వైఖరిలో మార్పు వస్తుంది. అందులో కొందరు పరివర్తన చెంది ప్రజలతో, విప్లవకారులతో ఐక్యమవుతారు. వాళ్ళుకూడా తిరుగుబాటు చేసి విప్లవంలో చేరుతారు. అందువల్ల గ్రేహౌండ్స్‌లో చేరుతున్న యువకులకు, వాళ్ళ తల్లిదండ్రులకు సామ్రాజ్యవాదుల, దళారి నిరంకుశ పెట్టుబడిదారుల సేవ చేస్తూ, ప్రజలను అణచివేయ వద్దని, ప్రజల పక్షం వహించమని మేము విజ్ఞప్తి చేస్తున్నాం. మా ప్రచారం విప్లవ ప్రతీఘాతుక సైన్యంలోని ఆలోచనా పరుల మీద తప్పక ప్రభావం చూపుతుంది.

ప్రశ్న: ప్రత్యేకించి ఉత్తర తెలంగాణ, నల్లమల ప్రాంతాల్లో ఉద్యమం వెనుకపట్టు పట్టిన తర్వాత, ఆంధ్ర ప్రదేశ్‌లో మావోయిస్టుల ఉనికిని లేకుండా చేయటం గురించి బయట చాలా ఆసక్తి చూపుతున్నారు. ఒరిస్సాలో కూడా నవీన్ పట్నాయక్ మావోయిస్టు ఉద్యమానికి చాలా గట్టి దెబ్బలు తగిలి తీవ్రంగా నష్టపోయారని మాట్లాడుతున్నాడు. అందువల్ల దేశంలో మావోయిస్టు వ్యతిరేక పోలీసు బలగాలకు నమూనాగా చూపిస్తున్న గ్రేహౌండ్స్ మీద జూన్ 29న జరిగిన దాడి పోలీసులకు పెద్ద దెబ్బ. విప్లవ

# విజ్ఞప్తి

ప్రియమైన కామ్రేడ్స్,

'క్రాంతి'కి పంపుతున్న పోరాట/ప్రతిఘటన/ఆందోళన/సభలూ-సమావేశాల నివేదికలు చాలా అసమగ్రంగా ఉంటున్నాయి. కనుక ఒక్కోసారి అవి ప్రచురణ సాధ్యం కావడం లేదు.

కనుక నివేదికలలో పోరాటం/ప్రతిఘటన/ఆందోళన/సభలూ-సమావేశాలు జరిగిన తేదీ, నెల, సంవత్సరం; జిల్లా, గ్రామాల పేర్లు; ఏ దళ ఆధ్వర్యంలో జరిగినదీ రాయాలి (దళ, ప్రాంతాల పేర్లు పొడి అక్షరాల్లో రాయవద్దు). ఈ పోరాటాల సందర్భంగా చేపట్టిన కరపత్రాలూ, పోస్టర్లూ, పత్రికా ప్రకటనలు వంటి ప్రచార రూపాలను కూడా పేర్కొనాలి. వీటిల్లో పాల్గొన్న ప్రజల సంఖ్యానూ, వారిలోనూ మహిళల సంఖ్యను ప్రత్యేకంగా పేర్కొనాలి. ప్రజల పాత్రను నిర్దిష్టంగా పేర్కొనాలి. ప్రజా వ్యతిరేకులపై భౌతిక చర్యలు తీసుకున్న నివేదికలు రాస్తున్నప్పుడు, ఆ చర్యలకంటే ముందు వారిపై చేసిన హెచ్చరికల వంటి పోరాట రూపాలను పేర్కొనాలి. వీటిలోనూ ప్రజల పాత్రను పేర్కొనాలి.

నివేదికలతో పాటు ఫోటోలు (వుంటే) తప్పక జత చేయగలరు. ఫోటో వెనుక వివరాలు రాయగలరు.

**గమనిక:** ఈ విజ్ఞప్తిని ఎల్లప్పుడూ మీ వద్ద భద్రపరుచుకోగలరు.

శ్రేయోభిలాషులకు కూడా ఆశ్చర్యం. మీ దాడి సామర్ధ్యంలో, మొత్తం పరిస్థితిలో అకస్మాత్తుగా ఇంత మార్పు ఎలా వచ్చిందో వివరిస్తారా?

భాస్కర్:- మంచిది, రాష్ట్ర పోలీసు బలగాలకు, రాజకీయనాయకులకు పెద్ద దెబ్బలేమి తగలకపోతే ఉద్యమాన్ని లేకుండా చేయాలనే ఆసక్తి చూపించటం సహజమే.మావోయిస్టులు ఇలాంటి బలమైన దెబ్బతీయకపోవటం వల్ల పాలకులు మావోయిస్టుల్ని ఖతం చేశామని గొప్పలు చెప్పుకుంటుంటే, మీడియా ఇలాంటి కథలు ప్రచారం చేస్తున్నది. ఎప్పుడైతే పెద్ద దెబ్బ పడిందో అప్పుడు వీళ్ళే పూర్తి భిన్నంగా మాట్లాడుతున్నారు. ఇక మీడియా మావోయిస్టు ఉద్యమం చాలా అభివృద్ధి చెందిందని ,దేశభద్రతకు తీవ్రమైన ముప్పు పొంచి వుందని మాట్లాడుతుంది. మేము ఆవిధంగా ఒకటి,రెండు చర్యలతో అంచనాకు రావటం కాకుండా వివిధ అంశాల్ని పరిగణనలోకి తీసుకుని మరింత బ్యాలెన్స్‌గా ఆలోచిస్తాము.

ప్రశ్న:- అంటే ఎలా?

భాస్కర్:- విప్లవ కారులకు జరిగిన నష్టమెంత, ప్రజల చైతన్యం, సంసిద్ధత, విప్లవకారుల ప్రజాపునాది ఎంత, ప్రజలు యుద్ధంలో పాల్గొనటం, శతృదాడిని తట్టకుని విప్లవకారులు నిలబడగల శక్తి ఎంత, మొదట స్వీయాత్మక శక్తుల్ని కాపాడుకుని ఆతర్వాత పథకం ప్రకారం చిన్న, పెద్ద ఎదురు దాడులు చేపట్టం లాంటివి. వై.యస్ రెడ్డి ప్రభుత్వం 2004 చివరినాటికి చర్చలకు ఎగనామం పెట్టి, క్రూరమైన హత్యలు, ఫాసిస్టు అణచివేత క్యాంపెయిన్ మొదలు పెట్టిన తర్వాత ఎ.పి లో మేము బాగా నష్టపోయాం. అక్కడితో పోల్చుకుంటే ఎ.ఒ.బి.లో నష్టాలు తక్కువేగానీ, గ్రేహౌండ్స్, ఇతర పోలీస్ బలగాల నిరంతర సైనిక దాడితో మా కార్యక్రమాలకు తీవ్రంగా పరిమితులు ఏర్పడ్డాయి.

ఏమైనప్పటికీ, మేమొక సార్వజనీన సత్యాన్ని గుర్తించాం. విప్లవ యుద్ధంలో వున్న వాళ్ళు ప్రారంభదశలో శతృ ఎత్తుగడల గురించి అర్థం కాకపోయినప్పటికీ,తర్వాత ఒపిగ్గా అర్థం చేసుకోవాలి. శతృవు దూకుడుగా దాడి చేసున్నప్పుడు ఆగి, శతృ కదలికలను, ఎత్తుగడలను శ్రద్ధగా అధ్యయనం చేయాలి. శతృ బలహీతల్ని మరింత ఖచ్చితంగా పసిగట్టాలి. ఆ విధంగా శతృవు విషయంలో తొందర పడకుండా బలమైన దెబ్బ తీయాలి. విప్లవకారుల మీద శత్రువు ఒక కొత్త దాడి మొదలు పెట్టినప్పుడు, విస్తృతమైన సన్నాహాలు, అమలు చేసే పద్ధతులు మార్చుకోవటం వల్ల పైచేయిగా వుంటాయి. కాని అది తాత్కాలికం. విప్లవకారులు వాటిని కూలంకుషంగా అధ్యయనం చేసి, త్వరలోనే ఆ ఎత్తుగడల్ని, పథకాలను, పద్ధతులను తిప్పికొడతారు. చైతన్యవంతమైన అధ్యయనం ద్వారా అననుకూల పరిస్థితిని అనుకూలంగా మార్చుకుని, బలగాలను కాపాడుకుని, సరైన ప్రతిఎత్తుగడలతో శతృ ఎత్తుగడలను ఓడిస్తారు.

వాస్తవానికి ఇది విప్లవ యద్ధాల్లోనే కాక, జాతివిముక్తి యుద్ధాల్లో కూడా జరుగుతున్నదే. ఉదాహరణకు ఇరాక్ ఆఫ్ఘనిస్తాన్‌లలో పోరాట కారుల, ప్రజల స్థైర్యాన్ని దెబ్బతీయడానికి పెద్ద ఎత్తున బలగాల్ని దింపి, మారణాయుధాలతో సాయుధం చేసి,సాముహిక హత్యాకాండలు, బాంబులు గుమ్మరించటం, మహిళలపై సామూహిక అత్యాచారాలకు పాల్పడటం, అత్యవసర సరుకుల సరఫరాను దెబ్బతీయటం మొదలైన చర్యలకు పాల్పడ్డాడు. మీదుమిక్కిలి, జాతి విముక్తి పోరాటకారులకు వ్యతిరేకంగా అబద్ధాలు, పుకార్లు వ్యాపింపచేసి, నీచమైన మానసిక యుద్ధాన్ని అడ్డు అదుపు లేకుండా సాగించాడు. కాని ఇన్ని సంవత్సరాలు అటువంటి క్రూరమైన దాడి జరిపిన తర్వాత ఇప్పుడు దాని ఫలితమేమిటనేది అందరికి కనిపిస్తూనే వుంది.

ప్రారంభంలో ప్రజల బలగాలు పెద్ద మొత్తంలోనే వున్నాయి. తర్వాత విడిపోయి, అసంఘటితమై, సరఫరాలు దెబ్బతిని బలం తగ్గింది. కాని కొంతకాలం శత్రువును, వాడి పద్ధతులను, పనిచేసే విధానాన్ని అధ్యయనం చేసి, పునఃసంఘటితమై, శత్రు దాడిని తిప్పికొట్టే నూతన ఎత్తుగడలను రూపొందించుకొని, ప్రపంచ పోలీసును దిమ్మతిరిగే దెబ్బలు తీస్తున్నారు. బలహీనంగా వున్న పోరాటకారుల గ్రూపు మరొకసారి ఆఫ్ఘనిస్తాన్, ఇరాక్‌లలో విస్తృత ప్రాంతం మీద అదుపు సాధించారు.

ప్రారంభంలో శత్రువు పొందే విజయాలు అతి ప్రచారాన్ని సృష్టిస్తాయి. కానీ విప్లవకారులు, జాతివిముక్తి పోరాటకారులు న్యాయమైన యుద్ధం చేస్తున్నందువల్ల అంతిమంగా గెలుస్తారు.

ఆంధ్రప్రదేశ్‌లో మేము తీవ్రమైన నష్టాలు పొందినది వాస్తవం. కానీ, మేము తప్పుల నుండి గుణపాఠం తీసుకుని, యుద్ధ క్రమంలో బలగాల సమతుల్యతలో ఖచ్చితంగా మార్పు తీసుకొస్తామని విశ్వసిస్తున్నాం.

ఒడిస్సాలో ఎ.పి. లాంటి వెనుకపట్టుకు (ఓటమికి) గురికాలేదు. ప్రజల్లో పునాదుల నుండి పని చేయటం వల్ల మా సంఖ్య పెరుగుతున్నది. తీవ్రమైన నష్టమని పట్నాయక్ దేని గురించి అన్నాడో నాకు తెలియదు. అతడి ప్రకటలన్నీ సుదీర్ఘ కాలంగా మా చేతుల్లో తీవ్రంగా దెబ్బలు తింటున్న బలగాలను కదిలించటానికి (మోటివేట్ చేయడానికి) వాటి నైతిక స్థైర్యాన్ని పెంచే కసరత్తుకు సంబంధించినవై వుంటాయి. వాస్తవానికి, ఇటీవల కాలంలో ఒడిస్సాలో దాదాపుగా మేము చేసిన ఎదురు దాడులన్నీ

పూర్తిగా విజయవంతమయ్యాయి. కోరాపుట్, ఆర్.ఉదయగిరి, నయాగఢ్ మల్టిపుల్ రెయిడ్‌లు ఒడిస్సాలో శత్రువు బలహీనపడి, మాది పైచేయి అయిన దానికి మంచి ఉదాహరణలు. మొదట్లో ఒరిస్సా పోలీసులను మేము టార్గెట్ చేయాలనుకోలేదు. కానీ అభివృద్ధి నిరోధక పాలకులు ఒడిస్సాలో న్యాయమైన పోరాటాలను, కార్యకలాపాలను అణచివేసి, విప్లవకారులను అణచివేయడానికి ప్రత్యేక బలగాలను ఏర్పాటుచేసి, పెద్దయెత్తున సి.ఆర్.పి.ఎఫ్. బలగాలను దింపటం ప్రారంభించిన తర్వాత, ఒడిస్సా పోలీసు బలగాలను కూడా టార్గెట్ చేయాలని నిర్ణయించుకున్నాయి. నవీన్ పట్నాయక్ ఆర్భాటాన్ని ఎన్నికల్లో డిపాజిట్లు కూడా దక్కవని తెలిసినప్పుడు గెలవటానికి రాజకీయ నాయకులు చేసే ఆర్భాటంగా చూడాలి.

ప్రశ్న: శత్రు నిరంతర కూంబింగ్‌ల మధ్య, మీ సమాచార వనరులు తక్కువగా వుండి కూడా గ్రేహౌండ్స్ గురించిన ఖచ్చితమైన సమాచారం ఎలా పొందగలిగారు?

భాస్కర్: శత్రువు క్రూరమైన దాడి ప్రారంభించినప్పుడు ప్రారంభంలో మేము కష్టాలెదుర్కొన్నాం. ప్రారంభంలో ప్రతి శత్రు దాడిలో ప్రజలు భయోత్పాతానికి గురై, మా వనరులు బాగా క్షీణించిపోయాయి. కానీ ప్రజల్ని సంఘటితం చేయడమే మా ముఖ్యమైన పని కాబట్టి ప్రజల్ని తాత్కాలిక స్తబ్దత నుంచి బయటపడేసి, యుద్ధంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా పాల్గొనేటట్లు చేశాం. మా ప్రజా పునాది పెరిగేకొద్దీ, సమాచార వనరులు కూడా పెరిగి, ప్రజల నుంచి నిరంతర ప్రాతిపదికన సమాచారం అందుకున్నాం. ప్రజలు మాకు కళ్లూ, చెవులు.

ఈ రోజున శత్రువుకు అనుమానం రాకుండా ప్రజలు శత్రువు ప్రతికదలికను గమనిస్తున్నారు. శత్రు బలగాల కదలికల గురించి సమాచారం అందించగల విస్తృతమైన ప్రజల నెట్‌వర్క్ మాకుంది. అందువల్ల శత్రువు ప్రజలకు అర్థంకాకుండ రాత్రిళ్ల సంచరిస్తున్నాడు. గ్రామాల్లో మా మిలీషియా సభ్యులు చురుగ్గా వున్నప్పుడు శత్రువు ఉపయోగించడానికి అవకాశమున్న దారులన్నింటి మీద నిఘా వేసే పద్ధతులు కనిపెడతారు. అప్పుడది శత్రువుకు చాలా కష్టమవుతుంది. ఏమాత్రం అనుమానం వచ్చినా ప్రాణాలు పోతాయి. ఇప్పుడు తీవ్రమైన నిర్బంధంలో వున్నప్పటికి, ప్రజల మీద ఆధారపడి శత్రు కదలికల గురించి సమాచారం సేకరిస్తున్నాం.

ప్రశ్న: కాని వై.ఎస్.ఆర్. గాని, నవీన్ పట్నాయక్ గాని, రమణ్‌సింగ్‌గాని, శివరాజ్‌పాటిల్, చిదంబరంగాని, ఇక పోలీసు ఉన్నతాధికారుల సంగతి చెప్పనవసరం లేదు. వీళ్లందరూ మావోయిస్టులకు ప్రజల మద్దతులేదని, భయపెట్టి, బలవంతపు వసూళ్లు చేయడమే వాళ్ల పనని మాట్లాడుతున్నారుగదా! దీని గురించి ఏమంటారు?

భాస్కర్: ఈ దోపిడీ దొంగలు నిరంతరం ఇటువంటి అపవాదులు వేయటం గురించి చెప్పనవసరం లేదు. వాళ్ల ప్రచారం చేసేదంతా అబద్ధమనీ, మావోయిస్టులకు విస్తృత ప్రజా పునాది వుందనీ వాళ్లకు తెలుసు. ఇటువంటి ప్రయత్నాలన్నింటి ద్వారా వాళ్లు సాధించింది శూన్యం. వీళ్లల్లో కొంతమంది సంస్కరణలు అమలుచేసి, ప్రజల్ని మావోయిస్టులకు దూరం చేయడానికి కేంద్రం నుంచి నిధులు డిమాండ్ చేయడానికి ఇటువంటి ప్రచారానికి తలపడుతున్నారు. మావోయిస్టులకు ప్రజల మద్దతు వుందనే వాస్తవాన్ని ఒప్పుకొనని వాళ్లు, క్రూరమైన అణచివేతతోపాటు కొన్ని సంస్కరణలు కావాలని మాట్లాడతారు. శత్రువు తీసుకొస్తున్న ఈ పోలీసు, పారామిలటరీ, ప్రత్యేక బలగాలకు ఎలాంటి ప్రజల మద్దతు లేదనేదే వాస్తవం. వాళ్లను ప్రజలు శత్రువులుగా చూస్తున్నదే ఎక్కువ. అందువల్ల పోలీసులు, కేంద్ర బలగాలు నిరంతరం భయంతో ఒంటరి బతుకు బతుకుతున్నారు. దోపిడి, పీడనలతో తప్ప ఈ కిరాయి బలగాలకు ప్రజలతో సంబంధమేముంది? ప్రజలకు సేవ చేయటంలో వాళ్లకు శ్రద్ధ వుందా? మావోయిస్టుల్ని, మావోయిస్టులకు మద్దతిచ్చే వాళ్లందర్ని అణచడానికి వాళ్లని గ్రామాలకు పంపిస్తున్నారు. అందుకే వాళ్లు మావోయిస్టులు ప్రజల్లో కలిసిపోయి వున్నారనే అనుమానంతో ప్రతివాళ్లని అనుమానంగా చూడటంలో ఆశ్చర్యంలేదు. ఆవిధంగా వాళ్లు ప్రజలకు దూరమయ్యారు. గ్రామాల్లో 90 శాతం ప్రజలు విప్లవంపట్ల సానుభూతితో వుంటే, కేవలం వారి అవసరాలకు మేము ప్రజలమీద ఆధారపడ్డాం. వాళ్లకు ఏమీలేకపోయినా ప్రజలు మాకెంతో ప్రేమతో అన్నం పెడతారు. మేము ఎప్పుడూ వాళ్లతోనే వుండాలని కోరుకుంటారు. ప్రజాసైన్యం లేకుండా ప్రజలకు వుండేదేమీ లేదని, భూస్వాములు, ధనికులు, పెద్ద పెద్ద కాంట్రాక్టర్లు, అటవీ, ప్రభుత్వాధికారులు మళ్లీ వచ్చి, మునుపటిలా తమను దోచుకుంటారని వాళ్లకు తెలుసు. పాలకులు మాట్లాడేదాని వెనకున్న అసలు వాస్తవం ఇది.

★

**"నిన్ను నీవు తెలుసుకో, శత్రువును గురించి తెలుసుకో అప్పుడు వంద యుద్ధాలైనా సునాయాసంగా గెలవగలవు"**

– సున్‌జూ

# కోందమాల్ ఘర్షణల నాయకుడు లక్ష్మణానంద సరస్వతిని ఖతం చేసి హిందూ మత ఛాందస దురహంకార దాడులకు ప్రతిఘటన ఉంటుందని చెప్పింది

2008, ఆగస్టు 23న లక్ష్మణానందను ఖతం చేయడంతో 24 నుండి ఒరిస్సా రాష్ట్రంలోని కోందమాల్ జిల్లాలో మరల మరోసారి హింసాగ్ని రగిలింది. విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్ లాంటి సంఘ్ పరివార్ శక్తులు దాడి చేసి క్రిష్టియన్ మైనారిటీలకు చెందిన దళితులను, ఆదివాసులను హత్య చేశారు. వందలాది మందిని గాయపరిచారు. వేలాదిగా దుకాణాలు, ఇళ్లు, చర్చ్‌లు, కాన్వెంట్‌లు, వాహనాలను కసితో ధ్వంసం చేసారు. తగులబెట్టారు. శిలువలను పడగొట్టి 'ఓం' జెండాలను ఎగురవేసారు. మహిళలపై అత్యాచారాలు సాధారణమయ్యాయి. ప్రధాన రహదారి మీదనే ఉన్న ఒక క్రిష్టియన్ మిషనరీలో పని చేస్తున్న ఒక నన్ (క్రైస్తవ సన్యాసిని)పై జరిగిన అత్యాచారం ప్రపంచ వార్త అయింది. రోమ్‌లో పోప్‌తో సహా అనేక మంది విదేశీ పాలకులు, మిషనరీలు, మేధావులు, ప్రజాస్వామికవాదులు, భారత పాలకవర్గాల చేతగానితనాన్ని ఖండించారు. సెప్టెంబర్ 30న మన్మోహన్‌సింగ్ పారిస్ వెళితే అక్కడ ఇండో యూరోపియన్ సదస్సులో సామ్రాజ్యవాద దేశాల నేతలు, క్రిష్టియన్ ప్రభువులు నిలేశారు. ఆయన వెంటనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించాడు. శివరాజ్‌పాటిల్ హుటా హుటిన కోందమాల్ దర్శించి నవీన్ పట్నాయక్ మీద చిరుబుర్రులాడాడు. కొన్ని రోజులు పత్రికలకు తాజా వార్తలయ్యారు తప్ప చేసింది శూన్యం. గతంలో నవీన్‌కు కితాబులిచ్చిన సి.పి.ఎం. ఏచూరి ఈసారి మాట్లాడలేకపోయాడు. వామపక్షాలు సి.బి.ఐ. విచారణ అడిగాయి.

ఒరిస్సా హైకోర్టులో, శాసనసభలో తీవ్రమైన విషయంగా చర్చించారు. ఒరిస్సాలోని దళితుల, ఆదివాసీల పరిస్థితులు, క్రైస్తవ మైనారిటీలపై దాడుల విషయం విస్తృతంగా చర్చనీయాంశమైంది. ఆ దాడుల పరంపర ఇప్పటికి ఇంకా కొనసాగుతూనే వుంది. భారతదేశంలో మత స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం ఎంత బూటకమో నగ్నంగా తెలిసిపోతుంది. ఇది కోందమాల్‌లోనే కాదు బాబ్రీ మసీద్, సిక్కుల ఊచకోత, గుజరాత్ మారణహోమం, కర్నాటక, ఢిల్లీ, ఆదిలాబాద్‌లలోనే కాదు, కోందామాల్ జిల్లాలోని బాలిగూడ, ధరింగబాడి, రైకియా, జి.ఉదయగిరి బ్లాకుల్లో చూసినా కోరాపుట్ జిల్లా వరకూ ప్రయాణించి జరుగుతున్న మారణహోమం చూసినా మనకు ఇదే స్పష్టమవుతుంది.

కాశ్మీర్‌ను తలపిస్తూ కేంద్ర పారా మిలిటరీ బలగాలు 53 కంపెనీలు ఒకే చిన్న ప్రాంతంలో వున్నాయి. ఒరిస్సా డిసాస్టర్ రాపిడ్ ఆక్షన్ ఫోర్స్(ఒ.డి.ఆర్.ఎ.ఎఫ్)తో సహా అన్ని రకాల బలగాలు కేంద్రీకరించాయి. 144 సెక్షన్ విధించారు. లాఠీ ఛార్జీ చేసారు. కర్ఫ్యూను నెలల తరబడి పొడిగించారు. మంత్రులు, ప్రతిపక్ష నాయకులు పర్యటించారు. వందల శాంతి కమిటీలు పెట్టారు. ప్రతిపక్ష నాయకులు మంత్రుల రాజీనామాలు కోరారు. అసెంబ్లీ రద్దును, రాష్ట్రపతి పాలనను డిమాండ్ చేశారు. మోడీతో పోల్చినందుకు నవీన్ చిన్నబుచ్చుకున్నాడు. 'హింస ఆమోదయోగ్యం' కాదని అద్వానీ జోక్ పేల్చాడు. పైగా విభేదాలుంటే చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని నక్క వినయాలు పోయాడు. ఇదంతా ఒరిస్సాతో పాటు మరో 6 రాష్ట్రాలతో తమ సంఘ్ పరివార్ పరివారం మత ఘర్షణలు చేస్తున్న సందర్భంగా ఆయన నోట రావడంతో పత్రికలు మరింతగా విస్తుపోయాయి. మొదటి 50 రోజుల లెక్కల్ని పత్రికలు మదింపు చేస్తే 300 గ్రామాలు, 4,400 ఇండ్లు ధ్వంసం అయ్యాయి. 59 మంది హత్యకు గురైతే 18 వేల మంది గాయపడ్డారు. 50 వేల మంది నిరాశ్రయులయ్యారు. ఇదంతా ఒక్క కోందమాల్ జిల్లాలోనే.

ఒక హత్య కేసులో నిందితుడైన లక్ష్మణానంద సరస్వతి ఉత్తర దేశానికి పారిపోయి హరిద్వార్‌లో సాధువుగా అవతారమెత్తి విశ్వహిందూ పరిషత్ జెండాతో తిరిగి 1969లో కోందమాల్ ప్రాంతానికి చేరాడు. వనవాసి కళ్యాణాశ్రమాలు నిర్వహిస్తూ ఆదివాసులను బలవంతంగా హిందూ మతంలోకి చేరుస్తున్నాడు. భూములు ఆక్రమిస్తూ, హత్యలు చేస్తూ హిందూ మతాధిపత్య

**పత్రికపై మీ విమర్శలూ, అభిప్రాయాలూ, సలహాలూ, సూచనలను ఎప్పటికప్పుడు తెలియజేయండి. అది పత్రిక అభివృద్ధికి దోహదపడుతుందని గుర్తించండి!**

రాజ్యాన్ని ఏలుతూ ఆదివాసుల, దళితుల ధన, మాన, ప్రాణాలు హరించివేస్తున్నాడు. 2007, డిసెంబర్ 24, 25 తేదీలలో క్రిస్టియన్ వేడుకలు జరగకుండా నిరోధించేందుకు బంద్‌కు పిలుపునిచ్చి ఘర్షణలు రెచ్చగొట్టాడు. ఆనాటి భీతావాహ పరిస్థితి అందరికీ తెలిసిందే. హత్యలు, గృహ దహనాలు, కోందమాల్ జిల్లాకే పరిమితం కాకుండా చుట్టుపక్కల అనేక జిల్లాలకు విస్తరించాయి. అప్పుడు కూడా ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం 'హిందూ ధర్మ రక్షణ'కే కట్టుబడి మైనారిటీలను అడవులపాలు చేశాయి. అదొక చీకటి అధ్యాయం.

కోందమాల్‌లో పానా దళితులు కుయి భాష మాట్లాడుతారు. షెడ్యూల్ తెగ గుర్తింపు కోరుతున్నారు. మతాంతరీకరణ పొంది క్రిస్టియనులైన వీరు ఎస్.సి. హక్కు కోల్పోతామనే భయంతో ఎస్.టి. గుర్తింపు కోరుతున్నారు. ఇది స్థానిక ఆదివాసులతో కొత్తగా వచ్చిన ఘర్షణ మాత్రమే. ఇటీవల ప్రభుత్వం ఎస్.టి. నియోజవర్గాన్ని ఎస్.సి. నియోజకవర్గంగా మార్చింది. ఈ పరిణామం కుల, మత విద్వేషాలు రెచ్చగొట్టడానికి లక్ష్మణానంద సరస్వతికి బాగా అనుకూలించింది.

2008, ఆగస్టు 23న సంఘటన జరిగితే ఆగస్టు 24న లక్ష్మణానంద సరస్వతి మృతదేహాన్ని జాలీస్‌పేట నుండి చౌకాపడ వరకు ఊరేగింపుగా తీసుకువెళ్లారు. దారిపొడవున క్రైస్తవులపై దాడులు, విధ్వంసం సృష్టించారు. ఆగస్టు 25న రాష్ట్ర బంద్ సందర్భంగా చేసిన విధ్వంస దాడులు రాష్ట్ర వ్యాపితంగా అనేకం వున్నాయి. అదే రోజు జరిగిన అంత్యక్రియల సందర్భంగా వి.హెచ్.పి. నాయకుడు ప్రవీణ్ తొగాడియా కార్యకర్తలను హింసకు ప్రేరేపించేలా ప్రసంగం చేశాడు. దానితో కత్తులు, తుపాకులు, పెట్రోల్ పైశాచిక ప్రవృత్తి గల వారి చేతిలో స్వైర విహారం చేశాయి. ప్రభుత్వం కర్ఫ్యూ విధించి వీరి చర్యలకు రక్షణ కల్పిస్తూ, ఆదివాసుల్ని, దళితుల్ని సంఘటితం కాకుండా నిరోధించింది. ఇది బి.జె.పి.కి నవీన్ చేసిన పరస్పర సహకారం. బి.జె.పి. అధికారంలో వున్నచోట, సంకీర్ణంలో వున్న చోట సంఘ్ పరివార్ శక్తులు మైనారిటీలపై చేస్తున్న దాడులు మతపరమైనవి మాత్రమేకాదు రాజకీయ హత్యలు. ఇవి ప్రజాస్వామ్యం పేరుతో చేస్తున్న దాడులు. ఇవి సామ్రాజ్యవాదంతో, కార్పోరేట్ శక్తులతో మిలాఖతై రాజ్యం అండదండలతో విప్లవోద్యమంవైపు పీడిత వర్గాలను రాకుండా చేస్తున్న హిందూ ఫాసిస్టు దాడులు.

లక్ష్మణానందను ఎందుకు ఖతం చేయాల్సి వచ్చింది అని మావోయిస్టు పార్టీ మూడుసార్లు వివరంగా పత్రికలకు ప్రకటనలు విడుదల చేసింది. కానీ మొదటి నుండీ బి.జె.పి.తో కలిసి ఏర్పడిన నవీన్ పట్నాయక్ సంకీర్ణ ప్రభుత్వం హిందూ మతోన్మాద అనుకూల వైఖరితోనే విశ్వహిందూ పరిషత్, భజరంగదళ్‌ల మాటనే వల్లిస్తోంది. మొదట క్రిస్టియన్లే చేసారని, తర్వాత మావోయిస్టుల చేత చేయించారని అబద్ధపు ప్రచారం చేస్తూ హిందూ మతోన్మాదాన్ని రెచ్చగొట్టి కోందమాల్‌ను అగ్ని గుండంగా మార్చి వేశారు.

కోందమాల్ జిల్లా ఒకప్పటి ఫుల్బణి జిల్లానే. పూలు, పచ్చని చెట్లతో ఆదివాసీ కుయి సమాజానికి ఉన్న అనుబంధాన్ని చెబుతూనే ఆ పేర్లు స్థిరపడ్డాయి. అక్కడ ఒక లక్ష కోట్ల రూపాయల విలువైన టేకు కర్ర వుంది. రాష్ట్రంలో 50 శాతం అల్లం, చింతపండు ఈ జిల్లా నుండే వస్తుంది. అక్కడ ఆదివాసులు అధికం. తర్వాత దళితులున్నారు. కోస్తా వ్యాపారులు, జిల్లాలోని అగ్రవర్ణాల వారే ఆర్.ఎస్.ఎస్., వి.హెచ్.పి., భజరంగ్‌దళ్ కార్యకర్తలు. గోవధ నిషేధ వుద్యమం, మత మార్పిడి పేరుతో పానా దళితుల పైన, క్రిస్టియన్లు, ముస్లింలపై ముఖ్యంగా బడుగు జీవులైన దళితులపై స్వారీ చేస్తున్నారు. గుజరాత్, ఒరిస్సా, కర్నాటక, ఆదిలాబాద్ అన్నిచోట్ల ఇదే జరిగింది. ఛత్తీస్‌గఢ్‌లో బి.జె.పి. ప్రభుత్వం, కాంగ్రెస్ మహేంద్రకర్మ పరివారం, గూండాలు, కేంద్ర, రాష్ట్ర పోలీసు బలగాలు కలిసి సల్వాజుడుం పేరుతో ఆదివాసులపై యుద్ధమే ఎక్కుపెట్టారు. యావత్ ప్రపంచం ముఖ్యంగా మేధావులు, కోర్టులు, ప్రజాస్వామిక సంస్థలు ఈ దమననీతిని ఖండిస్తున్నా హిందూమత రాజ్యం, సంఘ్ పరివార్ శక్తులు లక్ష్యపెట్టడం లేదు. హిందుత్వ ప్రయోగశాలగా ఒరిస్సాను కూడా కొనసాగించాలని కలలు కంటున్నారు.

ఈ హత్యాకాండ, అత్యాచారాల సందర్భంగానే సంఘ్ పరివార్‌ను ముఖ్యంగా భజరంగ్‌దళ్, వి.హెచ్.పి.లను నిషేధించాలనే డిమాండ్ ముందుకొచ్చింది. ముస్లిం సంస్థలైన ఎస్.ఐ.ఎం. లాంటి సంస్థలను నిషేధించిన ప్రభుత్వం వీటి విషయంలో పూర్తి అనుకూలతనే ప్రదర్శిస్తున్నది. ఇంకా చిత్రంగా నవీన్ పట్నాయక్ కోందమాల్ ఘర్షణలను మత ఘర్షణలుకాదు పొమ్మంటున్నాడు. ఇదే ఒరిస్సాలో 1999 జనవరిలో గ్రాహం స్టెయిన్స్‌ను, అతని ఇద్దరి కొడుకుల్ని కారులో సజీవ దహనం చేసిన ఘటన ఇంకా ప్రజల మనస్సులను వీడిపోలేదు. పాలకులు అప్పుడూ ఇలాగే మాట్లాడారు.

విశ్వహిందూ పరిషత్ నేత స్వామి లక్ష్మణానంద సరస్వతిని, మరో నలుగురిని హత్య చేసినది మేమేనని సి.పి.ఐ. (మావోయిస్టు), ఒరిస్సా రాష్ట్ర కమిటీ రెండుసార్లు ప్రకటనల్లో స్పష్టం చేసింది. ఇంటర్వ్యూలో మరోసారి వివరంగా మాట్లాడారు.

"పరమ క్రూరుడైన ఫాసిస్టు విశ్వ హిందూ పరిషత్ నాయకుడు లక్ష్మణానంద సరస్వతి తనను తాను స్వామీ అని చెప్పుకుని చెలామణి అవుతున్నాడు. ఈ దుర్మార్గ క్రిస్టియన్ వ్యతిరేక సిద్ధాంతవేత్త, అమాయక ప్రజల ధన, మాన, ప్రాణాలను దోచుకునే

హంతకుడు, వందల గ్రామాలను, వ్యాపారాలను, స్కూళ్లను, చర్చిలను, ఆస్తులను ధ్వంసం చేసిన పరమ కిరాతకుడు. 1969 నుండి ఒరిస్సా రాష్ట్రంలో అనేకసార్లు మత ఘర్షణలను ప్రేరేపిస్తూ, తొగాడియా మానస పుత్రుడులా వ్యవహరిస్తూ, సంఘ్ పరివార్ శక్తుల్ని అరాచకపు దాడులకు ఉసిగొల్పుతూ ప్రజా శత్రువుగా మారాడు. 2007లో రెండు నెలల పాటు రాష్ట్ర రాజకీయాలనే స్తంభింపజేసిన ఈ దుర్మార్గుడికి బి.జె.డి.-బి.జె.పి. ప్రభుత్వం సంపూర్ణ సహకారాన్ని అందించింది. పోలీసు బలగాలు తోడ్పడ్డాయి. మత ఉద్రిక్తతలు సృష్టించి తుపాకీ మొన మీద క్రిష్టియన్లను తిరిగి హిందూ మతంలోకి బలవంతంగా పున:మార్చిడి చేయడానికి లక్ష్మణానంద చేయని ఘోరాలు లేవు. వీడి ఆగడాలను ప్రతిఘటించడం కోసమే మా పి.ఎల్.జి.ఎ. బలగాలు ఒరిస్సా ప్రజల కోరికమేరకు ఖతం చేసాయి" అని పేర్కొన్నారు.

ఒరిస్సా రాష్ట్రంలో ఒకపక్కన ప్రయివేటీకరణ వేగం పుంజుకుంటూంటే దానితోపాటే ప్రజావ్యతిరేకత బద్దలవుతున్నది. కాశీనగర్, కళింగనగర్‌ల నుండి రాష్ట్ర నలుమూల నిర్వాసితులు ఐక్య ఉద్యమాలు వెల్లువెత్తుతున్నాయి. మరోవైపున విప్లవోద్యమం గత దశాబ్ద కాలంగా క్రమ క్రమంగా రాష్ట్ర నలుమూలలకు విస్తరించింది. ప్రజలు ఉద్యమాల వైపు వెళ్లకుండా హిందూ ఫాసిస్టు రాజ్యాలు కుల, మత ఘర్షణల పేరుతో ప్రజల్ని చీల్చి, అణచివేసి భయభీతావాహుల్ని చేస్తుంటే సి.పి.ఐ. (మావోయిస్టు) విప్లవోద్యమం అన్ని సెక్షన్ల విప్లవ ప్రజానీకాన్ని ఐక్యపరచి అన్ని రకాల సమస్యల మీద మిలిటెంట్ పోరాటాలకు నాయకత్వాన్ని అందిస్తూంది. రాష్ట్రంలో కోరాపుట్, ఆర్.ఉదయగిరి, నయాగఢ్, బలిమెల, తెల్లరాయి లాంటి దాడుల ద్వారా శత్రువును మట్టుబెట్టి ఆయుధాలు స్వాధీనం చేసుకుని, ప్రజా శత్రువుల్ని ఖతం చేస్తూ, ప్రజల విశ్వాసాన్ని పెంపొందిస్తోంది. ప్రజల్ని భూమి, భుక్తి, విముక్తి లక్ష్యంతో నడిచే నూతన ప్రజాస్వామిక విప్లవం దిశగా నడిపిస్తుంది. ప్రజావిముక్తి గెరిల్లా సైన్యం ప్రజలకు అండగా నిలిచి కోందమాల్ తరహా మత ఛాందసవాదాన్ని, హిందూ రాజ్యహింసను ప్రతిఘటిస్తుంది.

★

# పోరాట వార్తలు

## ఖమ్మం జిల్లా

### ఇన్‌ఫార్మర్ ఖతం

మడకం ఈశ్వర్‌ది దంతేవాడ జిల్లా సుకుమా తాలుకా, రాంపురం గ్రామం. ఇతను కుంట పోలీసు అధికారులతో సంబంధాలు ఏర్పాటు చేసుకుని గ్రామంలో వుంటూ పార్టీ సమాచారాన్ని చేరవేస్తూ వుండేవాడు. కొన్ని రోజుల తర్వాత కుంట పోలీసులు ఇతన్ని పథకం ప్రకారం రెండు సంవత్సరాల క్రితం ఖమ్మం జిల్లా చింతూరు మండలం అద్దెలపాడు గ్రామానికి పంపి చిన్న కొట్టు పెట్టించారు. ఇతన్ని అక్కడే స్థిరపరిచి చింతూరు ఎస్.ఐ.తో సంబంధాలు ఏర్పాటు చేయించారు. ఇతను కొట్టు సామాన్ల పేరుతో చింతూరుకు పోయి దళం సమాచారం ఇస్తుండేవాడు. పోలీసు బ్యాచీలను తీసుకువచ్చి వాటిని వెంటపెట్టుకొని అడవిలో తిప్పుతూ వుండేవాడు. ఇతన్ని దళం ఒకటి, రెండుసార్లు ప్రజల ముందు పెట్టి పద్ధతులు మార్చుకోవాలని చెప్పి వదిలిపెట్టింది. మళ్లీ అదేవిధంగా దళం సమాచారాన్ని ఇవ్వడంతో దళం ప్రజల సహకారంతో తప్పుకుంది. ఇతన్ని ప్రజలముందు పెట్టి విచారించి 2008, నవంబర్ 28న చంపడం జరిగింది.

### ప్రచారం

సెప్టెంబర్‌లో పార్టీ 4వ వార్షికోత్సవం సందర్భంగా, కొత్త అటవీ చట్టం పైన భద్రాచలం మండలం, నందిగాం, మురుమూరు, గన్నారం, గౌరిదేవపేట, పోచారం, కాలనీ, పోల్‌పాక, లక్ష్మీపురం, దుమ్ముగూడెం మండలం, బేరుపల్లి, కొత్తపల్లి గ్రామాలలో పోస్టర్లు, బ్యానర్ల ద్వారా ప్రచారం చేయడం జరిగింది. 40 బ్యానర్లు, 30 పోస్టర్లు గ్రామాలల్లో వేయడం జరిగింది.

అలాగే అటవీ చట్టంపైన సరాయిల, ప్యాగా, వంకగూడెం, నర్సింహులపేట, జగ్గారం, నందిగామా, తాటిలంక గ్రామాలల్లో పోస్టర్లు, బ్యానర్ల ద్వారా ప్రచారం చేయడం జరిగింది. 20 బ్యానర్లు, 40 పోస్టర్లులను గ్రామాలల్లో వేయడం జరిగింది.

సిద్ధాంత వ్యాసం

# ఒకరి నుండి మరొకరు నేర్చుకోవాలి; అహంభావాన్ని

డిసెంబర్ 13, 1963

ఆత్మసంతృప్తి, అహంభావానికి లోనవడమూ, మార్క్సిస్టు గతితార్కిక విశ్లేషణా పద్ధతిని, అంటే, ఒకటిని రెండుగా (విజయాలు, లోపాలుగా) విభజించి చూసే పద్ధతిని ఉపయోగించడానికి నిరాకరించడమూ; కేవలం తన రంగానికి మాత్రమే పరిమితమైపోయి పని చేయడమూ; విజయాలను మాత్రమే అధ్యయనం చేస్తూ, లోటుపాట్లను కానీ తప్పుల్నిగానీ అధ్యయనం చేయకపోవటమూ; పొగడ్తలను కోరుకోవడం, విమర్శలను సహించలేకపోవడమూ; ఇతర రాష్ట్రాలు, నగరాలు, ప్రాంతాలు, లేదా విభాగాల పనిని పరిశోధించి, దాని నుండి నేర్చుకుని, ఆ ఫలితాలను, తమ పరిస్థితులను మెరుగుపర్చుకునేందుకు, తమ రాష్ట్రం, ప్రాంతం, నగర లేదా విభాగపు పనిని మెరుగుపర్చేందుకు వినియోగ పెట్టుకోవడంలో, సమర్థులైన పై స్థాయి మధ్యస్థ స్థాయిల కేడర్లను సంఘటితపర్చడం పట్ల ఏమాత్రం శ్రద్ధ కనబర్చకపోవడమూ; గుడ్డి అహంభావంతో మెసలడం, అంటే తన స్వంత జిల్లా లేదా స్వంత డిపార్టుమెంటు అనే చిరు ప్రపంచానికి పరిమితమైపోవడమూ; తన పరిధిని విస్తృతపర్చుకునే సామర్థ్యం లోపించడమూ; ఇతర కార్యరంగాల గురించి అజ్ఞానంతో వుండడమూ; విదేశీయులకూ, ఇతర తావుల నుండి వచ్చిన సందర్శకులకూ, కేంద్రం పంపే వారికి, తన కార్యరంగంలోని విజయాలను గురించి మాత్రమే తెలియజెప్పి, వాటి గురించే మాట్లాడి, బలహీనతల విషయంలో మౌనం వహించడమూ; సారంలేని చొల్లు కబుర్లు చెప్పడం, మెక్కుబడిగా (పెర్ఫంక్టోర్లి) మాట్లాడడం (మన కామ్రేడ్స్ అందరిలోనూ ఈ లోపాలు వున్నాయి). కేంద్ర కమిటీ ఈ సమస్యను మన కామ్రేడ్స్ దృష్టికి పలుమార్లు తెచ్చింది; ప్రతి కమ్యూనిస్టు, 'ఒకటిని రెండుగా', విజయాలు, లోపాలు; నిజాలు, తప్పులుగా విభజించి చూసే మార్క్సిస్టు గతితార్కిక పద్ధతికి సదా అంటిపెట్టుకుని వుండాలి. అన్ని విషయాలూ (ఆర్థిక, రాజకీయ, సిద్ధాంత, సాంస్కృతిక, సైనిక, పార్టీ వగైరా) నిరంతరమూ ఒక అభివృద్ధి క్రమంలోనే వుంటాయి. ఇది మార్క్సిస్టులకుండే సాధారణ అవగాహన. అయితే కేంద్రంలోని, ప్రాంతాలలోని అనేక మంది కామ్రేడ్స్ ఈ ఆలోచనా పద్ధతి, ఈ పని పద్ధతిని వాడరు. వారి బుర్రల్లో లాంఛనతర్కం (ఫార్మల్ లాజిక్) బలంగా నాటుకుని వుంది. వారు దాన్ని వొదిలించుకోలేక పోతున్నారు. లాంఛనతర్కం, విషయంలోని విరుద్ధాంశాల ఐక్యతనూ, విరుద్ధాంశాల మధ్య వైరుధ్యాన్నీ (ఒకటిని రెండుగా విభజించడం), కొన్ని పరిస్థితులలో ఒక విరుద్ధాంశాల జత, మరో దానిగా రూపాంతరం చెందుతుంది అనేదాన్ని నిరాకరిస్తుంది. అందుచేతనే ఈ కామ్రేడ్స్ ఆత్మ సంతృప్తిపరులూ, అహంభావులూ అవుతారు. విజయాలను మాత్రమే చూస్తూ, బలహీనతలపట్ల అంధులవుతారు; తమకు వినసొంపుగా వుండే విషయాలను మాత్రమే వినగల్గుతారు, విమర్శలను భరించలేరు. తమల్ని తాము విమర్శించుకోడానికి (అంటే ఒకటిని రెండుగా విభజించి చూడడానికి) ఇష్టపడరు. ఇతరుల విమర్శలకూ భయపడతారు. 'అహంకారం ప్రమాదకారి, వినయం ప్రయోజనకారి' అనే పాతనానుడి (శ్రామికవర్గ ప్రయోజనాల దృష్ట్యానూ, ప్రజా ప్రయోజనాల దృష్ట్యానూ కూడా) ఇప్పటికీ వర్తించే నానుడే.

1. అహంభావం అనేది, అన్ని పరిస్థితులలోనూ, అన్ని రూపాలలోనూ పెరుగుతుంది. సాధారణంగా అది, విజయంతోనూ, గెలుపుతోనూ పెరిగే అవకాశం ఎక్కువగా వుంటుంది. ఏమంటే, ప్రతికూల పరిస్థితులలో తన బలహీనతలను ఎవరైనా తెలిగ్గానే గమనించగలరు. అందువల్ల సాపేక్షికంగా కొంత జాగ్రత్తగా మెసులుకుంటారు. ఇబ్బందులు చుట్టుముట్టి ఉక్కిరి బిక్కిరి చేస్తున్నపుడు వినయం, ఆచితూచి అడుగు వేయడం అనేవే అవలంభించాల్సిన వైఖరులు. అయితే విజయంతోపాటు ఇతరుల కృతజ్ఞతలు కూడా వస్తాయి. ఒకప్పటి శత్రువు కూడా మనసు మార్చుకుని ఒక వ్యక్తిని (అతని శక్తి సామర్థ్యాలను) కీర్తించవచ్చు. అందుచేత విజయం తర్వాత అనుకూల పరిస్థితులలో ఎవరికైనా సులువుగానే బుర్రకు కిర్రెక్కవచ్చు. అతడు గాలిలో స్వారీ చేయవచ్చు. 'ఇక నుంచి రాజ్యం అంతా ప్రశాంతంగా వుంటుంది' అని విశ్వసించవచ్చు. విజయం, సఫలత లభించిన సందర్భాలలో పార్టీ, అహంకారమనే విషక్రిమి వాతానికి గురయ్యే అవకాశాలు మెండుగా ఉంటాయన్న విషయం మనందరికీ బాగానే తెలుసు.

2) అహంకారం విజయం సిద్ధించిన పరిస్థితులలో పెరుగుతుంది - అంటే, బుర్రకు కిర్రెక్కడం, అహంకారంతో పుబ్బితబ్బిబ్బు అవడం అనేవి అహంభావ లక్షణాలు. ఇది ఒక రకం అహంభావం. సాధారణ పరిస్థితులలో పెరిగే మరో రకం

# ఆత్మతృప్తితో పెరిగే అలక్ష్యాన్ని అధిగమించాలి

*– కామ్రేడ్ మావో*

అహంభావం వుంది. ఎటువంటి బ్రహ్మాండమైన విజయంగానీ, లేదా తలవొంపులు తెచ్చే ఘోర ఓటమికానీ లేనపుడు 'అంత శ్రేష్ఠుడిని ఏమి కాకపోయినప్పటికీ, దద్దమ్మకంటే నేను నయమే కదా', 'ఇరవైయేళ్ల కోడరికం, ఆ కోడల్ని సహజసిద్ధంగా అత్తను చేస్తుంది' వంటి ఆలోచనలతో మెదడుకు మత్తెక్కినపుడు ఇది పెరుగుతుంది.

వెనకబడిన పరిస్థితుల్లో వికసించే మూడవ రకం అహంభావం వుంది. 'మా పని అంతబాగా ఏమీ లేనప్పటికీ గతంలో కంటే మెరుగ్గానే వుందికదా' అనిగానీ 'ఫలానా, ఫలానావాడు మనకంటే మరీ అధ్వాన్నంకదా' అనిగానీ కొందరు ఆలోచిస్తూ, అందు మూలంగా తమ వెనకబాటుతనాన్ని గురించి గర్వపడుతుంటారు. ఇక వారు తమ చరిత్రను ఏకరువు పెట్టదల్చుకున్నప్పుడల్లా వారు ఇతర విషయాల నన్నిటినీ వెంటనే పక్కకు పెట్టేస్తారు. వారి మొఖాలు వెలిగిపోతాయి. ఇక వారు 'ఒకప్పుడేం జరిగిందంటే' అని మొదలెడతారు.

3) మనం ఎప్పుడైతే ప్రజా రాశుల బలాన్ని చిన్నచూపు చూస్తామో, ఎప్పుడైతే మన స్వీయామానసిక అవగాహన భౌతిక వాస్తవికతాభివృద్ధికంటే వెనకబడుతుందో, మన స్వీయ సాఫల్యతల గురించి ఎపుడైతే మనం అతిగా అంచనా వేసుకుంటామో, అప్పటి నుంచే మనం అహంభావులమవుతాం.

4) అహంభావం, ప్రధానంగా వ్యక్తితత్వం (ఇండివిడ్యువలిజం) నుండి పుట్టుకొస్తుంది, వ్యక్తితత్వాన్ని పెంచి పోషిస్తుంది.

5) వర్గ విశ్లేషణా దృష్టి నుండి చెప్పాలంటే, అది మొదటగా దోపిడీవర్గ భావజాలం నుండి, అటుపిమ్మట చిన్నపాటి వుత్పత్తిదారుల భావజాలం నుండి ఉత్పన్నమవుతుంది.

6) చిన్నపాటి ఉత్పత్తిదారులకు శ్రామికులుగా అనేక సద్గుణాలు వున్నాయి. వారు కష్టించి పని చేస్తారు. పొదుపుగా వుంటారు. కష్టాలు కడగండ్లకు భయపడరు. వాస్తవాత్మకంగా వుంటారు. ఆచితూచి అడుగువేస్తారు. అయితే, చిన్నపాటి యజమానులుగా వారు, వ్యక్తితత్వ పోకడలతో వుంటారు. అంతకంటే ముఖ్యంగా, వారి పని పరిస్థితులూ పద్ధతులూ వారు వాడే కాలంచెల్లిన ఉత్పత్తి సాధనాల మూలంగా పరిమితికిలోనై వారు చెల్లా చెదురుగా విస్తరించి వుండి సంకుచిత మనస్తత్వంతో వుంటారు. విషయపరిజ్ఞానం కొరవడి వుంటారు. వారు తరచుగా సమిష్టికి వుండే బలాన్ని చూడలేరు. వారు కేవలం వ్యక్తి బలాన్ని మాత్రమే చూస్తారు. అంతేకాదు, వారు తేలిగ్గా సంతృప్తి పడతారు. ఒక చిన్న సాఫల్యత వారిలో 'ఇది ఫరవాలేదు', 'ఇది బ్రహ్మాండంగా వుందే', 'కొంచెం మజాచేద్దాం', 'అంత శ్రేష్ఠుడినేమీ కాకపోయినప్పటికీ దద్దమ్మకంటే నయమేకదా' వంటి ఆలోచనల్ని రేకెత్తిస్తుంది.

7) అహంభావానికి బూర్జువా, భావవాద ప్రాపంచిక దృక్పథమే పునాది. అది మనల్ని వాస్తవాభివృద్ధి నియమాలకు వ్యతిరేకంగా వాస్తవంతో వ్యవహరించేటట్లు చేయగలదు. అంతిమంగా వైఫల్యానికి దారితీసేటట్టు చేయగలదు. సామాజికాభివృద్ధి చరిత్ర బడా నాయకుల చరిత్రకాదనీ, శ్రామిక ప్రజానీకపు చరిత్రేననీ, భౌతికవాద చారిత్రక దృక్పథం తెలియచెబుతోంది. అయినాగానీ, అహంభావులు వ్యక్తుల పాత్రను గోరంతల్ని కొండంతలు చేస్తారు, అనవసరమైన గొప్పల్ని ఆపాదించుకుంటారు, తమల్ని చూసి తామే ఉబ్బిపోతుంటారు. వారు ప్రజల బలాన్ని తక్కువగా అంచనావేస్తారు, లేదా అసలు దాన్ని గమనించనే గమనించరు.

8) అందుచేత అహంభావం మార్క్సిజం-లెనినిజానికి వ్యతిరేకమైనది. మన పార్టీ తాలూకు గతితార్కిక, చారిత్రిక, భౌతికవాద ప్రాపంచిక దృక్పథానికి విరుద్ధమైనది.

9) అహంకారులు తమ గొప్పల్ని మరువలేరు. తమ లోపాల్ని కప్పిపుచ్చుతారు, ఇతరులలోని మంచి లక్షణాలను అసలు లెక్కలోకి తీసుకోరు, వారు తరచుగా తమ గొప్పల్ని ఇతరుల లోపాలతో పోల్చి చూసుకుంటూ ఆ విధంగా సంతృప్తి పడుతుంటారు. ఇతరులలోని మంచి లక్షణాలు వారి దృష్టికి వచ్చినపుడు వారు 'ఆ! పెద్దగా ఏంవున్నాయట' అనీ, 'అంత సంబరపడాల్సిందేమీ లేదు' అనీ అంటుంటారు.

10) వాస్తవానికి, ఎవరైనా తనగురించి ఎంత ఎక్కువగా అంచనా వేసుకుంటే, ఫలితం అంతకంత ఘోరంగా వుంటుంది. రష్యా మహారచయిత టాల్‌స్టాయ్ ఈ విషయాన్ని గురించి చమత్కార పూర్వకంగా ఇలా రాశారు: మనిషిని గణితశాస్త్రంలోని భిన్నం (ఫ్రాక్షన్)తో పోల్చవచ్చు. అతడి నిజ ప్రతిభను ఆ భిన్నంతాలూకు లవంతోనూ, దాన్ని గురించిన అతడి స్వీయ అంచనాను

హారంతోనూ పోల్చవచ్చు. హారం ఎంత పెద్దదైతే భిన్నం అంత చిన్నదవుతుంది.

11) వినయం అనేది ప్రతి విప్లవకారుడికి తప్పనిసరిగా వుండాల్సిన ఒక మంచి లక్షణం. అది ప్రజల ఆశయానికి మేలు చేస్తుంది. కాగా, అహంభావం ప్రజల ఆశయపు ఓటమికి బాట వేస్తుంది. అందుచేత వినయం అనేది ప్రజల ఆశయం పట్ల ఒక వ్యక్తి తాలూకు బాధ్యతను సూచించే ఒక వ్యక్తీకరణ.

12) మనసా వాచా విప్లవకారుడైనవాడు ఈ కింది వాటిని తప్పనిసరిగా నిర్వర్తించగల్గి వుండాలి:

మొదటిది: ప్రజల సృజనాత్మక శక్తి పట్ల గౌరవం చూపాలి. వారి అభిప్రాయాలను జాగ్రత్తగా వినాలి. వారిలో ఒకడిగా మసలుకోవాలి. అతడికి ఆవగింజంత స్వార్థం కూడా వుండకూడదు. తన పాత్రను ఎక్కువచేసి చూడకూడదు. ప్రజలకోసం నిజాయితీగా పని చేయాలి. లూషన్ ఈ చైతన్యాన్ని గురించి ఇలా వివరించాడు: 'నేను ప్రజల కోసం తలవొంచి ఒక ఎద్దులా సేవ చేస్తాను'. వినయం అంటే అదే.

రెండవది: అతడికి అలసటే తెలియని పురోగామితత్వం తప్పనిసరిగా వుండాలి. అతడు నిరంతరం జాగరూకంగానూ స్పష్టమనస్కంగానూ వుండాలి. అతడు తప్పనిసరిగా కొత్త విషయాలను బాగా గమినించాలి, వాటిని పరిశీలించాలి. అందుచేత అతడు అనావశ్యకమైన దుర్లక్షణాలను పోగుచేసుకోకుండా వుంటూ, తన విజయాలతోనే సంతృప్తి పడిపోయేటట్టు గాక వినయంగా వుండాలి. ఇది వాస్తవ వైఖరి, ఇది వినయం అనే మహత్తర గుణం.

13) ఒక మనిషి, పని నుండీ, జీవితం నుండీ, వాస్తవ పోరాటాల నుండీ శ్రద్ధగా నేర్చుకోగల్గితే, తన లోటుపాట్లను లొసుగుల్ని పొరపాట్లను కనుగొనే దృష్టిలో భాగంగా, తన ఆలోచనలనూ కార్యాచరణనూ నిరంతరం మదింపు వేసుకోగలిగితే, అతడు తన అహంకార ఆత్మసంతృప్తి వైఖరులకు వ్యతిరేకంగా నిర్దాక్షిణ్యంగా నిశ్చయాత్మకంగా పోరాడి, ఎటువంటి తటపటాయింపులకూ లోనుకాకుండా వాటిని అధిగమించగలిగితే, ఒక వినమ్ర మానవుడిగా తనని తాను తీర్చిదిద్దుకోవడం అతడికి ఖచ్చితంగా అతి సుసాధ్యమవుతుంది.

14) నిజంగానే వినయంగల మనిషి పార్టీ కోసం, ప్రజలకోసం, సమిష్టి ఆశయం కోసం సమధికోత్సాహంతోనూ ఎటువంటి తటపటాయింపులూ లేకుండానూ అంకిత భావంతోనూ క్రియాశీలిగానూ పనిచేసే మనిషి అవుతాడు. అతడు తన గొప్పను ప్రదర్శించుకోడం కోసమో లేదా పేరు ప్రఖ్యాతులు బహుమతుల సముపార్జన కోసమో లేదా ఏదో స్వార్థ ప్రయోజనం కోసమో పనిచేయడు. ప్రజల సుఖసంతోషాల కోసం వారి ప్రయోజనాల కోసం హృదయపూర్వకంగా కృషి చేస్తాడు. అందుచేతనే అతడు తన ప్రతిభకు గుర్తింపు, తన హోదా, పేరు ప్రఖ్యాతుల సముపార్జన లేదా జీతభత్యాల వంటి విషయాలకు తన బుర్రలో అసలు తావే ఇవ్వకుండా, పార్టీకీ, ప్రజలకూ ప్రయోజనకారి అయిన కృషిలో క్షణం తీరికలేకుండా సదా నిమగ్నుడై వుంటాడు. తన విజయాల గురించి ఇతరులతో ఏకరువు పెట్టడు. అసలు అటువంటి ఆలోచనే బుర్రలోకి రానివ్వడు. ప్రజలకు ఇంతకంటే మిన్నగా ఎలా సేవచేయాలి అనే విషయం గురించి తప్ప మరో విషయాన్ని గురించి ఆలోచించడు.

15) ఇక సిసలైన సమిష్టితత్వవాది, తను వినయంగా వుండాలని ఎందుకు కోరుకోవాలి? ఎందుచేతనంటే:

మొదటిది, విజ్ఞానాన్నిగాని, ఇతర ఫలితాలనుగాని సాధించడంలో తాను ఒక పాత్రను నిర్వహించినప్పటికీ అందులో ప్రజలపాత్ర మరింత పెద్దదని అతడు అవగతం చేసుకుంటాడు. ప్రజల అండదండలు లేనపుడు అతడికి విజ్ఞానమూ దక్కదు, అతడి పని సఫలమూకాదు. సమిష్టితత్వవాదిగా అతడు ప్రజల గొప్పతనాల్ని తోసిరాజనకూడదు లేదా 'ప్రజల విజయాలను వారి నుంచి దొంగిలించకూడదు'. అహంభావంతో వుండడం సిగ్గుచేటైన విషయమని అతడికి తెలుసు.

రెండవది, తాను నేర్చుకున్నదిగానీ తన స్వీయ కృషిగానీ విప్లవ విజ్ఞానం, కృషి అనే మహాసముద్రంలో ఒక చిన్న నీటిచుక్కేననీ, అణు ప్రమాణమైనదనీ అతడికి తెలుసు. అంతేకాదు విప్లవ విజ్ఞానం, కృషి నిరంతరాయంగా అభివృద్ధి చెందుతున్నాయి. ఒక సమిష్టి తత్వవాదిగా అతడు ప్రజలకు ఉపయోగకరంగా వుండే విజ్ఞానాన్ని సంతరించుకోడానికీ, తన యావత్ సామర్థ్యాన్ని విప్లవానికి అంకితం చేయడానికీ శాయశక్తులా పాటుపడాలి. అందుచేత, ఆత్మసంతృప్తితో వుండడానికిగానీ, ఎదుగూబొదుగూ లేకుండా గిడసబారిపోవడానికిగానీ ఏమాత్రం సందులేదని అతడు భావించాలి.

మూడవది, పని అనేది చక్రాలు, సీలలు, ఉక్కు చట్రాలు, రక రకాల సైజుల్లోని ఇతర భాగాలతో కూడుకుని వుండే ఒక భారీ యంత్రం లాంటిదనీ, అందులోని ఏ ఒక్క భాగాన్ని వేరేచేసి పక్కన పడేయలేమనీ అతడికి తెలుసు. ఒక సమిష్టి తత్వవాదిగా అతడు ప్రతిఒక్కరి పనినీ ప్రతిఒక్కరి సాఫల్యాలనూ గౌరవించాలి. విప్లవ కృషిని సర్వాంగ పరిపుష్టంగా చేయడానికి అతడు తన పనిని ఇతరుల పనితో సమన్వయించుకోవాలి. సమిష్టి నుండి వేరుపడి విడిగా మనజాలనని అతడు భావించాలి. తన సహచరులను ప్రాణానికి

ప్రాణంగా ప్రేమించాలి. ఇందువల్ల అతడు ఇతరులపట్ల వినయంగా ప్రవర్తించాలి. గర్వంతోగానీ అహంభావంతోగానీ ప్రవర్తించరాదు.

నాలుగవది, వ్యక్తి దృక్పథం సంకుచితమైనదీ పరిమితమైనదీ కాగా, విప్లవ కృషి, విజ్ఞానాల పరిధి చాలా సువిశాలమనీ వాటి సారం సుసంపన్నమూ సంక్లిష్టమూ అనీ అతడు అవగతం చేసుకున్నాడు. ఆవిధంగా వ్యక్తికి లొసుగులు అనివార్యమనీ తప్పులుచేసే అవకాశం బాగా వుంటుదనీ అతడికి అర్థమవుతుంది. ఈ లొసుగులు, తప్పులు తరచుగా అతడి దృష్టిలోకి రావు. అయితే, అతడో సమిష్టి తత్వవాది కనుక విప్లవ కృషిని సమర్థవంతంగా నిర్వహించి ప్రజలపట్ల బాధ్యతతో మెలగడానికిగానూ, తన లోపాలూ తప్పులనూ సకాలంలో కనుగొని వాటిని త్వరితంగా సరిదిద్దుకోడానికై మరింత లోతైన అవగాహనను పెంపొందించుకోడానికి కృషి చేస్తాడు. ఇందుమూలంగా అతడు వినయంగా వుంటాడు. నమ్రతతో ఇతరుల నుండి నేర్చుకుంటూ ఇతరుల విమర్శలను నిజాయితీగా ఆహ్వానిస్తాడు.

ఒక నిజమైన సమిష్టి తత్వవాదికి వినయం వుంటుందని పై అంశాల నుండి మనం గ్రహించవచ్చు. ఇది అతడి పురోగామి చైతన్యానికీ వాస్తవాత్మక వైఖరికీ అద్దంపట్టే ఒక వాస్తవం.

16) అహంకారాన్ని అధిగమించి విషయాన్ని పెంపుచేసుకోడానికి మరో పద్ధతి ఏమిటంటే, తన కమ్యూనిస్టు చైతన్యాన్ని పెంపొందించుకోవడం. దీనికి మార్క్సిజం, లెనినిజాన్ని మరింత ముమ్మరంగా అధ్యయనం చేయాల్సి వుంటుంది.

17) ఏమంటే ప్రపంచాన్ని గురించి, వ్యక్తులకూ ప్రజలకూ మధ్యా, వ్యక్తికి సమిష్టికీ మధ్యా, వ్యక్తులకూ సంస్థకూ మధ్యా, వ్యక్తులకూ పార్టీకీ మధ్యా సంబంధాల గురించి శాస్త్రీయంగా అవగాహన చేసుకోవడానికి మార్క్సిజం-లెనినిజం సిద్ధాంతాలు మనకు వుపయోగపడతాయి.

విప్లవ పోరాటంలో ప్రజల, వ్యక్తుల పాత్రల గురించి సరిగ్గా అర్థం చేసుకోడానికి కూడా అవి ఉపకరిస్తాయి. సామాజిక సంపదకు శ్రమజీవులే సృష్టికర్తలనీ, విప్లవ పోరాటానికి వారే మూల స్థంభాలనీ మార్క్సిజం-లెనినిజం మనకు చెబుతోంది. చైనాలో సోషలిజం కమ్యూనిజంలను నిర్మించడానికి తమ అగ్రగామిదళ నాయకత్వంకింద నడుస్తున్న కార్మికవర్గపూ, కోట్లాది శ్రమజీవులా సృజనాత్మకశక్తి మీద మనం తప్పనిసరిగా ఆధారపడాలి. ఇక వ్యక్తి విషయానికి వస్తే, అతడు ఒక విప్లవ యంత్రాగారంలోని చిన్న మరమేకు మాత్రమే. యావత్తు విజయమూ సమిష్టి బలం తాలూకు ఫలమే. తనను నడిపించే పార్టీగానీ సంస్థగానీ తనకు అండదండల నందించే ప్రజారాశులుగానీ లేకపోతే వ్యక్తి ఏమీ సాధించలేడు.

చరిత్రలో ప్రజలూ వ్యక్తులూ నిర్వహించిన పాత్రల గురించి వాటి పరస్పర సంబంధం గురించీ మనం సరిగ్గా అవగతం చేసుకున్నపుడు వినయం మనకు సహజసిద్ధంగా అలవడుతుంది.

మార్క్సిజం-లెనినిజం భవిష్యత్తును గురించిన, మనం చేవరలసిన గమ్యాన్ని గురించిన మన అవగాహనను పెంపొందించగలదు; మన దృక్పథాన్ని విశాలం చేయగలదు; మన ఆలోచనల్ని సంకుచితత్వం నుండి విముక్తం చేయగలదు. తమ కాళ్లకింద వున్నదాన్ని మాత్రమే చూడగల్గి కొండకోనల్ని దాటి సముద్రాలకావల ఏముందో చూడలేనివారు 'నూతిలో కప్ప' ఎంత భేషజాలకు పోగలదో అంతగానూ పొగల్గుతారు. అయితే, ప్రపంచం ఎంత అపారమైనదో, ఎంతటి శోభను వెదజల్లుతుందో, మానవుని ప్రజ్ఞాపాటవాలు ఎంత సుసంపన్నమైనవో, విజ్ఞానం ఎంత విశాలమైనదో గమనించడానికి వారు తమ దృక్కుల్ని సారిస్తే వెంటనే వినమ్రులౌతారు. మనం ప్రపంచాన్ని అతలాకుతం చేసే ఒక బాధ్యతకు అంకితమై వున్నాం. మనం కేవలం మన కళ్ల ముందుండే పనీ సుఖసంతోషాల మీద మాత్రమే దృష్టిని నిలపకూడదు; సుదూర భవిష్యత్తులో మనందరి పనీ సుఖసంతోషాల మీద కూడా దృష్టిని కేంద్రీకరించాలి. ఒక చిన్న విజయం లేదా ఒక చిన్న సాఫల్యం కారణంగా ఆత్మసంతృప్తి చెందే చిన్నపాటి ఉత్పత్తిదారుడి వైఖరిని అధిగమించడానికి మార్క్సిజం-లెనినిజం మనకు ఉపకరిస్తుంది. నిరంతరాయ పురోగతికోసం మన ఆకాంక్షకు అది ఊపునిస్తుంది. అదే సమయంలో మన భావవాద స్వీయాత్మక ఆలోచనా పద్ధతిని నిర్మూలించుకోవడానికి అది తోడ్పడుతుంది.

18) వినయం, తనని తాను చిన్నచూపు చూసుకోవడం - ఈ రెండూ పర్యాయపదాలు కావు. వినయం అంటే తనని తాను చిన్నచూపు చూసుకోడంకాదు. అది భౌతిక వాస్తవికత వెలుగులో వాస్తవాలను చూడడానికి తోడ్పడే ఒక వాస్తవ వైఖరి; పురోగామి చైతన్యం తాలూకు వ్యక్తీకరణ. కాగా, తనను తాను చిన్నచూపు చూసుకోవడం అనేది అవాస్తవికతకూ, ఆత్మస్థయిర్యం లేకపోవడానికీ, ఇబ్బందులకు వెరవడానికీ ఒక వ్యక్తీకరణ.

తనను తాను చిన్నచూపు చూసుకోవడం, స్వంతడబ్బా వాయించుకోడం, ఆధిక్యతాభావాన్ని ప్రదర్శించడం అనేవి స్వీయమానసికతత్వంపై ఆధారపడి వుంటాయి. ఇవన్నీ తప్పుడువే. అవి ఒక వ్యక్తి తనను గురించి తాను వేసుకున్న తప్పుడు, స్వీయమానసిక అంచనా ఫలితాలు. రెండూ రెండు విపరీత ధోరణులే. స్వోత్కర్షకుపాల్పడే వ్యక్తి వాస్తవం నుండి దూరమైపోతాడు; తనను గురించి ఎక్కువగా అంచనా వేసుకుంటాడు. తన నిజ

# అమరుల జీవిత చరిత్రలు

## విప్లవోద్యమాన్ని అక్కున చేర్చుకున్న 'అమ్మ' కామ్రేడ్ ఈశ్వరమ్మ

అత్యంత సాధారణ ప్రజలు చరిత్ర గతిని సరిగ్గా అర్థం చేసుకొని ఆ చరిత్ర నిర్మాణంలో ఎంత అద్భుతమైన పాత్ర వహిస్తారో కామ్రేడ్ ఈశ్వరమ్మ(45) జీవితాన్ని తడిమితే మనకర్థమవుతుంది. అతి సాధారణంగా పుట్టి, పెరిగి, పెళ్లి చేసుకొని, నల్గురి పిల్లలకు తల్లి అయిందామె. కానీ అంతే సాధారణంగా ఆమె మరణించలేదు. దోపిడీ సమాజానికి వ్యతిరేకంగా పోరాడి వీరమరణం పొందింది.

ప్రకాశం జిల్లా అర్ధవీడు మండలం లక్ష్మీపురం గ్రామంలో అగ్రకుల ధనికరైతు కుటుంబంలో కా. ఈశ్వరమ్మ పుట్టింది. ఆమెకు ఇద్దరు అన్నలూ, ఇద్దరు చెల్లెళ్లూ, ముగ్గురు తమ్ముళ్లు వున్నారు. 12, 13 ఏళ్ల వయసులోనే అదే వూర్లోని ఒక మధ్య తరగతి రైతు కుటుంబానికి చెందిన వ్యక్తితో పెళ్లయింది. కానీ ఆమె వైవాహిక జీవితం సజావుగా సాగలేదు. భర్త తాగుబోతు, వ్యభిచారి. రోజూ తాగొచ్చి ఆమెను కొట్టేవాడు. మానసికంగా, శారీరకంగా హింసించేవాడు. దాదాపు 50 ఎకరాల భూమి (ఇందులో దాదాపు సగం మాత్రమే సారవంతమైన భూమి), ఎడ్లూ వున్నా వ్యవసాయం చేయకుండా, ఇంటిని పట్టించుకోకుండా బాధ్యతారహితంగా తిరిగేవాడు.

ఈ కలహాలూ, కలతల నడుమనే వారికి ఒక కొడుకూ, ముగ్గురు కూతుళ్లూ పుట్టారు. అందర్లోకీ కొడుకు పెద్దవాడు. పిల్లలందర్నీ తానే కష్టపడి పెంచింది. అన్నదమ్ముల సాయంతో కొంత భూమిని సాగులోకి తెచ్చేది. పండిన కొంచెం ధాన్యంతో పూటగడవడం కష్టంగా వుండేది. అటువంటి దైన్య స్థితిలో కొడుకును మాత్రమే చదివించగల్గింది. కొడుక్కు పదేళ్ల దాటగానే తల్లికి వ్యవసాయపు పనుల్లో తోడయ్యాడు. ఆ తర్వాత కూతుళ్లు కూడా కూలీ పనులకు వెళ్లేవారు. దానితో కుటుంబం కొంచెం ఆర్థికంగా కుదుటపడింది.

ఆ సమయంలో వాళ్ల వూరికి మొదటిసారి దళం వచ్చింది. క్రమంగా కొడుకు దళం చెప్పే రాజకీయాలకు ఆకర్షితుడై దళంలో చేరాలని నిర్ణయించుకుని చెప్పాపెట్టకుండా ఇల్లు విడిచి వెళ్లాడు. ఆ పరిణామం ఆమెపై తీవ్రమైన ప్రభావాన్ని వేసింది. భవిష్యత్‌పై చిగురిస్తున్న ఆశలు అడుగంటిపోయాయి. ఒకవైపు కడుపు తీపికి దూరమైన వేదన, మరోవైపు కష్టం చేసే కొడుకు దూరమయిన బాధ. దీనికి తోడు కొడుక్కు స్వేచ్ఛనిచ్చి, నక్సలైట్లను ఆదరించి ఇంతకాడికి తెచ్చిందని భర్త గొడవ... వీటన్నింటి మధ్య నలిగిపోయిన ఆమె జీవితంపై విరక్తి చెందింది. తాను చచ్చిపోతే పిల్లలు దిక్కులేని వారవుతారని పిల్లలూ తాను కల్సి ఒకేసారి చచ్చిపోవాలని నిర్ణయించుకుంది. తన ఆలోచనను పిల్లల ముందు పెట్టి వాళ్లనూ ఒప్పించింది. అలా తల్లీకూతుళ్లు మూడుసార్లు ఆత్మహత్యా

---

➡

సామర్థ్యాన్ని గురించీ, తన పాత్రను గురించీ గోరంతలు కొండంతలు చేస్తాడు. అతడు, తాను సామాన్యుడిని కాదనీ ఇతరులకంటే అధికుడిననీ భావిస్తాడు. అందుచేత, అతడి పురోగతి ఆగిపోతుంది; కొత్త విషయాలను నేర్చుకోవడం ఆపివేస్తాడు. అతడు అనివార్యంగానే తప్పులు చేస్తాడు. తనని తాను చిన్నచూపు చూసుకునే వ్యక్తి స్వోత్కర్షకు పాల్పడే వ్యక్తికి పూర్తిగా విరుద్ధమైనవాడే కానీ, ఇతను కూడా అతనంతటి అవాస్తవికంగానే వుంటాడు. అతను తనని గురించి తక్కువగా అంచనా వేసుకుంటాడు. తాను తన పనినీ క్రమశిక్షణనూ మెరుగుపర్చవచ్చుననే విషయాన్ని విస్మరిస్తాడు, విప్లవంలో తాను నిర్వహించబోయే పాత్రను గురించి చిన్నచూపుతో వుంటాడు. పర్యవసానంగా అతను పురోగతిని సాధించగలననే ధైర్యాన్నీ ఆత్మవిశ్వాసాన్నీ కోల్పోతాడు; తన పోరాట చైతన్యాన్ని నీరుగార్చుకుంటాడు.

క్లుప్తంగా చెప్పాలంటే తనను తాను చిన్నచూపు చూసుకోవడం, అహంభావం అనే రెండూ తప్పుడు ధోరణులే. ఎందుకంటే ఈ రెండూ కూడా ఒక వ్యక్తి విప్లవంలో తన పాత్ర గురించి వేసుకున్న తప్పుడు అంచనానూ ఒక అవాస్తవిక అశాస్త్రీయ వైఖరినీ సూచిస్తాయి. రెండు ధోరణులూ విప్లవానికి ప్రమాదకారులే. అందుచేతనే మనం అహంకారానికీ స్వోత్కర్షకూ పాల్పడడాన్ని కృతనిశ్చయంతో ప్రతిఘటించాలి. వినయాన్నీ తనను తాను చిన్నచూపు చూసుకోడాన్నీ వేరేచేసి చూడాలి. ఈవిధంగా చేస్తే మనం ఒక విపరీత ధోరణి నుండి మరో విపరీత ధోరణికి కొట్టుకుపోవడాన్ని నివారించుకోవచ్చు. ★

ప్రయత్నం చేశారు, కానీ అన్ని ప్రయత్నాలూ విఫలమయ్యాయి. ఆ సమయంలో ఆమెకు తోబుట్టువులు ధైర్యం చెప్పారు. 'నీ కూతురికి అరక దున్నడం నేర్పుతాం. ఎలాగోలా కష్టం చేసుకొని బతకొచ్చు' అని నచ్చజెప్పారు.

అలా పెద్ద కూతురు అరక దున్నడం నేర్చుకుంది. తల్లీ కూతుళ్లు వ్యవసాయ పనుల్లోని పితృస్వామ్య గీతను దున్నేశారు. జీవితంపై ఆశలు తిరిగి మొలకెత్తాయి. ఆ సమయంలో ఆమె అన్నదమ్ముల సలహామేరకు పెద్ద కూతురికి పెళ్లి చేసింది. కానీ కూతురి జీవితం తల్లి జీవితానికి నకలుగా తయారైంది. తిట్లూ, దెబ్బలూ, అవమానాలూ, ఛీత్కారాలు కూతురి జీవితంలోనూ నిత్యకృత్యమయ్యాయి. చివరికి కూతుర్ని చంపే ప్రయత్నాలు కూడా జరిగాయి. దానితో విడిపోవాలనే కూతురి ఆకాంక్షను తల్లి గౌరవించింది. పరిష్కరించమని దళాన్ని కోరింది. అంతేకాదు 'నీ జీవితం నా జీవితంలాగా కావొద్దు. నువ్వు దళంలో చేరు, స్వేచ్ఛగా బతుకు' అని కూతుర్ని ప్రోత్సహించి దళంలోకి పంపింది. ఇక అప్పటినుండీ ఆమె దళం దగ్గరికి రాకపోకలు సాగించేది. అలా వచ్చినపుడు పాటల క్యాసెట్లు తీసికెళ్లి మిగితా కూతుళ్లకు వినిపించేది. వాళ్లకు రాజకీయాలు చెప్పేది. అలా మూడేళ్ల తర్వాత రెండవ కూతుర్ని కూడా దళంలోకి పంపింది. 'పెళ్లి చేసుకొని నాలాగా, అక్కలాగ నువ్వు బాధపడొద్దు. పార్టీలో చేరి మంచిగా పని చేయి' అని కూతుర్ని ప్రోత్సహించింది. ఆ తర్వాత చిన్న కూతురితో కల్సి ఎక్కడయినా వుంటూ పార్టీ పనులు చేస్తాననే ప్రతిపాదనను పార్టీ ముందుంచింది. కానీ చిన్న కూతురు కూడా దళ జీవితాన్నే ఎంచుకుంది. దానితో ఆమెను ఇంటి దగ్గరే వుంటూ ఉద్యమావసరాలమేరకు పని చేయమని పార్టీ కోరింది.

ఆమె ఇంటి దగ్గరే వుంటూ ఉద్యమావసరాలెన్నింటినో తీర్చింది. కొరియర్‌గా పని చేసింది. దళాలకు అవసరమైన సరుకులు తెప్పించేది. జాగ్రత్తగా ఎంతో కష్టపడి డంపులు చేసేది. మిలటరీ సామాన్లు కొనుక్కొచ్చేది. కాంట్రాక్టర్లతో మాట్లాడి ఇ.డి.లు తెచ్చి దళానికి ఇచ్చేది. మొదట డివిజన్లోని దళాల మధ్య కొరియర్‌గా పని చేసేది. తర్వాత ఇతర జిల్లాలకూ, పట్టణాలకూ అపాయింట్‌మెంట్లకు వెళ్లి పనులు చక్కబెట్టుకొని వచ్చేది. ఎందరో పేషెంట్లకు దగ్గరుండి వైద్యం చేయించి, తన ఇంట్లోనే వుంచుకొని మంచి తిండి పెడుతూ తల్లిలా చూసుకునేది. క్రమంగా ఆమె ఇల్లు ఒక విప్లవ కేంద్రమయింది. ఎవరికి అపాయింట్‌మెంట్ తప్పిపోయినా ఆ ఇంటికే వచ్చేవారు. ఎన్‌కౌంటర్లలో తప్పిపోయినవారు కూడా ఆ ఇంటికే వెళ్లేవారు. అలా ఆమె ఇల్లు అపాయింట్‌మెంట్ స్థలమూ, ఆర్.వి. స్థలమూ అయింది.

ఉద్యమావసరాల రీత్యా పార్టీ ఎప్పుడు కబురు చేసినా ఆమె వెంటనే లోపలికి వచ్చేది. ఆమెకు లోపలికి రావడమంటే పండగలా వుండేది. తీవ్ర నిర్బంధంలో, నిత్య కూంబింగుల నడుమ సైతం ఆమె లోపలికి రావడానికి ఎప్పుడూ వెనుకాడలేదు. వచ్చిన ప్రతిసారీ తన పిల్లలు కలువకపోయినా కల్సిన కామ్రేడ్స్ మీదనే తల్లి ప్రేమను కురిపించి వెళ్లేది. తన పిల్లలు క్యాంపులో ఉన్నప్పుడు కూడా స్వపర భేదం లేకుండా, ఉన్నతమైన కమ్యూనిస్టు చైతన్యాన్ని ప్రదర్శించేది. అందుకే ఆమె పార్టీ పేరు సావిత్రి అయినప్పటికీ ఆమెను అందరూ 'అమ్మా' అని పిలిచేవాళ్లు.

ఆమె నిరంతరం ఎంతో ఉత్సాహంగా ఉండేది. దళం దగ్గరికి రాగానే యూనిఫారం ధరించి తుపాకీ వేసుకొనేది. సెంట్రీలతో సహా అన్ని సమిష్టి పనులనూ చేసేది. రోజూ గెరిల్లాలతో పోటీపడి ఎక్సర్‌సైజ్ చేసేది. ఆమెతో పోటీపడి పరిగెత్తడం కొందరు గెరిల్లాలకు సాధ్యమయ్యేది కాదు. ఆమెను చూస్తుంటే 'ఈమేనా ఒకప్పుడు భర్త చేత దెబ్బలు తింటూ ఎంతో దైన్యమయిన జీవితాన్ని గడిపింది' అని ఆశ్చర్యం వేసేది. సమిష్టిలో పాల్గొని రాజకీయాలు చర్చించేది. విడిగానూ నాయకత్వంతో చర్చిస్తూ తన జ్ఞానాన్ని పెంచుకునేది. తన పిల్లల లోపాలను చక్కగా ఎత్తిచూపేది, విమర్శించేది.

క్రమంగా ఆమె వూళ్లోనూ మంచి నాయకురాలిగా తయారయింది. పార్టీ సభ్యురాలై వూళ్లోని సెల్‌లో భాగమయింది. సంఘాలు పెట్టడంలో చురుకైన పాత్ర వహించింది. పంచాయితీలు చేసేది. భార్యలను కొట్టే మగవాళ్లను తీవ్రంగా మందలించేది. తన తమ్ముళ్లు భార్యల్ని కొట్టినా సహించేది కాదు. గ్రామ అభివృద్ధిలో మంచి పాత్రను పోషించింది.

ఆమె చుట్టుపక్కల గ్రామాల్లోనూ ఒక ఆర్గనైజర్‌వలె తిరుగుతూ పార్టీకి ఎన్నో పరిచయాలను చేసింది. ఆ ప్రాంతంలో తిరిగే టైగర్ ప్రాజెక్టు దళానికి ఆమె ముఖ్యమైన ఆధారమైంది. శత్రు సమాచారాన్ని సేకరించి ఎప్పటికప్పుడు పార్టీకి పంపుతూ వుండేది. చర్చల సమయంలో ఆమె అవిశ్రాంతంగా ఎన్నో బాధ్యతలను నెరవేర్చింది. సభలకు ప్రజలను తరలించింది. 5గురిని పి.ఎల్.జి.ఎ.లోకి రిక్రూట్ చేసింది.

దానితో ఆమెపై శత్రువు కక్షకట్టాడు. ఇంటి మీద పలుసార్లు దాడులు చేశారు. కానీ ఆమె దొరకలేదు. చర్చల నాటకం ముగియగానే పోలీసులు ఆమెను అరెస్ట్ చేసి పిల్లల్ని లొంగిపొమ్మంటూ ప్రకటన ఇవ్వమని వత్తిడి చేశారు. కానీ ఆమె ససేమిరా ఒప్పుకోలేదు. మూత్రానికని చెప్పి పోలీసు కస్టడీ నుండి తప్పించుకుంది. ఆ తర్వాత ఆమెపై పోలీసుల వేట మొదలైంది.

ఆమె సరెండర్ కావాలనీ, సరెండర్ అయితే ఏమీ అనమనీ, ఆమె అవసరాలన్నీ ప్రభుత్వమే తీర్చుతుందని పోలీసులు ప్రచారం చేశారు. ఆమె అన్నదమ్ములపై వత్తిడి తెచ్చారు. ఆ వత్తిడిని భరించలేక ఆమె అన్నదమ్ములు కూడా ఆమెను లొంగిపొమ్మని వత్తిడి చేశారు. ఆమెకు సహాయ నిరాకరణ చేశారు. ఆ సమయంలో ఆమె ఎన్నో ఇబ్బందులు పడింది. వంటరిగా అడవిలో తిరిగింది. తీవ్రమైన జ్వరంతో ఒంటరిగా అడవిలో తిరుగుతూ స్పృహ కోల్పోయింది. ఆ సమయంలో కూంబింగ్స్ నుండి తృటిలో తప్పుకుంది. కొన్నాళ్లు వేరే ప్రాంతానికి వెళ్లి గడిపింది. అలా ఆరేడు నెలలు గడిచిన తర్వాత ఆమెకు పార్టీ కాంటాక్ట్ దొరికి నల్లమల డివిజన్‌కు వచ్చేసింది. నిప్పులు చెరిగే నిర్బంధంలో ప్లాటూన్‌తో తిరిగింది. ఆ సమయంలో గ్రేహౌండ్స్ బలగాలు చుట్టుముట్టి మూకుమ్మడిగా చేసిన ఒక దాడిలో ఆమె గాయపడింది. పాదం చీరుకుపోయి నడవలేని పరిస్థితి వచ్చింది. ఆ సమయంలోనూ ఒక కామ్రేడ్ వదిలేసిన తుపాకీని భుజానికి వేసుకొని కొంచెం దూరం వెళ్లింది. అక్కడ ఆమెను మిగితా కామ్రేడ్స్ భుజానెత్తుకొని రిట్రీట్ అయ్యారు. ఆ సమయంలోనూ నాయకత్వ కామ్రేడ్స్ రక్షణపట్ల ఆమె ఎంతో ఆరాటపడింది. నాయకత్వం క్షేమంగా రిట్రీట్ అయ్యారో లేదో తెల్సుకుంది. అలాగే అందరినీ పేరు పేరునా అడుగుతూ అందరూ క్షేమంగా రిట్రీట్ అయ్యారని సంతృప్తి పడింది. ఆ ఎన్‌కౌంటర్ తర్వాత రెండు రోజులు తిండీ, నీళ్లు దొరకని గడ్డు పరిస్థితిలో ఆమె ఎంతో నిబ్బరంగా వ్యవహరించింది. తన గురించి ఆందోళన పడవద్దనీ అందరికీ ధైర్యం చెప్పింది. సెంట్రీలు మంచిగా ఏర్పాటు చేయమనీ, గార్డ్సను నాయకత్వాన్ని అంటిపెట్టుకొని వుండమని జాగ్రత్తలు చెప్పేది.

ఆ తర్వాత కొద్ది రోజులకు ఆమెను చికిత్స కోసం బయటకు పంపించారు. చికిత్స పూర్తయి తిరిగి లోపలికి వస్తున్న క్రమంలో కామ్రేడ్స్ శ్రీధర్, సుధాకర్‌లతోపాటు పోలీసులకు చిక్కింది. ఆమె పోలీసుల చేతిలో వున్న సమయంలో పార్టీ బాధ్యులు ఆమె సెల్‌కు ఫోన్ చేశారు. పోలీసులు ఆమె చేత మాట్లాడించారు. ఆ ఫోన్‌లో తాను ప్రమాదంలో చిక్కుకున్న సంకేతాన్నిచ్చి 'మీరంతా జాగ్రత్తగా వుండండి' అని గద్గద స్వరంతో తన చివరి సందేశాన్ని ఇచ్చింది.

ఆ తర్వాత పాశవిక పోలీసులు 2006, ఫిబ్రవరి 26నకామ్రేడ్స్ శ్రీధర్, సుధాకర్‌లతోపాటు కా. ఈశ్వరమ్మను ఆమె వయసును కూడా చూడకుండా కాల్చి చంపి ఎన్‌కౌంటర్ కట్టు కథను చెప్పారు.

పోలీసుల చేతికి చిక్కిందనేది స్పష్టంగా అర్థమయినప్పటికీ ఆమె వయసును దృష్టిలో పెట్టుకొని వదిలేస్తారేమో అనే మిణుకు మిణుకుమనే ఆశతో ఉన్న కామ్రేడ్స్ రేడియోలో ఆమె అమరత్వపు వార్త విని ఎంతగానో దు:ఖించారు. బాధాతప్త హృదయాలతో సంస్మరణ సభ జరిపి ఆమెకు నివాళులర్పించారు. ఆ సంస్మరణ సభలో ప్రతీ ఒక్కళ్లూ మాట్లాడి తమ కసినీ, కన్నీళ్లనూ వ్యక్తం చేశారు. ఆమె ఆశయసాధనలో ముందుకు నడుద్దామని ప్రతిజ్ఞ చేశారు. పాటలూ, కవితలూ రాశారు.

ఆమె మృతదేహాన్ని తన తోబుట్టువులు తీస్కెళ్లి లక్ష్మీపురంలో అంత్యక్రియలు చేశారు.

అలా కా. ఈశ్వరమ్మ 'నేను సహితం ప్రపంచానికి సమిధనొక్కటి ఆహుతిచ్చెద' అంటూ ఆరాటపడింది. తనను ఉక్కిరిబిక్కిరి చేసిన ఇరుకైన కుటుంబాన్ని ప్రపంచమంత విశాలంగా మార్చుకుంది. తన మాతృ హృదయంతో విప్లవోద్యమాన్ని అక్కున చేర్చుకుంది. అలా తన జీవితాన్ని ధన్యం చేసుకుంది, అజరామరం చేసుకుంది. కామ్రేడ్ ఈశ్వరమ్మ (సావిత్రి) అమర్ రహే!

## మహబూబ్‌నగర్ జిల్లా అమరులు

### కామ్రేడ్ ప్రకాష్ (వెంకటయ్య)

బాల్యంలో గోనెబిల్ల ఆటలో ఎంత చలాకీగా ఉండేవాడో యుద్ధ రంగంలోనూ అంతే చలాకీగా వుండే కా. ప్రకాష్ (20)ను 2005, జూన్ 15న శత్రువు ద్రోహంతో హత్య చేశాడు. అమరత్వం నాటికి కా. ప్రకాష్ మిడ్జిల్ దళ కమాండర్‌గా పని చేస్తున్నాడు.

కామ్రేడ్ ప్రకాష్ మహబూబ్‌నగర్ జిల్లా వెల్దండ మండలంలోని పోరాటాలకు నిలయమైన అజిలాపురం గ్రామంలో పేద దళిత కుటుంబంలో పుట్టాడు. తను పుట్టేనాటికే ఆ గ్రామంలో భూస్వామ్య వ్యతిరేక పోరాటం మొదలైంది. పోరాటాల పొత్తిళ్లలోనే పెరిగిన కా. ప్రకాష్ పాల బుగ్గల జీతగాడిగా రెక్కలు ముక్కలు చేసుకుంటూనే బాలల సంఘంలో చేరి విప్లవ జీవితానికి పునాది వేసుకున్నాడు. అక్షరం ముక్కకు నోచుకోకపోయినా ప్రపంచాన్ని చదవడం మొదలుపెట్టాడు. బాల్యంలోనే పగలు నాగలిపట్టి పొలం దున్నుతూ, రాత్రి బాంబులు పట్టుకొని దళానికి సెంట్రీ చేసేవాడు.

2001 జూన్‌లో తన 17వ ఏట గెరిల్లా దళంలో చేరి బందూకును అందుకున్నాడు. జిల్లాలోని అప్పర్ ప్లాట్, నల్లమల, పాన్‌గల్ దళాలలో చురుగ్గా, చొరవగా పని చేశాడు. క్రమంగా ఏసీ సభ్యుడిగా ఎదిగి 2004 చివర్లో మిడ్జిల్ దళ కమాండరయ్యాడు.

కమాండర్‌గా ఎదిగినా కా. ప్రకాష్ ముఖంలో పాలబుగ్గల పసితనం మాసిపోలేదు. కానీ యుద్ధ రంగంలో మాత్రం సుశిక్షితుడైన సైనికుడివలె ఉండేవాడు. కొల్హాపూర్ ఎం.ఎల్.ఎ.కు చెందిన ఇద్దరు గార్డులను, ప్రజాద్రోహి కల్వకోలుబద్దం శ్రీనును, అడ్డాకుల

ఎం.పి.పి.సీ, బాలానగర్‌లో కానిస్టేబుల్‌ను అంతమొందించంలో చురుగ్గా పాల్గొన్నాడు. శత్రువు పట్ల వర్గ కసితో రగిలిపోయే కా. ప్రకాష్ పేదల జీవితాలను మృదువుగా స్పృశించేవాడు.

ఈ పాలబుగ్గల జీతగాడు గెరిల్లా సైనికుడిగా ఎదగడం సహించలేని శత్రువు అతన్ని చంపడానికి కుట్ర పన్నాడు. మాజీ ఆర్గనైజర్ ముత్యం (సత్యనారాయణ)ను నల్లదండు ముఠాలో చేర్పించి అతడి ద్వారా కా. ప్రకాష్‌ను మోసపూరితంగా కబురు చేయించారు. ఈ ద్రోహి నల్లదండు ముఠాల్లో చేరిన విషయం తెలియని కా. ప్రకాష్ ముత్యంను కలవడానికి 2005, జూన్ 15న వెళ్లాడు. కామ్రేడ్ ప్రకాష్ దగ్గరికి రాగానే శత్రువు విదిల్చే ఎంగిలి మెతుకులకు ఆశపడ్డ ముత్యం కాల్చి చంపాడు.

అలా చిన్న వయసులోనే తన జీవితాన్ని ఆదర్శవంతం చేసుకున్న కా. ప్రకాష్ విప్లవాచరణ మనకు అనుసరణీయం. కా. ప్రకాష్ ఆశయాలను కొనసాగిద్దాం.

## కామ్రేడ్ సత్యం (కర్రెం నర్సప్ప)



మక్తల్ మండల కేంద్రంలో కా. నర్సప్ప(40) ఒక పేద దళిత కుటుంబంలో జన్మించాడు. గద్వాలలో డిగ్రీ వరకు చదివాడు. కా. నర్సప్ప విద్యార్థి దశలో వుండగా 1980ల దశకంలో వుధృతంగా సాగుతున్న విప్లవ రాజకీయాలతో ప్రభావితుడయ్యాడు. ఆర్.ఎస్.యు.లో భాగమై అనేక విద్యార్థి పోరాటాల్లో క్రియాశీలంగా పని చేశాడు. విద్యార్థులకు నాయకత్వం వహించి పోరాటాలు నడిపించాడు. 1988, 89ల ప్రాంతంలో సి.ఒ.గా బాధ్యతలు స్వీకరించి గద్వాల పట్టణోద్యమానికి నాయకత్వం వహించాడు. విద్యార్థి పోరాటాలు, హమాలీల కూలీరేట్ల పోరాటాలు వంటి అనేక పోరాటాలకు మార్గదర్శకత్వం నెరపి సమస్యల పరిష్కారానికి కృషి చేశాడు. కళాశాలల్లో విద్యార్థులపై దౌర్జన్యాలు సాగిస్తున్న ఎ.బి.వి.పి. గూండాల ఆటకట్టించాడు.

జిల్లా కార్యదర్శి, కా. సుదర్శన్ రెడ్డి ప్రమాదవశాత్తు అమరుడై జిల్లా ఉద్యమం కష్టాలనెదుర్కొంటున్న 1989, 90లలో కా. నర్సప్ప ఎంతో నిబ్బరంగా నిలబడి పట్టణోద్యమానికి నాయకత్వం వహించాడు. 1990ల వెసులుబాటు కాలంలో తిరిగి ఉధృతంగా సాగిన పోరాటాల్లో ప్రజలను విస్తృతంగా కదిలించాడు. పదులకొద్దీ పోరాటాలకు నాయకత్వం వహించాడు. సభలు నిర్వహించి విస్తృత రాజకీయ ప్రచారం సాగించాడు. గద్వాల చౌరస్తాలో కా. సుదర్శన్‌రెడ్డి స్థూప నిర్మాణంతోపాటు అనేకచోట్ల స్థూపాల నిర్మాణం చేయించాడు. పదులకొద్దీ ప్రజల సమస్యలను పరిష్కరించి ప్రజల్లో విస్తృత సంబంధాలు పెంపొందించాడు. ఎందరో యువకులను పార్టీలోకి రిక్రూట్ చేశాడు.

అనంతరం పెరిగిన నిర్బంధ కాలంలో పట్టణోద్యమం నుండి గ్రామీణ ప్రాంత ఉద్యమానికి బదిలీ అయ్యాడు. 1991లో అప్పర్ ప్లాట్ దళంలో సెల్ సభ్యుడుగా వుంటూ ఆర్.ఎస్.యు. బాధ్యతలు నిర్వహించాడు. 1992లో పాన్‌గల్ దళంలో డిప్యూటిగా, 1993లో అప్పర్ ప్లాట్ ఏరియా కమాండర్‌గా బాధ్యతుల నిర్వహించాడు. అనంతరం 1998 వరకు కల్వకుర్తి, సరళాసాగర్ ఏరియాలలో కమిటీ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించాడు. ఈ కాలంలో ఆయా ఏరియాల్లో అనేక రైతాంగ సమస్యలపై ప్రజలను కదిలించి పోరాటాలు నిర్వహించాడు. తీవ్రమైన కరువు సమస్యతో ఆకలికి అలమటించిపోతున్న ప్రజలను కదిలించి భూస్వాముల, షావుకార్ల ఇండ్లపై కరువు దాడులు నిర్వహించాడు. వెట్టిచాకిరికీ, కాంట్రాక్టర్ల దౌర్జన్యాలు, దాడులకు గురవుతున్న ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు వలస సమస్యపై పోరాటాలు నిర్వహించాడు. తలకొండపల్లి పోలీసు స్టేషన్‌పై రెయిడ్‌లో కా. సత్యం చురుకుగా పాల్గొన్నాడు. వనపర్తి దగ్గర్లోని గుంపుగట్టు వద్ద జరిగిన ఎన్‌కౌంటర్‌లో శత్రువును ధీటుగా ఎదుర్కొని దళాన్ని సురక్షితంగా రిట్రీట్ చేసుకొని వెళ్లాడు.

అనారోగ్య సమస్యతో కా. సత్యం దళంలో పని చేయలేనని పార్టీ ముందు ప్రతిపాదన పెట్టి బయట వైద్యుడుగా పని చేసుకుంటూ పార్టీతో సంబంధాలు కొనసాగిస్తుండగా కర్నూలులో అరెస్టయి రెండు సంవత్సరాలు జైలు జీవితం గడిపాడు. బెయిల్‌పై బయటికి వచ్చి, కొద్దికాలం తరువాత మళ్లీ పార్టీలోకి వచ్చి, దళాల్లో పనిచేయడానికి సిద్ధమై, 2004లో పానగల్ దళంలో భాగమయ్యాడు. అనంతరం పాన్‌గల్ ఏరియా కమిటీ కార్యదర్శి బాధ్యతలు స్వీకరించి శక్తిమేరకు పని చేశాడు. ఇదే కాలంలో శత్రు పాశవిక నిర్బంధానికి వ్యతిరేకంగా పార్టీ నిర్ణయంమేరకు మక్తల్ ఎం.ఎల్.ఎ. చిట్టెం నర్సిరెడ్డిని నిర్మూలించిన యాక్షన్ టీంకు నాయకత్వం వహించి, 2005 ఆగస్టు 15న యాక్షన్‌ను విజయవంతంగా నిర్వహించాడు. నర్సిరెడ్డి యాక్షన్‌కు నాయకత్వం వహించిన కా. సత్యంను ఎలాగైనా పట్టుకోవాలని శత్రువు అనేక పథకాలు పన్నాడు. అనేకసార్లు శత్రు పథకాలను వమ్ము చేస్తూ కా. సత్యం చాకచక్యంగా తప్పుకున్నాడు. సరళాసాగర్ ఎల్.ఒ.ఎస్. కమాండర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న క్రమంలో పార్టీ పనుల గురించి సానుభూతిపరుని వద్దకు వెళ్లగా,

శత్రువు పట్టుకుని జరిపిన బూటకపు ఎన్‌కౌంటర్‌లో 2006, ఫిబ్రవరి 6న కా. సత్యం అమరుడయ్యాడు.

కా. సత్యం పార్టీ పట్ల అచంచలమైన విశ్వాసం కలవాడు. వ్యక్తిగత సమస్యలతో దళ జీవితం నుండి బయటికి వెళ్లి తన బతుకు తాను కొనసాగించినా ఏనాడూ పార్టీని విడిచిపెట్టలేదు. ప్రజలకొరకు పని చేయటం అన్నింటి కంటే గొప్పదని భావించి భార్యా, బిడ్డల్ని కూడా విడిచిపెట్టి అజ్ఞాత జీవితాన్ని ఎంచుకున్నాడు. అంతిమశ్వాస వరకు పార్టీ అప్పగించిన బాధ్యతలను మొక్కవోని విశ్వాసంతో నిర్వర్తించాడు. పాలమూరు జిల్లా ఉద్యమంలో సుదీర్ఘ కాలం పనిచేసి, ఎంతో అనుభవం గడించిన వాడు కా. సత్యం. అటువంటి కామ్రేడ్‌ను కోల్పోవటం జిల్లా ఉద్యమానికి తీరని నష్టం. కా. సత్యంలోని పట్టుదల, దృఢదీక్ష, పార్టీపట్ల, పీడిత ప్రజలపట్ల అచంచలమైన విశ్వాసం మనందరికీ ఆదర్శం. కా. సత్యం (నర్సప్ప) ఆదర్శాలను పుణికిపుచ్చుకుని, ఆయన ఆశయ సాధనకై పునరంకితమవుదాం.

## కామ్రేడ్ అమరనాథ్ రెడ్డి

ఆత్మకూరు మండలం దాసర్లపల్లి స్వగ్రామం. పార్టీకి బలమైన సానుభూతిపరుడు. శత్రువు అమరనాథ్ రెడ్డి(35)ని అరెస్టు చేసి తన కోసం వచ్చిన పాన్‌గల్ ఏరియా కమిటీ కార్యదర్శి కా. సత్యం (నర్సప్ప)ను కూడా పట్టుకుని ఇద్దరినీ ఒకేసారి 2006 ఫిబ్రవరి 6న బూటకపు ఎదురుకాల్పులపేర హత్య చేశాడు. కామ్రేడ్ అమరనాథ్ రెడ్డి ఉన్నత మధ్య తరగతికి చెందినవాడైనప్పటికి పార్టీకి సానుభూతిపరునిగా తన సహాయ సహకారాలు అందించాడు.

## కామ్రేడ్ గుర్రం వరప్రసాద్ శెట్టి, కా. శ్రీశైలం,

2006 మే నెలలో పి.ఎల్.జి.ఎ. బలగాలు కొండవాగుల గ్రామంలో హెడ్‌కానిస్టేబుల్‌ను కాల్చి చంపాయి. దీనితో పిచ్చెత్తిన శత్రువు సంఘటనతో ఎటువంటి సంబంధంలేని సానుభూతిపరుల ఇండ్లమీదపడి రాత్రిపూట కిడ్నాపు చేసి ఎత్తుకుపోయి అనంతరం బాణాల గ్రామం వద్ద కాల్చిచంపాడు.

కామ్రేడ్ గుర్రం వరప్రాసద్‌శెట్టి(40) నాగర్ కర్నూల్ మండలానికి చెందినవాడు. పార్టీకి బలమైన సానుభూతిపరుడు. జిల్లా వికలాంగుల సంఘంలో ముఖ్యపాత్ర పోషిస్తున్న ఉద్యమకారుడు. గతంలో ఒకసారి వరప్రసాద్ శెట్టిని పోలీసులు అరెస్టు చేసినపుడు నన్నుకాదు అరెస్టు చేయాల్సింది, నక్సలైట్లను చర్చల సందర్భంగా మంజీరా అతిథి గృహంలో వుంచి అన్నం పెట్టిన వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిని మొదట అరెస్టు చేయమని పోలీసులను నిలదీసి మాట్లాడాడు. ఇందుకు కక్షగట్టిన పోలీసులు అవకాశం ఎప్పుడు దొరుకుతుందా అని ఎదురుచూస్తూ రాత్రికి రాత్రి కిడ్నాపు చేసి పాశవికంగా హత్య చేశారు. కా. వరప్రసాద్ శెట్టి వికలాంగుల ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించి, వికలాంగుల సమస్యలపై వారిని ఐక్యం చేసి, పోరాటాలు నిర్వహించాడు.

కా. శ్రీశైలం(35) అచ్చంపేట మండలం లింగోటం గ్రామస్థుడు. సాధారణ సానుభూతిపరుడు. నక్సలైట్ సానుభూతిపరులు బయట ఎవరూ వుండకూడదనే దుర్మార్గపు ఆలోచనతోనే శత్రువు అనేక సందర్భాల్లో కిరాతకమైన హత్యలకు పాల్పడ్డాడు. ఇందులో భాగంగానే కా. శ్రీశైలంను నల్లదండు ముఠా ద్వారా ఇంట్లో నుంచి కిడ్నాపు చేసి ఎత్తుకుపోయి హత్యగావించాడు.

## సంగడి గుండాల అమరులు

*కృష్ణా రివర్ బెల్ట్ మత్స్యకారులను, నల్లమల ఆదివాసులను పోరాటాల్లో సంఘటితం చేస్తూ, జిల్లా ఉద్యమానికి వెన్ను దన్నుగా వున్న నల్లమల దళాన్ని దెబ్బతీయడానికి శత్రువు అనేక ఎత్తుగడలు, పథకాలు పన్నాడు. పదుల సంఖ్యలో కూంబింగ్ కాంప్యెయిన్‌లు చేపట్టి నల్లమల అడవిని, కృష్ణానదీ తీరాన్ని జల్లెడపట్టాడు. ఈ క్రమంలో సంగడిగుండాల అనే గూడెం దగ్గర్లో మకాం వేసిన దళం ప్రజల్ని కలవడానికి దళసభ్యుడ్ని గూడెంలోకి పంపగా, గూడెం పరిసరాల్లో పొంచివున్న శత్రువు దళ సభ్యుడిని పట్టుకుని మకాం తెలుసుకుని దళంపై సర్‌ప్రైజ్ దాడి చేశాడు. వందలాది బలగాలతో శత్రువు జరిపిన మూకుమ్మడి దాడిని ఎదుర్కొని వీరోచితంగా పోరాడుతూ 2006 జూన్ 27న నల్లమల దళకమాండర్ కా. మహేష్ (మిద్దె మద్దిలేటి), డిప్యూటి కమాండర్ కా. స్వరూప (పద్మ), ఎ.సి.సభ్యురాలు కా. ఇందిర(సుక్కమ్మ), దళసభ్యులు కామ్రేడ్స్ మాధవి, గంగమ్మ, లింగమ్మ, కోటమ్మ, శివుడులు అమరులయ్యారు.*

## కామ్రేడ్ మహేష్ (మిద్దె మద్దిలేటి)

కామ్రేడ్ మహేష్(23) కొల్లాపూర్ మండలం కృష్ణానది తీరంలోని శ్రీశైలం నిర్వాసిత గ్రామమైన సోమశిల (ఎస్.పి. పరదేశినాయుడుతో పాటు మరో 11 మంది పోలీసులు ఆంబుష్‌లో మట్టికరిచిన గ్రామం)లో పేద కుటుంబంలో పుట్టాడు. కోడేరు మండల కేంద్రంలో 9వ తరగతి చదువుతున్న నాటినుండే రాడికల్ విద్యార్థి సంఘ యూనిట్‌లో భాగం అయ్యాడు. ఆ తర్వాత నల్గొండ జిల్లా ఇబ్రహీం పట్నంలో ఇంటర్మీడియట్ చదవడానికి వెళ్లి అక్కడ విద్యార్థి ఉద్యమానికి పరిచయమై జిల్లా ఆర్.ఎస్.యు. యూనిట్‌లో సభ్యుడుగా బాధ్యతలు నిర్వహించాడు. పేదరికం వల్ల చదువును

కొనసాగించలేక కొద్ది కాలానికే స్వగ్రామం చేరి చేపల వేటలో జీవనం సాగిస్తూ పార్టీ సంబంధాలు దొరికించుకున్నాడు. పార్టీ పిలుపుమేరకు 2002 మేలో పూర్తికాలం కార్యకర్తగా కృష్ణా రివర్ బెల్ట్ దళంలో సభ్యుడయ్యాడు.



కృష్ణా నదీ తీరగ్రామం కావటంతో మహేష్ కుటుంబానికి మొదటి నుండి చేపల వేట (మత్స్యకార వృత్తి) ప్రధాన జీవనాధారంగా వుండేది. తాను పూర్తికాలం వచ్చిన తర్వాత కూడా అదే మత్స్యకారుల్లో పని ప్రారంభించినందువల్ల మత్స్యకారుల్లో ఎంతో ఆదరాభిమానాలు చూరగొన్నాడు. మత్స్యకారుల సమస్యలు గుర్తించి పరిష్కరించడంలో, చేపల దళారుల మెడలు వంచి రేట్లు పెంచటంలో దిట్టగా పేరు పొందాడు. కృష్ణా రివర్ బెల్ట్ ఏరియాలోని నదీ తీరంలో, మత్స్యకారుల్లో మహేష్ అంటే తెలియని వారుండరు. తర్వాత కాలంలో కృష్ణా రివర్ బెల్ట్, నల్లమల దళాలను ఒక్కటిగా చేసిన సందర్భంగా అప్పటికే ఎదిగివచ్చిన కా. మహేష్ కమాండర్‌గా బాధ్యతలు చేపట్టాడు. అనతికాలంలోనే నల్లమలలోని ఆదివాసుల్లో కలగలిసిపోయి వారి సమస్యలపై మంచి అనుభవాన్ని సంపాదించాడు. ఆదివాసులను సాధారణ జీవితం నుండి విప్లవకారులుగా మలచడానికి కృషి సాగించి రిక్రూట్‌మెంట్‌ను పెంచాడు. విద్యుత్ సౌకర్యం లేక చీకట్లో మగ్గుతున్న వటువర్లపల్లి గ్రామానికి కరెంటు సౌకర్యం కావాలని 2004లో మూడు గ్రామాల (వటువర్లపల్లి, సార్లపల్లి, కుడిచింతలబయలు) ప్రజలను సంఘటితం చేసి గ్రామం నుండి జిల్లా కేంద్రం వరకు పాదయాత్రతో కదిలించాడు. దీంతో అధికారులు దిగివచ్చి తప్పని పరిస్థితిలో కొన్ని డిమాండ్లు పరిష్కరించారు. అటు మత్స్యకారులను ఇటు నల్లమల ఆదివాసులను పోరాట రంగంలోకి దింపిన నల్లమల దళాన్ని, మహేష్‌ను దెబ్బతీయడానికి శత్రువు తీవ్ర ప్రయత్నాలు సాగించాడు. వందల బలగాలతో నల్లమల అడవిని, కృష్ణానది తీరాన్ని జల్లెడ పట్టాడు. ఈ ప్రయత్నాలు ఫలించక కా. మహేష్‌ను లొంగదీయాలని కుటుంబాన్ని తీవ్ర నిర్బంధానికి గురిచేశాడు. శత్రువు పన్నిన ఇలాంటి పథకాలన్నింటిని వమ్ముచేసి కా. మహేష్ దృఢంగా నిలబడ్డాడు. వందలాది బలగాలతో 2006, జూన్ 27న శత్రువు జరిపిన మూకుమ్మడి దాడిలో కా. మహేష్ వీరయోధ కమాండర్‌గా దళానికి కాషన్ ఇస్తూ శత్రువుతో వీరోచితంగా పోరాడుతూ అమరుడయ్యాడు.

కామ్రేడ్ మహేష్ మంచి క్రమశిక్షణ, నిబద్ధతతో బాధ్యతలను నిర్వర్తించేవాడు. కా. మహేష్‌లోని ప్రజల్లోకి చొచ్చుకుపోయే చొరవ, దృఢదీక్ష, పోరాటతత్వం మనకెంతో ఆదర్శం. కా. మహేష్ ఆదర్శాలను, పోరాటతత్వాన్ని అందిపుచ్చుకుని నూతన సమాజ నిర్మాణానికై అమరుల స్వప్నాలను సాకారం చేయడానికి, వారి ఆశయ సాధనలో దృఢంగా పోరాడుతూ ఘనంగా నివాళులర్పిద్దాం.

## కామ్రేడ్ ఇందిర (సుక్కమ్మ)



నల్గొండ జిల్లా చందంపేట మండలం పెద్దెముల గ్రామంలో మధ్య తరగతి కుటుంబంలో కామ్రేడ్ ఇందిర(20) జన్మించింది. 2002లో పూర్తికాలం కార్యకర్తగా దక్షిణ తెలంగాణ ప్లాటూన్‌లో చేరింది. 2003 చివరలో నల్లమల డివిజన్ ఉద్యమానికి బదిలీ అయింది. అక్కడ ఆర్గనైజర్‌గా మంచి అనుభవాన్ని సంపాదించింది. 2005లో ఎ.సి. సభ్యురాలుగా ప్రమోట్ అయి 1+1 సెంటర్‌లో పని చేసింది. 2006 జూలైలో మహబూబ్‌నగర్ జిల్లా ఉద్యమానికి బదిలీ అయింది. తను పని చేయవలసిన ఏరియా నిర్ణయం జరగకముందే సంగడిగుండాల ఎన్‌కౌంటర్లో అమరురాలైంది.

కామ్రేడ్ ఇందిర చాలా సాదాసీదాగా ఎదిగిన విప్లవ కార్యకర్త. ప్రజలతో, తోటి సభ్యులతో చాలా కలుపు గోలుగా వుంటూ తను చేయగలిగిన సహాయ సహకారాలను అందించే స్వభావం కలిగినది. ఎంతో సౌమ్యంగా, ఎటువంటి వత్తిడిలోను, నిర్బంధ పరిస్థితిలోను నిబ్బరంగా వుండేది. చిన్నతనం నుండి శ్రమచేసి వుండటంవల్ల ఎటువంటి పనులు అప్పగించినా నెరవేర్చగలిగేది. నిరక్షరాస్యురాలుగా, శ్రామిక కుటుంబం నుంచి వచ్చి విప్లవ రాజకీయాలను ఆకళింపు చేసుకుంటూ, ఒక మంచి విప్లవ కార్యకర్తగా ఎదుగుతున్న క్రమంలోనే కా. ఇందిరను కోల్పోవటం ఎంతో బాధాకరం. కామ్రేడ్ ఇందిరలోని నిబ్బరత, సహాయతత్వం, చొరవను మనం ఆదర్శంగా తీసుకుని ఆ కామ్రేడ్ ఆశయ సాధనలో దృఢంగా ముందుకు సాగడమే కామ్రేడ్ ఇందిరకు మనమందించే ఘనమైన నివాళి.

## కామ్రేడ్ స్వరూప (పద్మ)

కల్వకుర్తి మండలం, పంజుగుల గ్రామ పేదింటి పోరు పుత్రిక కామ్రేడ్ పద్మ. చిన్నతనం నుండి వ్యవసాయ కూలీగా, మేకలకాపరిగా జీవించిన పద్మపై గ్రామీణోద్యమ ప్రభావం

ఎంతగానో వుంది. జీవితాన్ని పంచుకున్న సహచరుడు విప్లవ భావాలు కలవాడవటంతో తానూ విప్లవ రాజకీయాలు వంటబట్టించుకుంది. ఈ క్రమంలో వారి దాంపత్య జీవితంలో ఒక బిడ్డ పురుడు పోసుకుంది. అయినప్పటికీ విప్లవాచరణలో కొనసాగాలనే వారిరువురి ఆలోచనకు ఇవేవి అడ్డుకాలేదు. 6 నెలల పసి పాపను కుటుంబ సభ్యులకు అప్పగించి, బాలింత దేహంతో బిడ్డకు వీడ్కోలు పలికి సహచరునితో కలిసి పోరుబాట పట్టింది. గెరిల్లాలతో కలిసి నడక సాగించింది. ఇక ఆనడకకు విరామం లేదు. పాలకోసం బిడ్డ ఏడ్చే తలపులతో చలించలేదు. కరకురాళ్ళ బాటలపై సాగిపోతూ, గండ శిలలపై విశ్రమిస్తూ, దొరికిన దానితో కడుపు నింపుకుంటూ, నల్లవాగు నీళ్లతో గొంతు తడుపుకుంటూ, నల్లమల అడవినంతా కలియతిరిగింది. ఆదివాసులకు స్వరూపగా పరిచయమైంది.

శత్రు దాడులకు వెరవలేదు. అధ్యయనం చేయటం, ఆయుధం పేల్చటం, రాజ్యాధికార లక్ష్యం తదితరమైనవన్నీ నేర్చింది. సాధారణ గృహిణి జీవితం నుండి ప్రజలకు గురువుగా ఎదిగింది. నల్లమల దళం డిప్యూటి కమాండర్‌గా బాధ్యతలు అందుకున్నది. అప్పర్‌ప్లాట్, రివర్‌బెల్ట్, నల్లమల ప్రజలకు చిరపరిచితురాలైంది. ఆదర్శ గెరిల్లాగా నిలిచింది. పురిటివాసన వీడకుండానే వీడ్కోలు పలికిన బిడ్డ కోసం ఏనాడు ఆరాటపడింది లేదు. ప్రజల్లో తన బిడ్డను చూసుకుంది. అంతగా ప్రజల సేవలో లీనమైంది. విప్లవాచరణ, ప్రజాయుద్ధం అమాయకురాలైన ఒక మామూలు గృహిణిని కూడా కఠోరమైన జీవితాన్ని సాగించే గెరిల్లాగా ఎలా మార్చగలుగుతుందనేదానికి కా. స్వరూపనే నిదర్శనం.

సంగడిగుండాల ఎన్‌కౌంటర్‌కు ముందు కామ్రేడ్ స్వరూప రక్తపెంజర కాటుకు గురై తీవ్ర అస్వస్థతతో రెండు రోజులుగా కళ్లు తెరవని స్థితిలో వుంది. గెరిల్లాగా ఇలాంటి విష సర్పాల, అడవిలోని క్రూర మృగాల బారినుండి ఎన్నోసార్లు తప్పించుకుంది. కాని మాటుగాసి కాటువేసే కోబ్రాలను తయారు చేసిన పాలకవర్గాల కావలిగాసే రక్తం రుచిమరిగిన బూడిద కుక్కల రూపంలోని మృత్యువును పసిగట్టలేకపోయింది. తీవ్ర అస్వస్థతలో వున్న కా. స్వరూప 2006 జూన్ 27న శత్రు మూకుమ్మడి సర్‌ప్రైజ్ దాడిలో అసువులుబాసింది.

తమ బిడ్డల్ని ప్రజాయుద్ధానికి అర్పించిన వీరమాతలెందరో వున్నారుగాని, పొత్తిళ్ల పసిబిడ్డలను వదిలి తమ జీవితాలను ప్రజాయుద్ధానికి అర్పించిన పంచాది నిర్మల, పంజుగుల స్వరూప లాంటి వీర వనితలు అరుదు. కా. స్వరూప ప్రజలకు పంచిన ప్రేమాభిమానాలు, ఆమె విప్లవతత్వం, దృఢదీక్ష మనకెల్లప్పుడూ ఆదర్శం. కా. స్వరూప విప్లవాదర్శాలను తుదకంటా కొనసాగిస్తామని పిడికిలి బిగించి శపథం చేద్దాం.

## కామ్రేడ్ మాధవి

ఉప్పునుంతల మండలం ఆవులోనిబాయి స్వగ్రామం. పుట్టినప్పుడే తల్లిని వదలి తండ్రి మరో పెండ్లి చేసుకోగా కామ్రేడ్ మాధవి(20) తల్లివద్దనే పెరిగి, 7వ తరగతి వరకు చదువుకుంది. పెద్దదైన తర్వాత టైలరింగ్ నేర్చుకుని కుటుంబ పోషణలో తల్లికి చేదోడు వాదోడుగా వుండేది. తాను ప్రేమించిన వ్యక్తి విప్లవోద్యమంలోకి పూర్తికాలం సభ్యుడుగా రావటంతో తను కూడా పార్టీలో పని చేయాలని నిర్ణయించుకుంది. పూర్తికాలం కార్యకర్తగా వచ్చి పార్టీ సభ్యత్వాన్ని పొందింది. శారీరకంగా బలహీనంగా వున్న కా. మాధవికి మరో రంగంలో బాధ్యతలు ఇవ్వాలని నిర్ణయించి, ఆ పని అప్పగించేలోపే సంగడిగుండాల ఎన్‌కౌంటర్లో అమరురాలైంది.

ఇంటి దగ్గరే చదువుకుని వుండటంవల్ల పార్టీ రాజకీయాలను త్వరగా అర్థం చేసుకోవడంలో చొరవ చూపించేది. అనారోగ్యాన్ని అధిగమించి ప్రజలకొరకు పని చేయాలనే కా. మాధవిలోని పట్టుదల మనకెంతైనా ఆదర్శం.

## కామ్రేడ్స్ గంగమ్మ, లింగమ్మ, కోటమ్మ, శివుడు

వీరంతా నల్లమల దళం పరిధిలోని ఆదివాసీ గూడేల నుండి రిక్రూటైన ఆదివాసీ కామ్రేడ్స్. తమ తమ గూడేలలో వుంటూ చిన్నతనం నుండి పార్టీ పనులను చేస్తూ క్రమంగా పార్టీ రాజకీయాల ప్రభావంతో కొత్తగా రిక్రూట్ అయినవారు. ఇంకా ఏయే దళాల్లో పని చేయించాలనేది నిర్దిష్టంగా నిర్ణయం జరగకముందే దళంవెంట తిరుగుతున్న క్రమంలో సంగడిగుండాల ఎన్‌కౌంటర్లో అమరులైన యువ కామ్రేడ్స్ వీరు.

## కామ్రేడ్ రాజు (కిరణ్)

అప్పర్‌ప్లాట్ ఏరియాలోని అమ్రాబాద్ మండలం కుమ్మరోనిపల్లె గ్రామంలో నిరుపేద కుటుంబంలో పుట్టాడు. చిన్నతనంలోనే తల్లిని కోల్పోయిన రాజు(20) తన చెల్లిలో తల్లిని చూసుకున్నాడు. ఇద్దరినీ తండ్రి పెంచి పెద్ద చేశాడు. పేద కుటుంబంలో పుట్టినా కష్టపడి ఇంటర్మీడియట్ వరకు చదివాడు. ప్రభుత్వంతో చర్చల సందర్భంగా విస్తృతంగా జరిగిన పార్టీ రాజకీయాల ప్రచార ప్రభావంతో వుత్తేజితుడై పూర్తికాలం పని చేయడానికి వచ్చాడు. పోరాట ప్రాంతంలో పుట్టి పెరిగినందున అంతో ఇంతో విప్లవ రాజకీయాలతో పరిచయం వుంది. సమాజంలోని ప్రజల బాధలపట్ల అవగాహన కలిగి వుండేవాడు.

పూర్తికాలం పని చేయడానికి వచ్చిన తర్వాత కా. రాజుకున్న సమర్థతల రీత్యా ప్రజా సంఘాల బాధ్యత అప్పగించటం జరిగింది. జిల్లా రైతుకూలి సంఘం కార్యదర్శిగా ఎన్నికయ్యాడు. చర్చల కాలమంతా రైతాంగ, విద్యార్థి సమస్యలపై అచ్చంపేట ప్రాంతంలో ప్రచార క్యాంపెయిన్ నిర్వహించాడు. రైతాంగంలోని విస్తృత కదలికను దృష్టిలో వుంచుకుని అచ్చంపేటలో ధర్నాకు పిలుపునివ్వగా వేల సంఖ్యలో కదిలిన రైతాంగాన్ని చూసి శత్రువు బెంబేలెత్తిపోయాడు. ధర్నాను భగ్నంచేసి, కామ్రేడ్ రాజును అరెస్ట్ చేయాలని చూసిన శత్రువు ధర్నాను భగ్నం చేయగలిగాడు. కానీ కా. రాజు శత్రువు కళ్లముందే ప్రజల మధ్యన తిరుగుతూ తప్పించుకున్నాడు. ఆ తర్వాత తీవ్రమైన నిర్బంధం రీత్యా దళంలోకి వచ్చాడు. ప్లాటూన్ నిర్మాణం జరగ్గా అందులో సభ్యుడిగా చేరి, తర్వాత సెక్షన్ డిప్యూటిగా ఎదిగాడు. మిలిటరీ చర్యల్లో, శత్రువుతో పోరాటంలో చాలా చురుకుగా వుండేవాడు. ప్రజలకు రాజకీయాలు బోధించటంలో ఎంతో చొరవ చూపేవాడు. కా. రాజులో మంచి ఆర్గనైజర్ లక్షణాలు వున్నందువల్ల మైదాన ప్రాంతమైన కల్వకుర్తి ఏరియాకు పంపటం జరిగింది. అక్కడ మరో ఆర్గనైజర్‌తో కలిసి తిరుగుతూ ప్రజలతో పరిచయాలు పెంచుకుంటున్న క్రమంలో లింగస్వామిపల్లె గ్రామంలో వుండగా శత్రువు గ్రామాన్ని చుట్టుముట్టాడు. ఇది తెలియని కామ్రేడ్స్ రాజు, అతనితో వున్న కామ్రేడ్ కలిసి గ్రామంలో పని చూసుకుని బయటకు వెళుతుండగా శత్రువు ఎదురుపడ్డాడు. ఒక గ్రేహౌండ్స్ పోలీసు ఒకడు ఎదురుగా వచ్చి కా. రాజును పట్టుకుని ప్రశ్నిస్తుండగా వెంటనే తన బొడ్లో వున్న తపంచా తీసి వాడి పొట్టలో కాల్చాడు. పోలీసు అక్కడికక్కడే చావగా, మిగతా వాళ్లంతా చుట్టుముట్టి జరిపిన కాల్పుల్లో కా. రాజు అమరుడయ్యాడు.

కామ్రేడ్ రాజు విప్లవాన్ని, ప్రజలను ఎంతగా ప్రేమించేవాడో తోబుట్టు చెల్లిపై కూడా అంతగా మమతానురాగాలు కనబరిచేవాడు. చెల్లిని ఒక్కసారి చూడాలన్న కోరిక తీరకుండానే నమ్మిన ఆశయం కోసం ప్రాణాలర్పించిన ప్రజాయుద్ధ వీరుడు. కా. రాజులోని అధ్యయనాసక్తి, విప్లవ రాజకీయాల బోధనాసక్తి, ఆర్గనైజేషన్, మిలటరీ చొరవ మనకెంతో ఆదర్శం.

## కామ్రేడ్ అరుణ్ (అల్లాజి)

అమ్రాబాద్ మండలం వటువర్లపల్లి పంచాయితీ పరిధిలోని కుడిచింతబయలు గ్రామంలోని మధ్యతరగతి కుటుంబంలో కామ్రేడ్ అరుణ్(22) పుట్టాడు. ఇంటర్మీడియట్ వరకు చదువుకున్నాడు. దళంతో నిరంతరం సంబంధాలు కొనసాగుతూండే అటవీ ప్రాంతంలోని గ్రామం కావటంతో, సంఘ సంబంధాల ద్వారా దళానికి పరిచయమై అనతి కాలంలోనే పూర్తికాలం పని చేయడానికి నిర్ణయించుకున్నాడు. అయినప్పటికీ ప్రభుత్వంతో చర్చల సమయంలో విస్తృత ప్రజా సంబంధాలు నెలకొల్పడానికి పూర్తికాలం కార్యకర్తగా గ్రామంలోనే వుంటూ జిల్లా విప్లవ రైతుకూలి సంఘంలో ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వర్తించాడు. ఆ కాలమంతా తనకు కేటాయించిన ప్రాంతంలో విస్తృతంగా విప్లవ రాజకీయాల ప్రచారం గావిస్తూ రైతాంగ సమస్యలపై ప్రజల్ని పోరాటాల్లో కదిలించాడు. వటువర్లపల్లి, కుడిచింతబయలు, సార్లపల్లి గ్రామాలు కరెంటు వెలుతురులేక చీకట్లో మగ్గుతుంటే ప్రజల్ని కూడగట్టి, పోరాట కమిటీ ఏర్పరచి గ్రామం నుండి జిల్లా కేంద్రం వరకు ప్రజలను పెద్దయెత్తున కదిలించి మూడు రోజులు పాదయాత్ర నిర్వహించాడు. అధికారులు దిగివచ్చి డిమాండ్లు ఒప్పుకునే వరకు పోరాటం నడిపించాడు.

2005లో చర్చల అనంతరం పెరిగిన నిర్బంధం రీత్యా దళంలోకి వచ్చి మొదట నల్లమల దళసభ్యుడిగా పని చేసి, తర్వాత ప్లాటూన్ సెక్షన్ డిప్యూటి కమాండర్‌గా ఎదిగాడు. చాలా తక్కువ కాలంలోనే మంచి రాజకీయ పరిణతి సంపాదించాడు. రాజకీయ చర్చల్లో చురుగ్గా పాల్గొనేవాడు. మిలిటరీ నైపుణ్యం కూడా సాధించి శత్రువుతో జరిగిన జంగిరెడ్డిపల్లి, ఈర్లపెంట, ఉడిమిళ్ల ఎన్‌కౌంటర్లలో నిబ్బరంగా పోరాడాడు. కొల్లాపూర్ మండలంలోని జావాయిపల్లి వద్ద సింగిల్ టార్గెట్ అయిన పోలీసు కానిస్టేబుల్‌ను నిర్మూలించడంలో చురుకైన పాత్ర నిర్వహించాడు. తక్కువగా మాట్లాడుతూనే ఎక్కువగా కామ్రేడ్స్‌ను ఆకట్టుకునేవాడు. పత్రికా ప్రకటన అందించి రావడానికి శ్రీశైలం వెళ్లిన కా. అరుణ్‌ను శత్రువు పాతాళగంగ స్నానఘట్టం వద్ద 2006 జూన్ 25న అరెస్టు చేసి జూలై 6న బూటకపు ఎన్‌కౌంటర్లో కిరాతకంగా హత్య చేశాడు.

ఎన్నో మంచి లక్షణాలున్న కా. అరుణ్ త్వరగా నాయకత్వంలోకి ఎదుగుతున్న క్రమంలో అమరుడు కావటం తీవ్రమైన బాధాకరం. 12 రోజులపాటు శత్రువు తన అదుపులో వుంచుకుని అనేక చిత్రహింసలకు గురిచేసినా పార్టీ రహస్యాలు ఒక్కటి కూడా శత్రువు రాబట్టుకోలేపోయాడు. కా. అరుణ్‌లోని విప్లవ దృఢత్వం ముందు ఓడిపోయిన శత్రువు పిరికిపందలా హత్యగావించాడు. కా. అరుణ్ స్ఫూర్తితో విప్లవకర యువతరం పెల్లుబికి వస్తూనే వుంటుంది. వేన వేల అరుణోదయాలు ప్రజాయుద్ధానికి కొత్త వెలుగులు పంచుతూనే వుంటాయి. కా. అరుణ్ (అల్లాజి) దృఢదీక్ష, పట్టుదల, ధైర్యసాహసాలు ఆదర్శంగా, ఆయన స్వప్నాలను సాకారం చేసేందుకు పిడికిలి బిగించి ఆయుధమెత్తి ముందుకుసాగుదాం.

## కామ్రేడ్ సలీం (శ్రీను)

అచ్చంపేట మండలం బొమ్మనపల్లి గ్రామంలోని నిరుపేద కుటుంబంలో జన్మించాడు. పసితనంలోనే తల్లిని కోల్పోయిన శ్రీను(20), అతడి తోబుట్టువుల్ని తండ్రి వదిలేసి మరో పెండ్లి చేసుకున్నాడు. అనాథలైన ఆ పిల్లలు తల్లిని కన్న వృద్ధులైన తాత, అమ్మమ్మల దగ్గరకు చేరారు. పూటగడవని స్థితిలో పెరిగారు. పెద్దవాడైన కా. శ్రీను ఆడిపాడే వయసులోనే గొర్ల కాపరిగా కుదిరాడు. ఆనాటి నుండి ఈ అనాథ బాలుడి కష్టాలు మరీ ఎక్కువయ్యాయి. యజమాని వేధింపులకు తాళలేక పారిపోయినా తిరిగి పట్టుకొచ్చి కొట్టి గొర్లకాపరిగా వుంచారు. ఒక్క మాటలో కామ్రేడ్ శ్రీను 'పాల బుగ్గల జీతగాడు'గా జీవితాన్ని సాగించాడు. మేత కోసం గొర్రెల మందలు ఏ దేశం పోతే తానూ వాటివెంట కాళ్లీడ్చుకుంటూ, పాలబుగ్గల వెంట కన్నీరు కార్చుతూ తోటి కాపరులతో తిరిగేవాడు. పాల బుగ్గలపై కన్నీటి చారలతోనే ఒకనాడు దళానికి ఎదురుపడ్డాడు. తన జీవిత గాథను గెరిల్లాల ముందు విప్పిచెప్పాడు. ఎటుపోతుందో తెలియని తన ఎడారి బతుకుకంటే, తనలాంటి బతుకుల్ని మార్చడానికి ఎండనక వాననక తనలాగే బతుకుతున్న గెరిల్లాల జీవితమే అన్ని విధాలుగా మేలనుకున్నాడు. రెండవసారి దళం కలిసిన వెంటనే ఏడుస్తూ వెంటబడి వచ్చేశాడు. వయసు 16 సంవత్సరాలైనా చిన్నప్పటి నుండి ఆలనా పాలనలేక, కడుపునిండా తిండిలేక ఎదుగుదలలేని శరీరంతో 12 సంవత్సరాల పిల్లవాడుగా కన్పించేవాడు.

కా. సలీం కష్టాలకు చలించిపోయిన గెరిల్లాలు చిన్నవాడని తిరిగి పంపకుండా తమతోనే వుంచుకున్నారు. దళం వెంట ఆడుతూ పాడుతూ తిరిగేవాడు. దళం నిర్వహించే సంఘ సమావేశాల వద్ద, బహిరంగ సభల వద్ద, క్లాసుల వద్ద నాయకత్వం, క్యాడర్ ఉపయోగించే రాజకీయ పదజాలాన్ని, ఎడ్యుకేషన్‌ను బాగా వంటపట్టించుకునేవాడు. అదే పదాలను తిరిగి ఉపయోగిస్తూ దళంలోని కామ్రేడ్స్‌ను ఆశ్చర్యపరిచేవాడు. చాలా కృషితో తక్కువ కాలంలో చదువు నేర్చుకున్నాడు. దళ జీవితానికి త్వరలోనే అలవాటుపడ్డాడు. సహజంగానే గ్రహణ శక్తి, జ్ఞాపక శక్తి ఎక్కువగా వుండటం వల్ల పార్టీ రాజకీయాల పట్ల జ్ఞానం పెరిగింది. సరైన ఆహారం, మానసిక ప్రశాంతత లభించడంతో శారీరకంగా ఎదిగాడు. దళ సభ్యుడికి వుండవలసిన అర్హతలు సంతరించుకుని పూర్తికాలం కార్యకర్తగా దళాలలో బాధ్యతలు నిర్వర్తించాడు. అచ్చంపేట, తెల్కపల్లి దళాలలో చురుకైన పాత్ర పోషిస్తూ దళాలను ఏ సమయంలోనైనా, ఎక్కడికైనా నడిపించగల చోదకుడయ్యాడు.

దళాలకు ఆధారపడదగిన వాడుగా అభివృద్ధి అయ్యాడు. పార్టీకి కోలుకోలేని నష్టం కలిగించడానికి శత్రువు తయారుచేసిన కోవర్టు వెంకటేష్ (ట్రైలర్)ను పసిగట్టి ఇంటరాగేషన్ చేయగా, తను ఎలాగూ చచ్చేవాడే కాబట్టి చస్తూ కూడా ఎంతో కొంత నష్టం చేయాలని, ఇంకొందరిపై అనుమానాలు సృష్టించే కుటిల ఎత్తుగడతో ఆ కోవర్టు కా. సలీం పేరుకూడా చెప్పాడు. ఇందులోని అనుమానాలను నివృత్తి చేసుకుని అది కేవలం కోవర్టు వెంకటేష్ కుట్రేనని, సలీంను బాధపడవద్దని నాయకత్వం అర్థం చేయించగా కా. సలీం దీన్ని సరైన తీరులో అర్థం చేసుకున్నాడు. పార్టీ పద్ధతులను తు.చ తప్పకుండా పాటిస్తూ పార్టీకి, ప్రజలకు మరింత విశ్వాసపాత్రుడుగా తయారయ్యాడు.

కా. సలీంలో పెరిగిన రాజకీయ చైతన్యం వల్ల ఎ.సి. సభ్యుడుగా ఎదిగాడు. 2005లో తెల్కపల్లి ఆర్గనైజర్‌గా బాధ్యతలు స్వీకరించి మంచి ఆర్గనైజర్‌గా ప్రజల్లో కలిసిపోయి, చొరవతో విస్తృత ప్రజాసంబంధాలు నెలకొల్పాడు. 2006 జూలైలో ముక్కిడి గుండం గ్రామానికి ఐదుగురు సభ్యుల టీంతో వెళ్లి తిరిగి వస్తుండగా పోలీసులతో జరిగిన ఎదురుకాల్పుల్లో కా. శ్రీను (సలీం) అమరుడయ్యాడు.

ఒక పాలబుగ్గల జీతగాడైన గొర్లకాపరి ప్రజలకు నాయకుడుగా ఎదగటం ఎంత ఆశ్చర్యం. ప్రజాయుద్ధం అనాథలను కూడా విప్లవయోధులుగా మార్చగలదు. అదే విప్లవానికున్న శక్తి. కా. శ్రీను (సలీం) జీవితం పీడిత ప్రజానీకానికి స్ఫూర్తిదాయకం.

సంపదనంతా దోచుకుబతికే దోపిడి దొంగల
ధరాధినాథుల ధ్వంసం చేయగ
అనాథలంతా దండుగ వస్తున్నారదిగో...
ఆ దండును నడిపే చోదకులెందరో
సలీం బాటలో దూసుకువస్తున్నారదిగో అదిగో!

## కామ్రేడ్ సురేష్ (శ్రీను)

అచ్చంపేట మండలం బొమ్మనపల్లి గ్రామానికి చెందిన పేద కుటుంబంలో పుట్టినవాడు కా. శ్రీను(20). 2002లో పార్టీకి పరిచయమై మొదట యాక్టివిస్టుగా గ్రామ రక్షక దళంలో పని చేశాడు. ఆ తర్వాత ఏరియా రక్షణ దళంలో పని చేస్తుండగా అచ్చంపేట కోకోకోలా ఫ్యాక్టరీని పేల్చివేసే ప్రయత్నంలో ఎక్స్‌పోజ్ అయ్యి కా. సురేష్‌పై కాల్పులు జరిగి తప్పించుకున్నాడు. తర్వాత శత్రువు చేతికి చిక్కి 6 నెలలు జైలు జీవితం గడిపాడు. జైలు నుండి విడుదలై కొంతకాలం తర్వాత అచ్చంపేట దళంలో చేరాడు. మిలిటరీపరంగా చురుగ్గా వుండే కా. సురేష్ ప్లాటూన్ సభ్యుడైనాడు. ప్లాటూన్‌లో వుండి 2007 మార్చిలో పెట్రోలింగ్‌కు వెళ్లినపుడు పొంచివున్న శత్రువుతో జరిగిన ఎదురుకాల్పుల్లో కా. సురేష్ అమరుడైనాడు.

ఆర్గనైజేషన్ కర్తవ్యాల నిర్వహణలో కొంత వెనుకబాటుతనం వున్నా, మిలిటరీ కర్తవ్యాలలో చురుకుగా వుంటూ, శక్తిమేరకు కృషి చేస్తూ విప్లవంపట్ల మంచి పట్టుదల కలిగివుండేవాడు. జిల్లా విప్లవోద్యమం బాగా దెబ్బతిని చాలా మంది వెనక్కు వెళ్లిపోయినా కా. సురేష్ (శ్రీను) నిబ్బరంగా నిలిచి చివరి శ్వాస వరకు విప్లవానికి, ప్రజలకు జీవితాన్ని అంకితం చేశాడు. కా. సురేష్ పట్టుదలను ఆదర్శంగా తీసుకుని ఆయన ఆశయ సాధనలో దృఢంగా పోరాడటమే కా. సురేష్‌కు మనమందిచే ఘనమైన నివాళి.

## కామ్రేడ్ ఈదన్న

అమ్రాబాద్ మండలం మద్దిమడుగు గ్రామంలో జీవించే పేద ఆదివాసీ కుటుంబానికి చెందినవాడు కామ్రేడ్ ఈదన్న(45). ఆదివాసులలోని పార్టీ ప్రభావంతో ఉద్యమ సానుభూతి పరుడయ్యాడు. సానుభూతిపరులలో కూడా భయోత్పాతం సృష్టించే క్రూరమైన పథకాల్లో భాగంగా శత్రువు కామ్రేడ్ ఈదన్నను 2006 డిసెంబర్‌లో ఎత్తుకుపోయి, 15 రోజుల తర్వాత అత్యంత కిరాతకంగా హత్య చేశాడు. గ్రామానికి వెళ్లిన దళానికి తన వంతు సహాయ సహకారాలందిస్తూ, ప్రారంభం నుండి పార్టీని అంటిపెట్టుకున్న మంచి సానుభూతిపరుడు కామ్రేడ్ ఈదన్న.

## కామ్రేడ్ మురళి (నరేష్)

కామ్రేడ్ మురళిది మహబూబ్‌నగర్ జిల్లా కల్వకుర్తి మండలం గుడిగంట్లపల్లి గ్రామం. సమాజంలో అత్యంత వెనుకబడిన బుడిగ జంగాల (ఒకప్పుడు సంచార జీవులు)తో కూడిన కుగ్రామం గుడిగంట్లపల్లి. కల్వకుర్తి టౌన్ సెంటర్‌కు రెండున్నర కిలోమీటర్ల దూరంలో వున్న ఈ గ్రామం ఏమాత్రం అభివృద్ధికి నోచుకోకుండా వెనుకబడి వుండేది. ఈ గ్రామంలో అతిపేద బుడిగజంగాల కుటుంబంలో పుట్టిన కా. మురళి(27) ముగ్గురు అన్నదమ్ములలో పెద్దవాడు. వీరి చిన్నతనంలోనే తల్లి చనిపోయింది. వీరికి సెంటు భూమిలేదు. అవిటివాడైన తండ్రి కోర్టులో గుమస్తా ఉద్యోగం చేస్తుండేవాడు. అతని చాలీచాలని జీవితంతో కుటుంబం అతికష్టంగా గడిచేది. తల్లిలేని ఈ కుటుంబానికి తండ్రే, తల్లీదండ్రీ అయ్యాడు. పెద్ద కొడుకైన కా. మురళి తండ్రికి అండగా వుండేవాడు. కా. మురళి పదవ తరగతి వరకూ చదివి ఇక ఆర్థిక పరిస్థితి అనుకూలించక మానేసాడు.

1997లో కా. మురళికి పార్టీ పరిచయం అయింది. అప్పటికి కల్వకుర్తి ఏరియాలో పోరాటాలు ఉవ్వెత్తున ఎగిసిపడుతున్నాయి. ఈ పోరాటాల ప్రభావమూ, తమ వర్గంపై సాగుతున్న అణచివేత అతన్ని విప్లవోద్యమం వైపు ఆకర్షింప చేసాయి. పూర్తికాలం పార్టీలోకి వస్తానని ప్రతిపాదన పెట్టాడు. ఆ ప్రతిపాదనను దృష్టిలో వుంచుకొని జడ్చర్ల కాలేజీలో చేరి విద్యార్థి రంగంలో పని చేయమని పార్టీ సూచించింది. ఆ సూచనమేరకు కా. మురళి కాలేజీలో ఇంటర్‌లో చేరాడు. అయితే ఆ తర్వాత మూడేళ్ల వరకూ నిర్బంధం మూలంగా అతనికి పార్టీ సంబంధాలు తెగిపోయాయి. అయినప్పటికీ అతను పట్టుదలగా విద్యార్థుల్లో పనిచేస్తూ 2001లో ఎట్టకేలకు పార్టీతో సంబంధాలు పునరుద్ధరించుకున్నాడు. ఆ తర్వాత నిర్బంధం పెరగడంతో అటవీ ప్రాంతంలో వుంటూ కొన్నాళ్లు విద్యార్థి రంగాన్ని గైడ్ చేశాడు.

2002 నుండి నరేష్ పేరుతో అప్పర్‌ప్లాట్ దళంలో పని చేశాడు. ఏరియా మీద మంచి పట్టు సంపాదించాడు. తాను చదివిన డిగ్రీ (బి.జడ్.సి) చదువుకు, మార్క్సిస్టు సాహిత్యాన్నీ, విప్లవాచరణను జోడించాడు. ప్రజలకు, క్యాడర్‌కూ రాజకీయాలను చక్కగా బోధించేవాడు. తమ కమాండర్ అసమర్థత వల్ల ప్రజలకు దూరం అయ్యే పద్ధతులను అవలంభించినప్పుడు కా. నరేష్ సూటిగా విమర్శిస్తూ అందర్నీ ఆలోచింపజేసేవాడు.

2003 అక్టోబర్‌లో కొన్ని విషయాల్లో చాలా సున్నితంగా ఆలోచించి ఇంటికి వెళ్లిపోయాడు. అయితే శత్రువుకు సరెండర్ కాలేదు. ఇంటికి వెళ్లగానే తాను చేసిన తప్పుపట్ల పశ్చాత్తాపం చెందాడు. వెంటనే తిరిగి పార్టీలోకి రావాలని అనుకున్నప్పటికీ పార్టీ అర్థం చేసుకుంటుందో లేదోనని సందేహించాడు. కొద్ది రోజులకు అరెస్ట్ అయ్యాడు. విడుదలైన తర్వాత తాను చేసిన తప్పుపట్ల లోతుగా ఆత్మవిమర్శ చేసుకొని తిరిగి పార్టీలోకి తీసుకోవాలని కోరాడు. తనలోని పశ్చాత్తాపం గుర్తించి 2004 జూలైలో తిరిగి పార్టీలోకి తీసుకోవడం జరిగింది.

2006లో పార్టీ అతన్ని ఎ.సిలోకి తీసుకొని కొల్లాపూర్ ఏరియాకు పంపింది. నిత్య నిర్బంధంలో ప్రజలతో సంబంధాలు సన్నగిల్లుతున్న స్థితిలో ప్రజా సంబంధాలు పునరుద్ధరింపజేయడంలో మంచి పాత్రను పోషించాడు. ఆ ప్రాంతంలో ఇన్ఫార్మర్‌గా తిరుగుతున్న కానిస్టేబుల్ రమేష్‌ను నిర్మూలించడంలో చురుకైన పాత్ర వహించాడు. దీని తర్వాత శత్రువు కేంద్రీకరణ పెరిగి, 2007, మార్చిలో ఒక ఇంటివద్ద కా. నరేష్‌ను పట్టుకొని బాకారం అటవీ ప్రాంతంలో కాల్చిచంపి ఎన్‌కౌంటర్ కట్టుకథ అల్లారు.

కా. నరేష్ మృదు స్వభావి. ఆదర్శంగా వుండేవాడు. చదువుకున్న అహంభావం లేకుండా ప్రజలతో, క్యాడర్‌తో సన్నిహితంగా కల్సిపోయేవాడు. కా. నరేష్ ఆదర్శాలనూ ఆశయాలనూ ఎత్తిపడుదాం!

## నల్గొండ జిల్లా అమరులు

### కామ్రేడ్ బుచ్చయ్య (శ్రీధర్)

నల్గొండ జిల్లా పి.ఏ.పల్లి మండలం తిరుమలగిరి గ్రామంలో ఒక పేద కుటుంబంలో కామ్రేడ్ బుచ్చయ్య (20) జన్మించాడు. నలుగురు పిల్లల్లో చిన్నవాడు కావడంతో తల్లిదండ్రులు కా. శ్రీధర్ని గారాబంగా పెంచారు. మొదట్లో వీరి కుటుంబానికి దాదాపు వంద మేకలుండేవి. తర్వాత కాలంలో వాటిని అమ్మి భూమి కొన్నారు. తల్లిదండ్రులు వ్యవసాయం చేస్తే, కొడుకులు జీతాలు వుండేవారు.

కామ్రేడ్ శ్రీధర్ ఒక భూస్వామి దగ్గర జీతం వుంటున్న క్రమంలో భూస్వాముల దోపిడీని, దౌర్జన్యాలను అనుభవపూర్వకంగా తెలుసుకున్నాడు. ఆ క్రమంలో భూస్వాముల పెత్తనానికి వ్యతిరేకంగా పార్టీ పోరాడుతుందని అర్థం చేసుకున్నాడు. ఆ పోరాటంలో తానూ భాగస్వామ్యం వహించాలనే తపనతో 2004 చివర్లో క్రిష్ణపట్టి దళంలో చేరాడు. ఆ ప్రాంతపు లంబాడీలతో చురుగ్గా కలిసిపోతూ తనకు తెలిసిన రాజకీయాలు వాళ్లకు చెప్పేవాడు. ఆ తర్వాత ప్లాటూన్లో పని చేశాడు. ఆ సమయంలో మన్ననూర్ క్యాంపుపై చేసిన దాడిలో చురుగ్గా పాల్గొన్నాడు.

2005 సెప్టెంబర్లో ఈ కామ్రేడ్ను కనగల్ 1+1 దళానికి మార్చారు. 2005, అక్టోబర్ 1న కొంత మంది కామ్రేడ్స్తో కలిసి ప్రయాణిస్తుండగా పకడ్బందీ సమాచారంతో శత్రువు మాటుగాసి చేసిన దాడిలో కామ్రేడ్ ప్రభాకర్తోపాటు కామ్రేడ్ శ్రీధర్ అమరుడయ్యాడు.

ప్రజాయుద్ధాన్ని ముందుకు తీసుకెళ్లడంలో భాగంగా తమ ప్రాణాల్ని త్యాగం చేసిన ఈ ఇద్దరు కామ్రేడ్స్కు వినమ్రంగా జోహార్లర్పిద్దాం.

### కామ్రేడ్స్ కుర్మయ్య, ఝాన్సీ, రఘు, వినయ్లకు విప్లవ జోహార్లు

2006, ఏప్రిల్ 28న కడప జిల్లా శేషాచలం కొండల్లో గ్రేహౌండ్స్ బలగాలు పెద్ద ఎత్తున దాడి చేసి మారణకాండకు పాల్పడ్డాయి. ఇందులో తొమ్మిది మంది కామ్రేడ్స్ అమరులయ్యారు. దీనికి ఈ దారుణ సంఘటనకు నిరసనగా రాష్ట్రవ్యాప్త బంద్కు పార్టీ పిలుపిచ్చింది. ఆ పిలుపును విజయవంతం చేయడం కోసం నల్గొండ జిల్లాకు చెందిన కామ్రేడ్స్ కుర్మయ్య, ఝాన్సీ, రఘు, వినయ్లు నాగార్జునకొండ వద్ద క్రిష్ణా నదిలోని లాంచిని తగులబెట్టారు. తగులబెట్టి తిరిగి వస్తున్న క్రమంలో ఏప్రిల్ 30వ తేదీన శత్రువు మాటుగాసి జరిపిన కాల్పుల్లో ఈ నల్గురు కామ్రేడ్స్ అమరులయ్యారు. వీరి అమరత్వానికి వినమ్రంగా జోహార్లర్పిద్దాం.

### కామ్రేడ్ బోడ సాయిలు (కుర్మయ్య)



కామ్రేడ్ కుర్మయ్య (29) సొంత పేరు సాయిలు. నల్గొండ జిల్లా పి.ఏ.పల్లి మండలం తిరుమలగిరి గ్రామంలో ఒక పేద కుటుంబంలో పుట్టాడు. నల్గురు అన్నదమ్ముల్లో ఈ కామ్రేడ్ మూడోవాడు. వాళ్లకు ఉన్న రెండెకరాల భూమిని అప్పుల భారం వల్ల ఒక భూస్వామికి కట్టబెట్టారు. తండ్రీ కొడుకులు జీతాలు వుండి జీవనం గడిపేవారు. కా. కుర్మయ్య 9 సంవత్సరాల వయసునుండే జీతం వుండేవాడు. సమీప గ్రామమైన రంగారెడ్డి గూడెంలో ఒక ధనిక రైతు దగ్గర జీతం వుంటున్న సమయంలో అతనికి పార్టీ పరిచయం అయింది. 1996లో మళ్లీ తిరుమలగిరికి వచ్చి జీతం వుంటున్న సమయంలో కా. సాయిలు విప్లవాచరణ మొదలైంది. వూళ్లో జీతగాళ్ల సంఘం పెట్టి దానికి నాయకత్వం వహించి భూస్వాములతో ఢీకొన్నాడు. రంగారెడ్డి గూడెంలోనూ, మేడారం రంగారెడ్డి గూడెంలోనూ జీతగాళ్లను సంఘటితం చేసి, పోరాటాలకు నాయకత్వం వహించాడు.

1997లో కొడుకు దళంలోకి పోతాడనే భయంతో తల్లిదండ్రులు అతనికి పెళ్లి చేశారు. భార్య కొద్ది రోజులు కాపురం చేసిన తర్వాత ఇతనికి పార్టీతో సంబంధాలున్నాయని తెల్సి గొడవపడి పుట్టింటికి వెళ్లింది. పార్టీతో సంబంధాలు తెంచుకుంటేనే ఆమె తిరిగి కాపురానికి వస్తుందని భార్యతండ్రి హెచ్చరించాడు. అయినప్పటికీ కా. కుర్మయ్య పార్టీతో సంబంధాలు వదులుకోలేదు. 1998లో పావురాల గట్టు కోవర్టు హత్యాకాండ జరిగినపుడు తప్పించుకున్న మిగితా కామ్రేడ్స్ను ఒక షెల్టర్లో వుంచి కంటికి రెప్పలా కాపాడాడు. మరొకసారి బత్తాయి తోటలో దళం వున్నప్పుడు సుధాకర్ రెడ్డి అనే భూస్వామి పోలీసులకు సమాచారమిచ్చాడు. పోలీసులు దాడికి వస్తున్నారని తెల్సి తృటిలో దళాన్ని తప్పించాడు.

ఇలా ఆ ప్రాంతంలో ఉద్యమానికి దన్నుగా ఉండడంతో అతని మీద నిర్బంధం పెరిగింది. దానితో 1999 చివరిలో పూర్తికాలం కార్యకర్తగా దళంలో చేరాడు. దళంలో చాలా చురుగ్గా పని చేశాడు. ప్రజలతో మమేకం అవుతూ, వారి సమస్యల పరిష్కారానికి

నిరంతరం కృషి చేసేవాడు. కా. కుర్మయ్య ఆచరణను చూసి 2001లో పార్టీ తనను ఏరియా కమిటీలోకి తీసుకున్నది. ఆ వెంటనే రివర్‌బెల్ట్ దళానికి కమాండరయ్యాడు. జాలర్లతో కల్సిపోయి వాళ్లను పోరుమార్గం పట్టించాడు. 2002లో కృష్ణపట్టి దళ కమాండర్‌గా బాధ్యతలు స్వీకరించి ఆ ప్రాంతంలోని లంబాడీలకు తలలో నాలుకయ్యాడు. 2003లో కనగల్ కమాండర్‌గా పని చేశాడు. ఈ ప్రాంతంలో సి.పి.ఐ. ప్రభావం బాగా వుంటుంది. కా. కుర్మయ్య సి.పి.ఐ. రివిజనిజాన్ని ఎండగడుతూ విప్లవ రాజకీయాలను ప్రచారం చేశాడు. 2004లో దుగ్యాలలో భూస్వామి భూమిని ఇళ్ల స్థలాల కోసం ఆక్రమించుకోవడానికి ప్రజలను చురుగ్గా కదిలించాడు. ఇలా ఏ ప్రాంతంలో పని చేసినా ఆ ప్రజల్లో ఒకడిగా కల్సిపోయి, సమస్యల పరిష్కారానికి కృషి చేసేవాడు. మంచి ప్రజా నాయకుడిగా ఎదిగాడు. అందుకే తను పని చేసిన అన్ని ప్రాంతాల్లోనూ ప్రజలు అతన్ని అమితంగా ప్రేమిస్తారు.

మిలటరీ చర్యల్లోనూ కామ్రేడ్ కుర్మయ్య చాలా చొరవను ప్రదర్శించేవాడు. పలువురు ప్రజాద్రోహులను శిక్షించడంలో, ప్రజా వ్యతిరేకుల ఆస్తులను ధ్వంసం చేయడంలో చురుకైన పాత్రను పోషించాడు. ఎన్నికల సమయంలో భూదేవిపాయలో స్నానం చేస్తున్న పోలీసులపై ఫైర్ చేస్తే పోలీసులు తుపాకులు నదిలో పడేసుకొని పరుగులు తీసారు. ఈ ఘటనలో కామ్రేడ్ కుర్మయ్యది చురుకైన పాత్ర. 2005లో గ్రెనేడ్ చెక్ చేస్తుండగా లీవర్ తగిలి కుడికన్ను పోయింది. ఒకే కన్నుతో ఎంత ఇబ్బంది వున్నా ఏరియాలో తిరిగేవాడు. 2005లో ఒక యాక్షన్ కోసం వెళ్లినపుడు పోలీసులు మోటార్ సైకిళ్లతో వెంటపడ్డారు. అయినప్పటికీ కా. కుర్మయ్య వేగంగా పరిగెత్తి తప్పించుకున్నాడు. 2006లో గువ్వగుట్ట వద్ద జరిగిన ఎన్‌కౌంటర్లో కాళ్లకు గాయం అయినప్పటికీ దళాన్ని క్షేమంగా రిట్రీట్ చేయించాడు.

కామ్రేడ్ కుర్మయ్యను లొంగతీసుకోవడానికి కుటుంబంపైన పోలీసులు వత్తిడి పెంచారు. సంస్కరణల్లో భాగంగా ఆయన తల్లికి ఇల్లు కట్టించారు. వైద్యం చేయించారు. అయినప్పటికీ కామ్రేడ్ కుర్మయ్య నిర్బంధానికి భయపడలేదు. సంస్కరణలను చూసి భ్రమపడలేదు. ఎటువంటి ఊగిసలాట లేకుండా ఉద్యమంలో దృఢంగా నిలిచాడు.

శేషాచలం ఎన్‌కౌంటర్‌కు నిరసనగా తన నాయకత్వంలో ఏప్రిల్ 30వ తేదీన లాంచీని తగులబెట్టి తిరిగి వస్తుండగా కూంబింగ్‌కు వచ్చి పొంచి వున్న పోలీసులు కాల్పులు జరపడంతో కామ్రేడ్స్ ఝాన్సీ, రఘు, వినయ్‌లతోపాటు కామ్రేడ్ కుర్మయ్య అమరుడయ్యాడు. కామ్రేడ్ కుర్మయ్యలోని విప్లవ దృఢ సంకల్పాన్ని ఎత్తిపడుదాం!

## కామ్రేడ్ బానుపాక దేవి (ఝాన్సీ)

నల్గొండ జిల్లా పి.ఏ.పల్లి మండలం తిరుమలగిరి గ్రామంలో ఒక పేద దళిత కుటుంబంలో కామ్రేడ్ ఝాన్సీ (21) పుట్టింది. ఆమెకు ఇద్దరు అక్కలూ, ఇద్దరు అన్నలూ, ఒక చెల్లి వున్నారు. కామ్రేడ్ ఝాన్సీ చిన్నతనంలోనే తండ్రి చనిపోవడంతో కుటుంబ భారం తల్లి మీద పడింది. కొద్ది రోజులకు తల్లికి పక్షవాతం వచ్చింది. అప్పటికి ఝాన్సి ఇద్దరి అక్కలకు పెళ్లయింది. అన్నలు కుటుంబాన్ని పట్టించుకోకుండా తిని తిరిగేవాళ్లు. దానితో కుటుంబ పోషణ భారం కా. ఝాన్సీ మీద, ఆమె చెల్లి మీద పడింది. వాళ్లకు సెంటు భూమిలేదు. కూలీనాలీ చేసి కుటుంబ భారాన్ని మోశారు.

గ్రామంలో దళితుల మీద భూస్వాముల పెత్తనం బాగా వుండేది. దళితులను హీనంగా చూసేవారు. దాన్ని కా. ఝాన్సీ సహించలేకపోయేది. వాళ్ల అమ్మను ఒక అగ్రకులస్తుడు రావే పోవే అంటే భరించలేకపోయింది. 'నీ భార్యను నా అన్న రావే, పోవే అంటే నువ్వూరుకుంటవా' అని ప్రశ్నించింది. అప్పటి నుండి ఝాన్సీ అంటే అగ్రకులస్తులు ఒకింత భయపడేవారు.

2004లో కనగల్ దళం వాళ్ల వూరికి వచ్చినప్పుడు దళానికి వూళ్లోని పెత్తందారుల ఆగడాల గురించి చెప్పింది. ఆ పెత్తందారులను దళం హెచ్చరించింది. కొద్ది రోజులకు ఆమె దళంలో చేరింది. ఆరు నెలలు క్రిష్ణపట్టి దళంలో పని చేసింది. తర్వాత కొత్తగా ఏర్పడిన ప్లటూన్‌లో సభ్యురాలయింది. ప్లటూన్‌లో కష్టపడి పని చేసేది, బరువులు మోసేది, రెండు క్యాన్లతో నీళ్లు పట్టుకొని పెద్ద పెద్ద కొండలెక్కేది.

మిలటరీపరంగా అభివృద్ధి కావడానికి బాగా కృషి చేసేది. రోజూ ఎక్సర్‌సైజ్ చేసేది. కంచాలపల్లిలో ప్రజాద్రోహి కొండలుని చంపడంలో చురుకైన పాత్ర వహించింది. ఉద్యమావసరాల రీత్యా గుంటూరు జిల్లాకు వెళ్తున్నప్పుడు నాలుగుసార్లు గ్రేహౌండ్స్‌తో ఎన్‌కౌంటర్లు జరిగాయి. వీటన్నింటిలో దృఢంగా పోరాడింది. తీవ్రమైన నిర్బంధంలో దృఢంగా నిలబడింది.

2006, ఏప్రిల్ 30వ తేదీన లాంచీని తగులబెట్టి వస్తుండగా శత్రువు మాటుగాసి చేసిన దాడిలో కామ్రేడ్స్ కుర్మయ్య, నగేష్, వినయ్‌లతోపాటు అమరురాలయింది. అమర్ రహే కామ్రేడ్ ఝాన్సీ!

## కామ్రేడ్ సీతా నాగేష్ (రఘు)

నల్గొండ జిల్లా పి.ఏ.పల్లి మండలం తిరుమలగిరి గ్రామంలో ఒక మధ్య తరగతి వ్యవసాయ కుటుంబంలో కా. నాగేష్ (20) పుట్టాడు. వీళ్ల ఇంటిలో దళం షెల్టర్ తీసుకునేది. ఆ సమయంలో కా. నాగేష్ దళానికి పరిచయం అయ్యాడు. మొదట కా. నాగేష్ చిన్నన్న దళంలో చేరాడు. ఆరు నెలలు పని చేసిన తర్వాత పోలీసులకు లొంగిపోయి ద్రోహిగా మారాడు. పార్టీ పేరు చెప్పి డబ్బులు వసూలు చేసేవాడు. కొద్దిరోజులకు నయీం సంబంధాల్లోకి వెళ్లాడు. దానితో ఈ కుటుంబంతో పార్టీ సంబంధాలను తెంచుకుంది. అయినప్పటికీ కా. నాగేష్‌లో విప్లవకాంక్ష బలహీనపడలేదు. నాగేష్‌లోని విప్లవాభిమానాన్ని గమనించి, ద్రోహిగా మారిన అతడి అన్న నాగేష్‌ను బాగా కొట్టి దళంలో చేరితే చంపుతానని బెదిరించాడు. ఆ బెదిరింపులేవీ లెక్కచేయని కా. నాగేష్ వెతుక్కుంటూ వచ్చి దళాన్ని కల్సి తన అన్న చేస్తున్న దురాగతాలన్నింటినీ చెప్పాడు. ఆ దళానికి కమాండర్‌గా వున్న కా. కుర్మయ్య 'మరి మీ అన్నను ఏం చేయాలి?' అని అడిగితే 'కాళ్లూ చేతులూ విరగొట్టాలని' చెప్పాడు. అలా రక్తసంబంధం కంటే వర్గ సంబంధానికే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చాడు. అదే సమయంలో దళంలో చేరాలనే తన దృఢమైన ఆకాంక్షను పార్టీ ముందు వ్యక్తం చేశాడు. అన్న ద్రోహిగా మారినప్పటికీ నాగేష్‌లోని విప్లవాశయాన్ని అర్థం చేసుకున్న పార్టీ అతన్ని ప్లాటూన్‌లో సభ్యుడిగా తీసుకొంది. ఆ తర్వాత స్పెషల్ గెరిల్లా దళంలోకి మార్చింది.

కా. నాగేష్ ఎంత కష్టకాలంలోనైనా నిబ్బరంగా, శ్రమకోర్చి పని చేశాడు. మిలటరీ చర్యల్లో చురుగ్గా వుండేవాడు. తనకు అడవి మీద మంచి పట్టువుండేది. ఒకసారి చూస్తే బాటలను గుర్తుపెట్టుకునేవాడు. పలు ఎన్‌కౌంటర్లలో చురుగ్గా ప్రతిఘటించాడు.

2006, ఏప్రిల్ 30న పోలీసులు మాటుగాసి చేసిన దాడిలో కామ్రేడ్స్ కుర్మయ్య, ఝాన్సీ, వినయ్‌లతోపాటు అమరుడయ్యాడు. అమర్ రహే కామ్రేడ్ నాగేష్!

## కామ్రేడ్ సాలమ్మ (లత)

నల్గొండ జిల్లా పి.ఏ.పల్లి మండలం తిరుమలగిరి గ్రామంలోని ఒక మధ్య తరగతి కుటుంబంలో కా. లత (22) పుట్టింది. ఆమెకు నల్గురు అక్కలు ముగ్గురు అన్నలు. తండ్రి చనిపోవడంతో తల్లి, పెద్దన్న కుటుంబ బాధ్యతలను మోసేవారు. అందర్లోకి చిన్నదైన లతను అల్లారు ముద్దుగా పెంచారు. 9వ తరగతి వరకూ చదివించారు. చదువు మానేసి కుట్టు మిషన్ నేర్చుకుంటున్న సమయంలో ఆమెకు పార్టీ పరిచయం అయింది.

2002 చివర్లో పరిచయమున్న ఒక కామ్రేడ్‌తో కల్సి దళం దగ్గరికి వచ్చి దళంలో చేరుతానని మాట్లాడింది. బక్కగా, బలహీనంగా వున్న ఆమెను చూసి దళంలో పని చేయడం కష్టమవుతుందని భావించిన కమాండర్ ఆమెను బయట పని చేయమని నచ్చజెప్పాడు. అయిష్టంగానే ఆమె అంగీకరించింది. బయట పని చేయడానికి వెళ్తున్న క్రమంలో దళంపైన పోలీసులు దాడి చేశారు. ఆ దాడిలో కా. లత చురుగ్గా తప్పించుకుంది. అలా తప్పించుకోగల్గడంతో ఆమెకు దళంలో పని చేయగలనన్న ఆత్మవిశ్వాసం పెరిగింది. మళ్లీ కమాండర్‌తో దళంలో పనిచేయాలనే తన బలమైన కోరికను వ్యక్తీకరించింది. ఆమె పట్టుదలను చూసి పార్టీ ఆమెను కృష్ణపట్టి దళంలోకి తీసుకుంది.

దళంలో ప్రతిపనిలో చురుగ్గా వుండేది. సభ్యులందరికీ శ్రద్ధగా చదువు చెప్పేది. 2004 ఎన్నికల సమయంలో, తీవ్రమైన నిర్బంధంలో ఎంతో నిబ్బరంగా పని చేసింది. ఎన్నికల సమయంలో బోటు మీద వస్తున్న పోలీసులపై ఆంబుష్ చేసి గాయపరిచిన ఘటనలో చురుగ్గా పాల్గొంది. కంచాలపల్లిలో ప్రజాద్రోహి వెంకటయ్యను చంపడంలోనూ చురుకైన పాత్ర వహించింది. కా. లతలోని మిలటరీపరమైన చురుకుదనాన్ని చూసి 2004 చివర్లో ఏర్పాటు చేసిన ప్లాటూన్‌లో ఎ సెక్షన్ డిప్యూటీగా పార్టీ ఆమెను నియమించింది. 2005 మేలో మన్ననూర్ స్టేషన్‌పై పి.ఎల్.జి.ఎ. దాడి చేసింది. దగ్గర్లోనే వున్న అమ్రాబాద్ పోలీస్ స్టేషన్ నుంచి బలగాలు వచ్చి ఈ దాడిని నిలువరించకుండా వుండడం కోసం ఒక టీం వెళ్లి ఆ స్టేషన్‌పై కాల్పులు జరుపుతూ బలగాలను స్టేషన్లోనే కట్టిపడేసింది. ఆ టీంకు డిప్యూటీగా వుండి కామ్రేడ్ లత చురుకైన పాత్ర వహించింది.

2005లో జిల్లా కమిటీ కార్యదర్శి కామ్రేడ్ రవి, సభ్యుడు కామ్రేడ్ రాజు అమరులై జిల్లా ఉద్యమానికి తీవ్రమైన నష్టం వాటిల్లింది. వుద్యమ ఎగుడు దిగుడులను అర్థం చేసుకోలేని కొంత మంది వుద్యమం నుండి వెళ్లిపోయారు. ఆ సమయంలో కా. లత దృఢంగా నిలబడింది. 2005 చివర్లో ఏర్పాటు చేసిన స్పెషల్ దళానికి ఆమె డిప్యూటీ అయింది.

ఈ సమయంలో గ్రేహౌండ్స్‌తో జరిగిన నాలుగు ఎన్‌కౌంటర్స్‌లో చురుకైన పాత్ర వహించింది. తనలోని చురుకుదనం, క్రమశిక్షణ, పట్టుదలను చూసి 2006లో పార్టీ ఆమెను ఏసీ సభ్యురాలిగా ప్రమోట్ చేసింది. ఆ తర్వాత 1+1గా తిరుగుతూ

నిత్య నిర్బంధంలో ఉద్యమాన్ని నిలబెట్టాలని తీవ్రంగా కృషి చేసింది. ఆ సమయంలో 2006 జూన్‌లో ఒక ద్రోహి ఇచ్చిన సమాచారంతో పోలీసులు ఆమెనూ, ఆమెతోపాటు వున్న సభ్యుడు కామ్రేడ్ మహేందర్‌ను చుట్టుముట్టారు. పోలీసులను చూసి కా. మహేందర్ తన దగ్గరున్న గ్రెనేడ్‌ను విసిరాడు. కానీ అది పేలలేదు. కామ్రేడ్ మహేందర్‌ను అక్కడికక్కడే కాల్చి చంపిన పాశవిక పోలీసులు, కామ్రేడ్ లతను పట్టుకొని క్రూరంగా చిత్రహింసలు పెట్టి ఆ తర్వాత కాల్చి చంపారు.

దెబ్బతినిపోతున్న ఎ.పి. ఉద్యమాన్ని నిలబెట్టడం కోసం తమ వంతు పాత్ర పోషించిన ఈ ఇద్దరు కామ్రేడ్స్‌కు వినమ్రంగా జోహార్లర్పిద్దాం. వారి ఆశయాలను కొనసాగిద్దాం.

## ఎ.ఒ.బి. అమరులు

## కోరాపుట్ కొండల్లో అసువులు బాసిన కామ్రేడ్స్ జ్యోతి, సన్నులకు ఎర్రెర్రని జోహార్లు

కోరాపుట్ అడవుల్లో విప్లవోద్యమాన్ని రగిలించిన వీరనారి కామ్రేడ్ జ్యోతి (లక్ష్మి, చిన్నమ్మ)(28). ఆమె ఆదివాసీ బిడ్డ. శ్రీకాకుళం జిల్లా భామిని మండలం పైడిగణపవరంలో పుట్టింది. మైదానాల అంచుల్లో పెరిగినా అడవి లోతట్టులోని బడుగు జీవితపు బాధల గాథల్ని తన అన్న ద్వారా విని అన్నబాటలో 2000లో ఉద్యమంలోకి అడుగుపెట్టి 8 సంవత్సరాలపాటు అవిశ్రాంతంగా పని చేసింది. అన్న గుండెజారి శత్రువు ముందు మోకరిల్లినా తన ప్రయాణాన్ని ముందుకే కొనసాగించింది. ఇంటి దగ్గర పెండ్లయి, పితృస్వామ్యపు బాధలు తనను వేధిస్తుంటే ఆ పెండ్లిని కాదని కాలదన్ని ప్రజా రాజకీయాలకు అంకితమయ్యింది. దళ సభ్యురాలుగా, గార్డ్‌గా, మహిళా ఆర్గనైజర్‌గా, మిలిటరీ బాధ్యురాలుగా, కమాండర్‌గా అనేక బాధ్యతలు నిర్వహించింది. అమరురాలు అయ్యేనాటికి ఎ.సి. సభ్యురాలు. పట్టుదల, చొరవ, మిలిటెన్సీ, సూటిదనం వుండే కామ్రేడ్ జ్యోతి ఇతరుల తప్పులపట్ల, తన తప్పులపట్లా నిజాయితీతోనే కొట్లాడేది.

ప్రజల గురించి, పోరాటాల గురించి, చేసిన దాడుల విజయాల గురించి గొప్ప ఉత్సాహంతో చెప్పే జ్యోతి మెరిసే కళ్లు ఎప్పుడూ సహచరుల జ్ఞాపకాల్లో తళుక్కుమంటూనే వుంటాయి.

శ్రీకాకుళం జిల్లాలో పుట్టి పెరిగిన కామ్రేడ్ జ్యోతి శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలతోపాటు సరిహద్దులోని రాయగఢ, గజపతి, కోరాపుట్ జిల్లాలలో కూడా పని చేసింది. శ్రీకాకుళం జిల్లాలోని నాగావళి, గొట్ట దళాల్లో పని చేసింది. కోరాపుట్, ఆర్. ఉదయగిరి దాడుల్లో ప్రత్యక్షంగా పాల్గొన్న జ్యోతి నయాగఢ్ దాడికి వెళ్లే బలగాలకు సహకరించడంలో, కోరాపుట్ దాడితో సహా అనేక దాడులకు సన్నాహాలు చేయడంలోను ఎంతో సహకరించింది. ఆమెను ప్రజలు, మిలీషియా బాగా గుర్తు చేస్తారు. వాళ్లను స్వంతం చేసుకుని ఆమె మాట్లాడే విషయాలు మరల మరల వినాలనిపిస్తాయి. ఏ పనిలో ఉన్నా తన బాధ్యతకు న్యాయం చేసే కా. జ్యోతి క్రమశిక్షణ, కఠిన శ్రమ చేస్తూ అన్ని పనుల్లో ముందుండేది.

కోరాపుట్ ఏరియా సర్వే చేసిన టీంలో వుండి ప్రజా సంబంధాలను మెరుగుపరుస్తూ, సమస్యలను అర్థం చేసుకుంటూ ప్రజల్లో విశ్వాసం కల్పించింది. కోరాపుట్ దాడి తర్వాత అదే ప్రాంతంలో ప్రజా సంబంధాలను పునరుద్ధరించి నిర్మాణం చేసింది. వారిని మిలిటెంట్ పోరాటాల్లోకి కదిలించింది. మిలీషియాకు శిక్షణ ఇవ్వడంలోనూ, మహిళలను ఉద్యమంలో భాగం చేయడంలోను, ప్రజలను సమస్యలపై కదిలించడంలోను ముందుండేది. కోరాపుట్‌లోని అనేక గ్రామాల్లో భూస్వాములు ప్రజల నుండి లాక్కున్న భూముల్ని తిరిగి స్వాధీనం చేసుకోవడానికి ప్రజల్ని కదిలించింది. పంటల స్వాధీన పోరాటాలకు, కరువు దాడులకు నాయకత్వం అందించింది. ప్రజా శత్రువుల్ని, సారా కాంట్రాక్టర్లను, ఇన్‌ఫార్మర్లను, రాజకీయ నాయకులను శిక్షించడంలో, అనేక ఆంబుష్‌ల్లో పాల్గొని తోటి కామ్రేడ్స్‌కు ధైర్యాన్నిచ్చేది. ఎప్పుడూ పురకలేస్తూ ఉత్సాహంతో తిరుగాడే యువతి, పి.ఎల్.జి.ఎ.లో ఎదుగుతున్న యోధురాలు, కామ్రేడ్ జ్యోతిని ఒక ద్రోహి ఇచ్చిన సమాచారంతో కాంటాక్టుకు వెళ్లినపుడు 2008, అక్టోబర్ 10వ తేదీన కోరాపుట్ జిల్లా బందుగాం బ్లాక్ ఆలమండ మండలం ములిగుడ గ్రామం వద్ద ఎ.పి. పోలీసులు పట్టుకుని చిత్రహింసలు పెట్టి అక్కడే కాల్చి చంపారు. కామ్రేడ్ జ్యోతితోపాటు గ్రామ మిలీషియా కమాండర్ కా. సన్నును కూడా అక్కడే పట్టి, కొట్టి కాల్చి చంపారు.

కా. జ్యోతితో అమరుడైన కామ్రేడ్ సన్ను (రాజు)ది కోరాపుట్ జిల్లా నారాయణపట్న సమితి తలలొఖొ గ్రామం కోరాపుట్‌లో ఉద్యమం ప్రారంభమయిన నాటి నుండి ఉద్యమంలోనే చురుకుగా పయనిస్తూ అన్ని పనుల్లోను ఉండేవాడు. గ్రామాన్ని చుట్టుపక్కల గ్రామాల ప్రజల్ని అనేక పోరాటాల్లోకి కదిలించి, ప్రజా శత్రువుల్ని శిక్షించాడు. చొరవతో, పట్టుదలతో ముందుంటూ అందరికీ ఆదర్శంగా వుండేవాడు. ఈ ఇద్దరి కామ్రేడ్స్‌కు అరుణారుణ జోహార్లర్పిద్దాం.

★

# ఉత్తర తెలంగాణా నుండి దండకారణ్యం వరకూ

# హోరెత్తిన పోరు పవనం కామ్రేడ్ తిరుపతి

2008, జూన్ 26న దండకారణ్యంలోని మాడ్ డివిజన్ ఓర్చా సమీపంలో బట్టుం గ్రామం దగ్గర పి.ఎల్.జి.ఎ.కు చెందిన ఒకటవ కంపెనీ, కొన్ని ద్వితీయ బలగాలతో కల్సి ఒక ఆంబుష్ చేసింది. నడిచి వస్తోన్న పోలీసులపై చేసిన ఈ వీరోచితమైన చర్యకు కామ్రేడ్ తిరుపతి డిప్యూటీ కమాండర్‌గా వున్నాడు. పి.ఎల్.జి.ఎ. చేసిన మొదటి కాల్పుల్లోనే కొందరు పోలీసులు కుప్పకూలారు, మరికొందరు పోలీసులు ప్రతిఘటించడం మొదలుపెట్టారు. ఆ ప్రతిఘటనను తిప్పికొడుతూనే చనిపోయిన పోలీసుల ఆయుధాలను స్వాధీనం చేసుకోవడానికి కామ్రేడ్ తిరుపతి తన టీంను తీసుకొని కిల్లింగ్ గ్రౌండ్‌లోకి వెళ్లాడు. శత్రువు నుంచి తాను స్వయంగా మూడు ఇన్సాస్ రైఫిల్లు స్వాధీనం చేసుకున్నాడు. కానీ వెనుక నుండి కాల్పులు జరుపుతున్న ఒక పోలీసును అతను గమనించలేకపోయాడు. గ్రౌండ్ నుండి తిరిగి వస్తుండగా ఒక తూటా కామ్రేడ్ తిరుపతి తలలోకి దూసుకుపోయింది. వెంటనే తను స్పృహ తప్పి పడిపోయాడు. సహచర కామ్రేడ్స్ తనను తీసుకొచ్చి ప్రాథమిక చికిత్స చేసిన తర్వాత స్పృహలోకి వచ్చాడు. గెరిల్లా డాక్టర్లు తనను కాపాడుకోవడానికి శక్తివంచన లేకుండా కృషి చేశారు. తలలోని సున్నితమైన నరాలు తెగిపోవడం వల్ల ఆపరేషన్ చేయాల్సిన అవసరం ఏర్పడింది. ఆపరేషన్ కోసం కూడా ప్రయత్నాలు కొనసాగిస్తుండగా జూలై 1వ తేదీన ఉదయం 11.30 గంటలకు కామ్రేడ్ తిరుపతి తుదిశ్వాస విడిచాడు. అక్కడ వున్న పార్టీ నాయకత్వం, పి.ఎల్.జి.ఎ. యోధులు, జనతన సర్కార్ ప్రతినిధులూ, వందలాది విప్లవ ప్రజానీకం శోకతప్త హృదయంతో విప్లవ సాంప్రదాయం ప్రకారం కా. తిరుపతి అంత్యక్రియలు చేశారు.



కామ్రేడ్ తిరుపతిది ఉత్తర తెలంగాణాలోని కరీంనగర్ జిల్లా, పెద్దపల్లి మండలం, రంగాపూర్ గ్రామం. ఒక దళిత పేద కుటుంబంలో 1978లో పుట్టాడు. తన తల్లిపేరు సుగుణ, తండ్రిపేరు రాజయ్య. తల్లిదండ్రులు కా. తిరుపతికి రాయలింగు అని పేరుపెట్టుకున్నారు. వాళ్ల ఇంటిపేరు పులిపాక. పేదరికం వల్ల 7వ తరగతి వరకు మాత్రమే చదువుకోగలిగాడు. తనకు 16 ఏళ్ల వయసులో 1993లో పార్టీ పరిచయమైంది. క్రమంగా విప్లవ రాజకీయాలతో ప్రభావితమై ఆర్.వై.ఎల్.లో పని చేశాడు. 1994లో గ్రామ సంఘ కార్యదర్శి అయ్యాడు. 1995లో ఏరియా ఆర్.వై.ఎల్.లో సభ్యుడయ్యాడు. అదే సంవత్సరం క్యాండియేట్ పార్టీ సభ్యుడయ్యాడు. 1996లో పూర్తికాలం కార్యకర్త అయ్యాడు. రంగాపూర్, ఎరపల్లి, దేవునిపల్లి, రానాపూర్ గ్రామాల్లో పి.ఆర్.గా పనిచేస్తూ ప్రజల్ని సంఘటితం చేశాడు. 1997లో బసంత్‌నగర్ కేశోరాం సిమెంట్ కార్మికులను సంఘటితం చేశాడు. దానితోపాటు విప్లవ కార్మిక సంఘం ఏరియా కమిటీ కార్యదర్శి అయ్యాడు. ఆగస్టు 1998 వరకూ అదే బాధ్యతల్లో కొనసాగాడు.

నిర్బంధం పెరిగి శత్రువుకు టార్గెట్‌గా మారడంతో కరీంనగర్ జిల్లా కమిటీ కామ్రేడ్ తిరుపతిని జగిత్యాల దళంకు సభ్యుడిగా బదిలీ చేసింది. మూడు నెలలు అక్కడ పని చేసిన తర్వాత పశ్చిమ కరీంనగర్‌లో కొత్తగా వేసిన ఎస్.జి.ఎస్.లో కమిటీ సభ్యుడిగా పని చేశాడు. తర్వాత జిల్లా స్పెషల్ యాక్షన్ టీంకు కమాండరయ్యాడు. ఒక సంవత్సరం తర్వాత తిరిగి ఎస్.జి.ఎస్.కు డిప్యూటీ కమాండర్‌గా పని చేశాడు. 2001లో ఉత్తర తెలంగాణా పశ్చిమ కమాండ్ నేతృత్వంలో ఏర్పడిన స్పెషల్ యాక్షన్ టీంకు కమాండర్ అయ్యాడు.

2001 నుండి 2003 వరకు యాక్షన్ టీం కమాండర్‌గా పని చేశాడు. ఆ సమయంలో తెలుగుదేశం, భాజపాకు సంబంధించిన ప్రజా వ్యతిరేకులైన మండల, జిల్లా స్థాయి నాయకులను శిక్షించడంలో చురుకైన పాత్ర వహించాడు. ముగ్గురు పోలీసులను కూడా ఈ యాక్షన్ టీం చంపేసింది. నల్లదండు ముఠాకు చెందిన జిల్లాస్థాయి నాయకుడు నర్సింహారెడ్డిని 7వ జాతీయ రహదారిపై మోటార్‌సైకిళ్లపై ఈ యాక్షన్ టీం వెంటాడి చంపింది. 2003లో కా. తిరుపతిని జిల్లా కమిటీలోకి తీసుకున్నారు. జిల్లా కమిటీ సభ్యుడిగా పశ్చిమ సబ్ జోనల్ కమాండ్ సభ్యుడయ్యాడు.

2004 ఫిబ్రవరిలో తను చారిత్రాత్మక కోరాపుట్ దాడిలో పాల్గొన్నాడు. ఆ దాడి తర్వాత దండకారణ్యం బదిలీ అయ్యాడు.

దండకారణ్యంలో 2004 జూలై 28న ఏర్పడిన మొదటి కంపెనీకి కా. తిరుపతి డిప్యూటీ కమాండర్ బాధ్యతలు స్వీకరించాడు. ఆ తర్వాత తన జీవితమంతా దండకారణ్య ప్రజాయుద్ధంతో పెనవేసుకుపోయింది. 2007లో కా. తిరుపతి ఒకటవ కంపెనీ కమాండర్ బాధ్యతలు స్వీకరించాడు. ఆ కంపెనీ చేసిన పలు వీరోచిత చర్యల్లో తను కమాండర్‌గానూ, డిప్యూటీ కమాండర్‌గానూ తగిన పాత్ర పోషించాడు. ముఖ్యంగా ఝూరాఘాట్, కుదురుఘాట్, కురసనార్-1, కురసనార్-2, ఆవల్‌వరసా, గోట్ మొదలైన ఆంబుష్‌ల్లో, కోరాపుట్, డౌలా రెయిడ్లలో అతని భాగస్వామ్యం వుంది. ఈ చర్యల్లో డజన్ల సంఖ్యలో పోలీసులను చంపి, వారి ఆయుధాలను గుంజుకోవడంలో పి.ఎల్.జి.ఎ. విజయవంతమైంది.

కామ్రేడ్ తిరుపతి మంచి డ్రయివర్ కూడా. పలు దాడుల్లో డ్రయివర్‌గానూ బాధ్యతలు నిర్వర్తించాడు. కోరాపుట్ మల్టీ రెయిడ్‌లోనూ, 1996లో పోత్కపల్లి రెయిడ్‌లోనూ ఇంకా పలు సంఘటనల్లో డ్రయివర్‌గా పని చేశాడు.

తను మంచి గెరిల్లా డాక్టర్ కూడా. దాడుల్లో, క్యాంపుల్లో డాక్టర్ బాధ్యతలు నిర్వర్తించాడు. తను కంపెనీలోనూ, ప్లటూన్‌లోనూ ఏ వూరికి వెళ్లినా అక్కడ తప్పకుండా వైద్యం చేసేవాడు.

డి.కె.లో ప్రారంభమైన ఫాసిస్టు సల్వాజుడుం దాడిని ఓడించడంలో కా. తిరుపతిది వీరోచితమైన పాత్ర. 2005లో సల్వాజుడుం ప్రారంభం కాగానే పార్టీ అతన్ని ఒక ప్లటూన్‌తోపాటు బీజాపూర్ జిల్లాకు పంపింది. అక్కడి నేషనల్ పార్క్, గంగులూరు ఏరియాల్లో పలు దాడులకు పథకాలు వేసి వాటి అమలుకు నేతృత్వం వహించాడు. హత్యలకూ, హింసకూ కేంద్రంగా పేరుమోసిన కుట్రు స్టేషన్‌పై చేసిన దాడిలో తను పాల్గొన్నాడు. అక్కడి విప్లవ ప్రజానీకపు సుఖదు:ఖాలను పంచుకున్నాడు. వరుసగా రెండు సంవత్సరాల్లో జరిగిన టి.సి.ఒ.సి. కార్యక్రమాల్లో తను అక్కడ భాగమయ్యాడు. సల్వాజుడుం గూండాలకు భైరంగఢ్ ఒక కేంద్రంగా మారి బీభత్సంగా మారిన సమయంలో అతను భైరంగఢ్ వీధిలో రాత్రి వేళలో ఒక ఆంబుష్ చేసి బుద్ధి చెప్పాడు. కొందరు గూండాలను హతం చేసిన చర్యలకు నాయకత్వం వహించాడు. సల్వాజుడుం గూండాల ఇండ్లపై ప్రజలు చేసిన పలు ఆర్థిక దాడులకు నేతృత్వం వహించాడు. ఇంద్రావతి ఏరియాలోనూ ప్రజలకు యుద్ధ నైపుణ్యాన్ని నేర్పాడు. శత్రువుతో తలబడ్డంకోసం బూబీట్రాపులు తవ్వించాడు.

తన అమరత్వానికి కొద్ది రోజుల ముందు ఇంద్రావతి ఏరియాలో టి.సి.ఒ.సి.ని విజయవంతం చేశాడు. 2008 మేలో డి.జి.పి. విశ్వరంజన్ ప్రత్యక్ష నేతృత్వంలో మొత్తం 600 మంది పోలీసులు, సి.ఆర్.పి.ఎఫ్, ఎస్.పి.ఒ., ఎస్.టి.ఎఫ్.ల సంయుక్త బలగాలు ఒక పెద్ద అభియాన్‌ను చేపట్టింది. పెద్దఎత్తున ఇండ్లను తగులబెడుతూ, ఆస్తులను ధ్వంసం చేస్తూ కనబడ్డ ప్రజలనల్లా చంపుతూ ఈ అభియాన్ సాగింది. కా. తిరుపతి నేతృత్వంలో పి.ఎల్.జి.ఎ. ఈ అభియాన్‌ను ఓడించింది. ఓర్చా నుండి బయల్దేరిన 200 మంది పోలీసు బలగాలపై తాల్‌మేల్‌తో పాటు రెండు చోట్ల ఆంబుష్‌లు చేసి ఒక అసిస్టెంట్ కమాండెంట్‌తో సహా ముగ్గురు పోలీసులను గాయపర్చాడు. ప్రజలు జన మిలీషియా తవ్విన బూబీట్రాప్‌ల్లో చిక్కుకొని దాదాపు డజన్‌మంది పోలీసులు గాయపడ్డారు. ఇలా గత రెండున్నర సంవత్సరాలుగా ఇంద్రావతి ఏరియాలో ప్రతిఘటనా పోరాటంలో చురుకైన పాత్ర పోషించాడు. అలా అక్కడి ప్రజలకు ప్రియ బాంధవుడయ్యాడు. అందుకే తన అమరత్వ వార్త వినగానే ఆ ప్రాంత ప్రజలు తమ కుటుంబ సభ్యుడిని కోల్పోయినట్టుగా కన్నీళ్లు పెట్టారు.

ఆదర్శవంతమైన కా. తిరుపతి జీవితం, ఆచరణ మనందరికీ అనుసరణీయం. తనను కోల్పోవడం దండకారణ్య ఉద్యమానికి తీవ్రమైన నష్టం. కానీ కామ్రేడ్స్ తిరుపతి, మోహన్, మధు, బద్రు వంటి వీరయోధుల పోరాట వారసత్వాన్ని ఎత్తిపట్టడం కోసం వేలాది యువతీ యువకులు ముందుకుసాగుతారు. కామ్రేడ్ తిరుపతి అమర్ రహే! ★

**పత్రికకు మీ ప్రాంతంలోని పోరాట, ప్రతిఘటన, నిర్బంధ, సభలూ - సమావేశాల నివేదికలు, అమరుల చరిత్రలను ఎప్పటికప్పుడు పంపుతూ వుండండి.**

---

*(...42వ పేజీ తరువాయి)*

ప్రతిపక్షాలు రాజకీయం చేస్తున్నాయని ఎదురుదాడి చేస్తూ, బాధితులకు నష్టపరిహారం, ఉద్యోగాలు అంటూ కాంగ్రెస్ మొసలికన్నీళ్లు కార్చింది.

మత సమస్యను సృష్టిస్తూ, జటిలం చేస్తూ, శవ రాజకీయాలకు పాల్పడే ఇటువంటి రాజకీయ పార్టీలకు, అవి దృఢంగా కాపాడుతున్న మత వ్యవస్థకు వ్యతిరేకంగా దృఢమైన పోరాటం చేయడం ద్వారానే ఇటువంటి విషాదాలు, దారుణాలు పునరావృతం కాకుండా అడ్డుకోగలం. ★

# భైంసా, వటోలిలలో జరిగిన హిందూమతోన్మాద దాడులను ఖండిద్దాం!

హిందూ మతోన్మాదం మరోసారి వికటాట్టహాసం చేసింది. తొమ్మిది మంది ప్రాణాలను బలికొంది. పదుల సంఖ్యలో గాయపరిచింది. వేలాది ప్రజలను ఇక్కట్లపాలు చేసింది. లక్షల ఆస్తిని ధ్వంసం చేసింది. అన్నింటికీ మించి మరోసారి ప్రజల్లో ముఖ్యంగా మైనారిటీ ప్రజానీకంలో అభద్రతా భావాన్ని తట్టిలేపింది.

ఆంధ్రప్రదేశ్‌లోని ఆదిలాబాద్ జిల్లా, భైంసా మండల కేంద్రంలో, అక్టోబర్ 10వ తేదీన హిందూ, ముస్లింల మధ్య ఘర్షణలు జరిగాయి. ఈ ఘర్షణలు యాధృచ్ఛికం కావు. దుర్గాదేవి ఊరేగింపు ఒక మసీదు ముందు నుంచి వెళ్తున్న సమయంలో ఆ మసీదు నుంచి ప్రార్థన ముగించుకొని ముస్లింలు బయటకు వస్తున్నారు. వారిపై కావాలని హిందువులు పసుపు, కుంకుమలు చల్లారు. ఈ చర్య తీవ్రమైన ఘర్షణకూ, పోలీసుల కాల్పులకూ, దారి తీసింది. ఫలితంగా పోలీసులు జరిపిన కాల్పుల్లో మూడు ప్రాణాలుపోగా, 20 మంది గాయపడ్డారు. అంతేకాదు ఆ వెంటనే 40 దుకాణాలు, పదుల సంఖ్యలో వాహనాలు అగ్నికి ఆహుతి అయ్యాయి. ఈ విషాదం, ఈ అమానుషత్వం ఇంతటితోనే ముగిసిపోలేదు. భైంసా మండంలోని, భైంసా పట్టణానికి సమీపంలోని వటోలి అనే చిన్న గ్రామంలో జరిగిన ఒక దారుణకృత్యం ఈ అమానుషత్వానికి తోడయ్యింది. ఈ గ్రామంలోని ఒక ముస్లిం కుటుంబం హిందూ మతాగ్నికి ఆహుతైంది. ఆరుగురు మనుషులు సజీవంగా మాడి మసయ్యారు. ఆ ఆరుగురిలో ముగ్గురు చిన్నారులు.

ఇందులో ప్రాణాలు కోల్పోయిన తొమ్మిది మందీ అమాయకులే. భైంసా పట్టణంలో మసీదు దగ్గర జరిగిన ఘర్షణలో ప్రాణాలు కోల్పోయిన ముగ్గురూ ఈ ఘర్షణలతో ప్రత్యక్ష సంబంధం లేనివారే. వటోలిలో సజీవ దహనమైన ఆరుగురికీ ఈ ఘర్షణలతో ప్రత్యక్ష సంబంధమేమీ లేదు. ఉన్న సంబంధమల్లా వాళ్ల ముస్లిం మతస్తులు కావడమే. అంతేకాదు, ఈ కుటుంబానికి గ్రామంలో ఎవరితోనూ ఏరకమైన ఘర్షణలకూ దిగిన చరిత్ర లేదు. కనుక ఆ కుటుంబంపై ఎవరికీ శతృత్వం వుండే అవకాశం లేదు. పైగా కోల్పోయిన ఈ ఆరు ప్రాణాలు ఎవరివి? ఒక వృద్ధ దంపతుల జంట, అత్తారింటి నుండి చుట్టపు చూపుగా వచ్చిన వాళ్ల ఇరవైయేళ్ల కూతురూ, ఆమె చిన్నారి పాప, ఈ వృద్ధ జంట పెద్దకూతురి పిల్లలు మరో ఇద్దరు. తమ ఇరుగుపొరుగునే వున్న ఇటువంటి వారిని ముఖ్యంగా ఆ చిన్నారులను చంపడం అనేది కరడుగట్టిన హిందూ మతోన్మాదానికి మాత్రమే సాధ్యం. ఇటువంటి ఎన్నో దారుణ కృత్యాలకు సాక్షీభూతంగా నిలిచిన గుజరాత్ మారణకాండను వటోలి సంఘటన మనకు మరోసారి గుర్తుకు తెస్తోంది.

దుర్గాదేవి ఊరేగింపులో చోటు చేసుకున్న అపశృతి ఈ ఘోరకృత్యాలకు కారణంగా కనిపించవచ్చు. కానీ నిజానికి దీనికి కారణం చాలా లోతైనది. లౌకికత అనే మాటను కేవలం రాజ్యాంగానికి అలంకారంగా మార్చిన హిందూ మత రాజ్య వ్యవస్థలో ఈ ఘోరాలకు కారణాలను వెతకాలి. భైంసా పట్టణంలో మత ఘర్షణలు కొత్తేంకాదు. బాబ్రీ విధ్వంసం నుండీ భైంసాలో చెదురుమదురుగా ఘర్షణలు జరుగుతూనే వున్నాయి. వాటికి పరాకాష్ట నేటి దారుణాలు.

మతం రాజ్యానికి దన్నుగా వున్నంతకాలం, మతోన్మాదాన్ని రాజకీయ పార్టీలు వనరుగా ఉపయోగించుకోవడానికి ప్రయత్నిస్తాయి. ముఖ్యంగా బి.జె.పి. తదితర సంఘ్ పరివార్ శక్తులు హిందూ మతోన్మాదాన్ని రెచ్చగొట్టడం ద్వారానే అధికారంలోకి రావాలని ప్రయత్నిస్తున్నాయి. లౌకిక పార్టీలుగా తమను తాము అభివర్ణించుకునే కాంగ్రెస్ తదితర పార్టీలైనా, వామపక్షాలైనా హిందూ మతాన్ని పెంచిపోషించేవే. హిందూ మత రాజ్యాన్ని పరిరక్షించేవే. రాజ్యాంగ యంత్రంలో మతం ఒక విడదీయరాని భాగంగా వున్నంతకాలమూ మతపరమైన దురహంకారమూ, అదే సమయంలో మతపరమైన అభద్రతా వుంటాయి. కనుక మత సమైక్యతా, లౌకికత అనేవి కనుమరగు అవుతాయి. ఇటువంటి దారుణాలు పునరావృతం అవుతూనే వుంటాయి. దేశవ్యాప్తంగా మతోన్మాదానికి ఈ ఎనమిదేళ్లలో దాదాపు రెండున్నరవేల ప్రాణాలు బలయ్యాయని అధికారిక లెక్కలే చెప్తున్నాయి. ఇంకా వెలుగులోకి రానివి మరెన్నో. అంటే పరిస్థితి ఎంత విషమంగా వుందో అర్థం అవుతోంది.

ఈ దారుణ ఉదంతం అన్ని పార్లమెంటరీ పార్టీలకూ కోతికి కొబ్బరికాయలా దొరికింది. తమకు ప్రజల మీద వున్న 'ప్రేమను' చాటుకోవడానికీ, ఎదుటి పార్టీలపై దుమ్మెత్తి పోయడానికి ఓ వారం, పదిరోజుల పాటు మరో సంఘటనకోసం వెతుక్కోవాల్సిన పని లేకుండా పోయింది.

బి.జె.పి అలవాటుగా ఈ ఘర్షణలకు కారణం సిమి, ఎం.ఐ.ఎం.లని తేల్చి చెప్పింది. ఐ.ఎస్.ఐ. కుట్ర కూడా దీని వెనుక వుందని చెప్పింది. కాంగ్రెస్ చేతగానితనాన్ని మిగితా పార్టీలు తిడితే,

*(మిగితాది 41వ పేజీలో...)*

*(...44వ పేజీ తరువాయి)*

ఈ హత్యకంటే ముందు పార్టీ మునుపటి కార్యదర్శి కామ్రేడ్ ముఫక్కర్ చౌదరిని కూడా 2004 డిసెంబర్‌లో ఎదురుకాల్పుల పేర ప్రభుత్వం హత్య చేసింది. దీనికి బంగ్లాదేశ్ వ్యాప్తంగా ఖండనలు వెల్లువెత్తాయి. దాని ఫలితంగా నాలుగు పార్టీల కూటమి ప్రభుత్వం ఈ విధంగా సీనియర్ నాయకులను చంపటాన్ని తాత్కాలికంగా ఆపింది. కాని, తిరిగి మరొకసారి 2006లో ప్రధాన సిద్ధాంతకర్త, పార్టీ నాయకుడు కామ్రేడ్ కమ్రుల్ మాస్టర్‌ను క్రూరంగా హత్య చేసింది.

కామ్రేడ్ టుటుల్ హత్య జరిగిన వెంటనే జూలై 30న కొందరు ప్రముఖులు ఢాకా పత్రికా విలేఖరుల సంఘ సమావేశ మందిరంలో పత్రికా సమావేశాన్ని ఏర్పాటు చేసి, పూర్వ బంగ్లా కమ్యూనిస్టు పార్టీ (ఎం-ఎల్) లాల్‌పతాక నాయకుడిని చట్ట వ్యతిరేకంగా హత్య చేయడాన్ని ఖండించారు. డాక్టర్ టుటుల్‌ను రాబ్ క్రూరంగా హత్య చేసిందని తీవ్రంగా ఖండిస్తూ, వక్తలు స్పష్టంగా ప్రకటించారు. నేషనల్ లిబరేషన్ కౌన్సిల్ (జాతీయ విముక్తికౌన్సిల్) కార్యదర్శి ఫైజుల్ హకీంలాలా ఒక రాత ప్రకటనను కూడా వేదికపై చదివాడు.

ఈ పత్రికా సమావేశానికి హాజరైన ప్రముఖుల్లో జాతీయ గణఫ్రంట్ కన్వీనర్ టిపుబిశ్వాస్, రాజకీయ రచయిత బదరుద్దీన్ ఉమర్, విప్లవ ఐక్య ఫ్రంట్ కన్వీనర్ మొస్రెఫా మిశు, విప్లవి వర్కర్స్ పార్టీ అధ్యక్షుడు సైఫుల్ హక్, నయా గణతాంత్రిక్ గణమోర్చ కన్వీనర్ సిబ్లికయుమ్, కవి అబుబకర్ సిద్దికి, చమురు/ సహజవాయు/ఖనిజ/విద్యుత్/నౌకాశ్రయాల పరిరక్షణ జాతీయ కమిటీ కన్వీనర్ ఇంజనీర్ షేక్ షహిదుల్లాలు వున్నారు. ఇంకా వివిధ వామపక్ష, ప్రజాస్వామిక విద్యార్థి సంఘాల నాయకులు కూడా పాల్గొన్నారు.

కామ్రేడ్ టుటుల్‌ను చంపటం గురించి బదరుద్దీన్ ఉమర్ మాట్లాడుతూ "ఇది హత్య. ముమ్మాటికి క్రూరమైన హత్య. ఆయన రాజ్యాధికారాన్ని స్వాధీనం చేసుకోవాలని బోధించే రాజకీయ (మార్క్సిస్టు) తత్వశాస్త్రాన్ని నమ్మాడు. ఆయన దేశానికి, ప్రజలకు వ్యతిరేకమైన పనులు చేసి వుంటే చట్టబద్ధంగా విచారించి వుండేవాళ్ళు. దేశం కోసం, ప్రజల కోసం పనిచేసే వాళ్లనెందుకు విచారిస్తారు? విచారించరు. మతవాద జె.ఎం.బి. నాయకులు గాని, క్యాడర్‌గాని ఒక్కరు కూడా ఎదురుకాల్పుల్లో చనిపోరు. దేశవ్యాప్తంగా వరుస బాంబు పేలుళ్లు జరిపి, ప్రజలను హత్య చేసిన సయక్ రహమాన్ (బంగ్లాభాయ్)ను కోర్టుకు హాజరుపరిచారుగాని, టుటుల్‌నెందుకు హాజరుపరచలేదు? సామ్రాజ్యవాద వ్యతిరేక వామపక్ష ప్రగతిశీల శక్తులనే లక్ష్యంగా చేసుకుని చంపుతున్నారు. అమెరికా ప్రోద్బలంతో విప్లవకారుల్ని చంపుతున్నారు. దేశంలో ఇప్పుడు అత్యవసర పరిస్థితి విధించి, ప్రజల నోళ్లు నొక్కుతున్నాయి. ఇప్పుడు సామాజిక ప్రతిఘటన అవసరం" అన్నాడు.

జాతీయ గణఫ్రంట్ కన్వీనర్ టిపుబిస్వాశ్ మాట్లాడుతూ "టుటుల్ రక్తం వృధా కాదు. ఎన్‌కౌంటర్లకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని నిర్మిస్తాం" అన్నాడు. కవి అబుబకర్ సిద్దికి మాట్లాడుతూ రాజ్యం తన చట్టాలను తనే అతిక్రమిస్తోంది. ఎన్‌కౌంటర్లను వ్యతిరేకించటం మంచిని కాంక్షించే పౌరులందరి కర్తవ్యం. పత్రికా సమావేశానికి హాజరైన వారందరూ రాబ్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

డాక్టర్ టుటుల్ హత్యను ఖండిస్తూ ఢాకా విశ్వవిద్యాలయ విద్యార్థులు ఊరేగింపు నిర్వహించారు. ఏడు సామ్రాజ్యవాద వ్యతిరేక సంస్థలు ఈ హత్యకు వ్యతిరేకంగా ఊరేగింపులు, ప్రదర్శనలకు పిలుపునిచ్చాయి. డాక్టర్ టుటుల్ హత్యకు వ్యతిరేకంగా గణతాంత్రిక బామ్‌మోర్చా తన కార్యాలయంలో సమావేశం నిర్వహించింది. సమన్వయకర్త మోస్రెఫామిశు దానికి అధ్యక్షత వహించాడు. ఉగ్రవాదాన్ని ఎదుర్కొనే పేరుతో ప్రభుత్వం 197 మంది ప్రజలను చంపి, ఎదురుకాల్పుల్లో చనిపోయారని బుకాయించింది అంటూ ఆ సమావేశం ఒక తీర్మానం చేసి ప్రకటించింది. అరెస్టులు చేసిన వారిని కోర్టుకు హాజరుపరిచి, ఈ విధమైన ఫాసిస్టు హత్యలను వెంటనే ఆపాలని సమావేశం డిమాండు చేసింది. సమావేశానికి హాజరైన వారిలో బసద్ కన్వీనర్ కామ్రేడ్ ఖలేకుజ్జమాన్, జాతీయ గణఫ్రంట్ కన్వీనర్ టిపుబిశ్వాస్, బంగ్లాదేశ్ వర్కర్స్ పార్టీకి చెంది సైపుల్‌హక్, గణతాంత్రిక మజ్దూర్ పార్టీకి చెందిన న్యాయవాది అబ్దుల్ సలాం, గణ సంహతి ఆందోళనకు చెందిన జుల్ఫాస్ బాబు, శ్రమజీవి ముక్తి ఆందోళనకు చెందిన బాబు బిశ్వాస్, బసద్‌కు చెందిన రిజౌర్ రషీద్ ఖాన్, సి.పి.బి.(ఎం-ఎల్)కు చెందిన బద్రుల్ ఆలం ఇంకా ఇతరులు అనేక మంది వున్నారు.

కామ్రేడ్ టుటుల్‌ను బంగ్లాదేశ్ రాబ్ క్రూరంగా హత్య చేయడాన్ని సి.పి.ఐ.(మావోయిస్టు) తీవ్రంగా ఖండిస్తోంది.

పూర్వ బంగ్లా కమ్యూనిస్టు పార్టీ (ఎం-ఎల్) లాల్‌పతాకకు చెందిన అత్యంత సమర్థులైన నాయకుల్లో ఒకరైన కామ్రేడ్ టుటుల్ అమరత్వం ఆ పార్టీని, బంగ్లాదేశ్ మావోయిస్టు ఉద్యమాన్ని ఎంతగానో కుంగదీసింది. కానీ, ఉద్యమం ఈ నష్టాన్ని పూరించుకొని తీవ్ర దారిద్ర్యంలో, ఫాసిస్టు సైనిక పాలనలో మగ్గుతున్న బంగ్లాదేశ్‌లో నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని పురోగమింపజేస్తుందని విశ్వసిస్తున్నాం.

★

# పూర్వ బంగ్లాదేశ్ కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు-లెనినిస్టు) లాల్‌పతాక జనరల్ సెక్రటరీ కామ్రేడ్ మిజనుర్ రహమాన్ టుటుల్ అమరత్వం

## బంగ్లాదేశ్ విప్లవానికేగాక, యావత్తు దక్షిణాసియా విప్లవానికి పూడ్చుకోలేని నష్టం

కామ్రేడ్ మిజనుర్ రహమాన్‌ను మిర్‌పూర్‌లోని ఒక ఇంటి నుంచి జూలై 25న ఉదయం రాబ్ (ఆర్.ఎ.బి-రాపిడ్ యాక్షన్ బెటాలియన్) అరెస్టు చేసి ఎత్తుకుపోయింది. జూలై 26న పోలీసులు కోట్ చంద్‌పూర్‌లో వున్న ఆయన తల్లికి అరెస్టు విషయాన్ని తెలియజేశారు. ఆమె 80 సంవత్సరాల వృద్ధురాలైనప్పటికీ బంధువులతో కలిసి 200 మంది ప్రజలను వెంటపెట్టుకుని ఝులైదా వెళ్లి విజ్ఞాపన పత్రం (మెమొరాండం) ఇచ్చింది. ఆయన ఉగ్రవాదికాదని, ఆ ప్రాంతంలో సహృదయుడైన వైద్యుడుగా మంచిపేరు ప్రతిష్టలు కలవాడనీ, ఆయన్ని బూటకపు ఎదురుకాల్పులపేరిట చంపవద్దని, న్యాయస్థానం ముందు ప్రవేశపెట్టాలని ఆ విజ్ఞాపన పత్రం కోరింది. కాని జిల్లా మేజిస్ట్రేట్ ఆ విజ్ఞాపన పత్రాన్ని తీసుకోలేదు. విజ్ఞప్తిని పట్టించుకోలేదు. ఇది ఫలించక పోవటంతో, ఆయన తల్లి నివెరాఖతున్ కొడుకును రక్షించుకోవడానికి వెంటనే ఝులైదా ప్రెస్‌క్లబ్‌లో పత్రికా సమావేశం ఏర్పాటు చేసింది. కానీ, ఆ తల్లి రోదనకు ఫాసిస్టు పాలకుల హృదయం కరగలేదు. 2008, జూలై 27 తెల్లవారుజామునే కామ్రేడ్ టుటుల్‌ను బూటకపు ఎదురుకాల్పుల్లో హత్య చేశారు.



కామ్రేడ్ టుటుల్ సంపన్నుల కుటుంబంలోనే పుట్టాడుగాని, ఇతరులకు సహాయం చేయడానికి చాలా భూమిని అమ్మాడు. ఆయన చాలా తెలివైన విద్యార్థి. సెకండరీ, హైయర్ సెకండరీ పరీక్షల్లో ఎప్పుడూ మొదటి పది ర్యాంకుల్లో వుండేవాడు. రాజ్‌సాహి వైద్య కళాశాలలో చేరి ఉన్నత శ్రేణిలో ఉత్తీర్ణుడై ఎం.బి.బి.ఎస్. డాక్టరు పట్టా పొందాడు. వైద్య కళాశాలలో ఆయనకు మావోయిస్టు రాజకీయాలతో పరిచయమై, పూర్వ బంగ్లా కమ్యూనిస్టు పార్టీ (ఎం-ఎల్)తో సంబంధాలు ఏర్పరచుకున్నాడు. త్వరలోనే పట్టా పొంది, సాయుధ పోరాట పంథాలో ముందుకు సాగుతున్న ఈ మావోయిస్టు ప్రధాన స్రవంతికి సైద్ధాంతిక నాయకుడై, పేరు మోసిన ఆర్గనైజర్‌గా తయారయ్యాడు.

ఆయన తండ్రి చనిపోయాడు. తల్లి 80 సంవత్సరాల వృద్ధురాలు. ఆయన ఏకైక సోదరి నూర్జహాన్ బేబికి చాలా కాలం క్రితమే వివాహమైంది. ఖుల్నా ఉపజిల్లాలోని దామోదర్ గ్రామానికి చెందిన ఒక అమ్మాయిని టుటుల్ వివాహం చేసుకున్నాడు. వారి కుమారుడు పితుల్ ఢాకాలో పదవ తరగతి చదువుతున్నాడు. టుటుల్ సహచరి లూసీ ఖానమ్ ఒకప్పుడు యాక్టివిస్టుగా పనిచేసి తర్వాత పార్టీ నుండి బయటికి వెళ్లిపోయింది. వారివురు విడాకులు తీసుకున్నారు.

కామ్రేడ్ మిజనూర్ రహమాన్ టుటుల్ కిందిస్థాయి నుండి ఎదిగి అమరుడయ్యేనాటికి పూర్వ బంగ్లా కమ్యూనిస్టు పార్టీ (ఎం-ఎల్) లాల్‌పతాకకు జనరల్ సెక్రటరీ స్థానంలో వున్నాడు. ఆయన అత్యంత అంకిత భావంగల సునిశిత మేధావియైన కమ్యూనిస్టు. ఆయన కామ్రేడ్ కమ్రుల్ మాస్టర్‌తో కలిసి బంగ్లాదేశ్ మావోయిస్టు ఉద్యమంలోని అనేక అన్యవర్గ ధోరణులకు వ్యతిరేకంగా పోరాటం సాగించాడు. ఆవిధంగా పార్టీలో ఐక్యత కోసం ఎంతో ఉత్సాహంగా పని చేశాడు.

ఆయనను రాబ్ అరెస్టు చేసి క్రూరంగా హత్య చేసిన విషయం బహిర్గతమవుతుందని అధికారులు చాలా భయపడ్డారు. జమాత్ - బి.ఎన్.పి. పాలనలో ఈ పేరుమోసిన, క్రూరమైన రాబ్‌ను స్థాపించారు. అది 419 సంఘటనల్లో 511 మంది ప్రజలను హత్యలు చేసింది. ఇందులో 284 మందిని బూటకపు ఎదురుకాల్పుల్లో చంపింది. 21 మంది పోలీసు కస్టడీలో చనిపోగా, వీరు గుండెపోటుతో చనిపోయారని రాబ్ అంటున్నది.

*(మిగితాది 43వ పేజీలో...)*